WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, ఏప్రిల్ 13, 2025 | సంపుటి - 21 | సంచిక 206 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## రామయ్య జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయం

వృక్షోరక్షతి రక్షితః

నినాదంతో జీవించారు

- మొక్కలు నాటి వాటిని జీవితాంతం రక్షించారు
- వనజీవి రామయ్య మృతికి ప్రధాని మోదీ సంతాపం!
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఇరు రాష్ట్రాల సీఎంలు రేవంత్, చంద్రబాబు, కెసిఆర్, భట్టి, పొంగులేటి

4



TV3 CHANNEL

# దివికేగిన వనజీవి...

## మొక్కలే శ్వాసగా... మొక్కలే ఆశగా జీవించిన పద్మశ్రీ రామయ్య గుండెపోటుతో మృతి



మొక్కలే శ్వాసగా... మొక్కలే జీవితంగా... మొక్కలే ప్రాణంగా బతికిన ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రామయ్య శనివారం ఉదయం గుండెపోటు రావడంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఆయనను ఖమ్మం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచారు. రామయ్య స్వస్థలం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామం. జీవితమంతా మొక్కలు నాటి పెంచారు.

### కోటి మొక్కలు నాటి రికార్డు సృష్టించిన ప్రకృతి ప్రేమికుడు

కోటికిపైగా మొక్కలు నాటి సరికొత్త చరిత్ర సృష్టించారు. వృక్షో రక్షతి రక్షితః అంటూ నిత్యం ప్రచారంచేసిన ఆయన రోడ్ల పక్కన, పాఠశాలలు, దవాఖానలు, దేవాలయాల్లో మొక్కలు నాటారు. రామయ్య సేవలకుగాను 2017లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. రామయ్యకు భార్య, ముగ్గురు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. కాగా ఇద్దరు కుమారులు ఇప్పటికే వివిధ కారణాలతో చనిపోయారు.

వివరాలు 4లో..

## అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం

- పసిడి ధరలకు భారీగా రెక్కలు
- ఐదుశాతానికి పడిపోయిన బంగారం కొనుగోళ్లు



**న్యూఢిల్లీ, (నినాదం):** అమెరికా–చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతున్నది. ఈ క్రమంలో బంగారం ధరలు పతనమయ్యాయి. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో 3200 డాలర్లకు చేరింది. ఈ ప్రభావం భారతీయ మార్కెట్లపై సైతం కనిపిస్తున్నది. ముంబయిలో 24 క్యారెట్ల బంగారం శనివారం తరువాయి2లో

## దేశంలో ఉగ్రదాడులు జరిగే ప్రమాదం


రాణాను విచారిస్తున్న సమయంలో నిఘా వర్గాల హెచ్చరిక



**న్యూఢిల్లీ, (నినాదం):** దేశంలో ఉగ్రదాడులు జరగొచ్చని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ మేరకు రైల్వేశాఖను అప్రమత్తం చేశాయి. డ్రోన్, ఐఈడీతో దాడులు జరగవచ్చని సూచించాయి. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో హింస చెలరేగింది. రెండు చోట్ల రైల్వే స్టేషన్‌లోకి చొరబడి రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. వక్ఫ్ చట్టం తరువాయి2లో

## శివాజీ చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

- మాతృభూమికి సేవ చేసేందుకు శివాజీ స్ఫూర్తి రావాలి
- కేంద్రహోంమంత్రి అమిత్ షా



**ముంబై, (నినాదం):** ఛత్రపతి శివాజీ మహారాజ్ గురించి ప్రతీ భారతీయుడికి బోధించాలని, ప్రతీ తల్లి తన బిడ్డకు చెప్పాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రతీ భారతీయుడికి మాతృభూమికి తరువాయి2లో




## రైతులను ఆదుకోండి

### వడగళ్ల వానలకు భారీగా దెబ్బతిన్న పంటలు

- సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో నష్టం
- పంటపొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే హరీష్ రావు

## విద్యార్థులను అమ్ముకుంటున్నారు..!



- పదవ తరగతి విద్యార్థులపై బిజినెస్
- మొదలైన పెద్ద కాలేజీల బేరసారాలు
- ప్రైవేటు స్కూల్స్ కు తాయిలాలు
- చేతులు మారుతున్న లక్షలాది రూపాయలు
- మంచిర్యాల కేంద్రంగా సిండికేట్..?

కొంతకాలం క్రితం వరకు గుట్టుగా సాగిన ఇంటర్ కాలేజీల బేరాలు ఇప్పుడు మరింత దిగజారాయి. పిఆర్ఓలతో స్టూడెంట్స్ ను చేర్పించుకునే స్థాయి దాటి ఏకంగా ప్రైవేటు స్కూల్స్ యజమానులకు డబ్బులిచ్చి పదవ తరగతి విద్యార్థులను తమ కాలేజీలకు తెప్పించుకునే స్థితికి చేరాయి. ఇదే అదనుగా ఎక్కువ మంది విద్యార్థులున్న ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు భారీ బహుమానాలు డిమాండ్ చేస్తున్నట్లుగా సమాచారం. అంటే..., త్వరలో ఫలితాలు రాబోతున్న పదవ తరగతి విద్యార్థులను ఇంటర్ కాలేజీలకు అమ్ముకుంటున్నారన్న మాట. మంచిర్యాల జిల్లా కేంద్రంగా ఒకరిద్దరు ప్రైవేటు పాఠశాలల ప్రముఖులు ఈ వ్యవహారానికి బాధ్యత వహిస్తున్నట్టుగా తెలిసింది.

*(స్టేట్ బ్యూరో - నినాదం)*



వివరాలు 2లో..

ఆర్థిక కష్టాల్లో ప్రైవేటు టీచర్లు.... - తరువాత సంచిక లో

విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని, అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఎన్నో రకాల వ్యాపారాలు చేస్తున్న ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు మరో బిజినెస్ వైపు దృష్టి పెట్టాయి. కొంతకాలంగా గుట్టు చప్పుడు కాకుండా నడిచిన ఈ బిజినెస్ గడిచిన వారం రోజులుగా భాహ్య ప్రపంచంలో చక్కర్లు కొడుతోంది. ఇటీవల పరీక్షలు రాసిన పదో తరగతి విద్యార్థులను ఇంటర్ కాలేజీలకు అమ్ముకుంటున్నారన్న ఆ వార్త కోల్ బెల్టులో కలకలం రేపుతున్నది. మంచిర్యాల కేంద్రంగా ఒకరిద్దరు ప్రైవేట్ స్కూల్స్ యజమానులు ఈ వ్యాపారాన్ని నడిపిస్తున్నట్లు తెలిసింది. కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ లాంటి నగరాల్లోని కార్పొరేట్ కళాశాలలతో పాటు తమకు అత్యంత పరిచయం ఉన్న కళాశాలలకు విద్యార్థులను పంపిస్తూ బహుమానాలు ఆశిస్తున్నట్లు సమాచారం.

**ఐదు నుండి పది వేలు...**

ఒక్క విద్యార్థిని తమ కాలేజీలో అడ్మిషన్ చేయిస్తే రెసిడెన్షియల్ లో చేరితే ఐదు నుండి పది రూపాయల వరకు బహుమానంగా ఇచ్చేందుకు బేరసారాలు చేస్తున్నట్లు సమాచారం. డే స్కాలర్ కైతే మూడు వేల వరకు ఇచ్చేందుకు మాట్లాడుతున్నట్లు టాక్ వినిపిస్తోంది.రిజల్ట్స్ రావడానికి ఇంకా సమయం ఉన్నప్పటికీ రిజల్ట్స్ కు ముందే కాలేజీలో సీటుకు అడ్మిషన్ (సీటు రిజర్వేషన్) గా ఎంత మందితో కట్టిస్తే సంఖ్యను బట్టి ఫోర్ వీలర్ ఆఫర్ చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల బాగా డబ్బులు రాజకీయంలో ఖర్చుపెట్టిన ఓ కరీంనగర్ విద్యా వ్యాపారి మరింత ముందడుగేసి మంచిర్యాల, పెద్దపల్లి జిల్లా కేంద్రాలతో పాటు కోల్ బెల్టు ప్రాంతాలైన బెల్లంపల్లి, రామకృష్ణాపూర్, శ్రీరాంపూర్ ల నుండి ఎక్కువ మంది విద్యార్థులను సేకరించే దిశగా పెద్ద పెద్ద ప్రలోభాలతో పీఆర్వోలను పంపిస్తున్నట్లు ఇక్కడ చర్చించుకుంటున్నారు. అందుకోసం మంచిర్యాల ప్రాంతంలో మూడు నాలుగు బ్రాంచ్ లు నడుపుతున్న ఓ పాఠశాల కరస్పాండెంట్ తో కుమ్మక్కు ఐనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ లెక్కన సింగరేణి ప్రాంతంలో అయితే కార్మికుల పిల్లలను ఎక్కువగా ఆకర్షించవచ్చని, కార్మికుల దగ్గర డబ్బులు ఎక్కువగా ఉంటాయని నమ్మకం వారిలో ఉన్నట్లుంది.

**ర్యాంకును బట్టి రేటు**

ఇక కాలేజీ నిర్వాహకులు, ప్రైవేట్ పాఠశాల యజమానుల మధ్య ఉ ఆసక్తికరమైన ఓ చర్చ జరుగుతున్నట్టు వినవస్తున్నది. రిజల్ట్స్ వచ్చిన తర్వాత మార్కులు ప్రథమ, ద్వితీయ ఆధారంగా విద్యార్థికి రేటు కట్టి అమ్మేసేందుకు బేరాలు కుదుర్చుకున్నట్లు వినబడుతున్నది. స్కూల్ ఫస్ట్ వచ్చిన వారికి కొంత రిబేట్ ఇచ్చే విధంగా కాలేజీలతో ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తుంది.

## జమిలి ఎన్నికలతో దేశానికి మేలు

- ఎన్నికల ఖర్చు భారీగా తగ్గించుకోవచ్చు
- గతంలో ఒకే దఫాలో ఎన్నికలు జరిగాయి
- కేవలం రాజకీయ కోణంతోనే జమిలిపై వ్యతిరేకత
- రాజకీయాల్లో భాషను జాగ్రత్తగా వాడాలి
- తిరుపతిలో ఒకేదేశం-ఒకే ఎన్నిక సదస్సులో వెంకయ్య





**తిరుపతి, (నినాదం):** జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహ అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఒకప్పుడు ఎన్నికలన్నీ కలిసే జరిగాయన్న విషయం మరచి మాట్లాడుతున్నారని అన్నారు. కలసి ఎన్నికలు జరగడం దేశానికి మంచిదన్నారు. తిరుపతిలో 'ఒకే దేశం– ఒకే ఎన్నిక' అంశంపై నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన మాట్లాడారు.

వివరాలు 2లో..

## మతాల మధ్యచిచ్చు పెట్టే కుట్రలు

- గోవుల మృతి అంటూ భూమన నాటకాలు
- మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర



వివరాలు 2లో..

## అంబేడ్కర్‌ను గౌరవించిన ఘనత బిజెపిదే

- 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు
- బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి

**విజయవాడ, (నినాదం):** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను గౌరవించింది భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు.



వివ...

## రజతోత్సవ సభకు అనుమతి ఎందుకివ్వరు

- పార్టీ పరంగా మాకు అత్యంత కీలకమైన సభ ఇది
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

వివరాలు 2లో..



## 3 నెలల్లోగా బిల్లులు ఆమోదించాల్సిందే

- మంత్రిమండలి నిర్ణయాలు గవర్నర్ గౌరవించాలి
- సుప్రీం తీర్పుతో 10 బిల్లులపై తమిళనాడు గెజిట్ విడుదల



వివరాలు 2లో..

## ఫిరాయింపుల బాగోతం బిఆర్ఎస్‌దే

వారికే మంత్రిపదవులు కట్టబెట్టారు

- పల్లా రాజేశ్వర్ రెడ్డికి అనవసర వాగుడు మానాలి
- ఘాటుగా విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే కడియం



2

## ఏపిలో ఇంటర్ ఫలితాలు విడుదల

### ప్రథమంలో 70..ద్వితీయలో 83శాతం ఉత్తీర్ణత

- ఫస్టియర్‌లో 85శాతం..సెకండియర్‌లో 93శాతంతో కృష్ణ ఫస్ట్
- 71శాతంతో ఇంటర్ ఫలితాల్లో బాలికదే పై చేయి
- సోషల్ మీడియా వేదికగా మంత్రి లోకేశ్ ఫలితాలు విడుదల



**అమరావతి (నినాదం):** ఏపీ ఇంటర్ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించగా.. రెండో ఏడాదిలో 83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది నమోదైందని పేర్కొన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజీల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఇంటర్‌లో మంచి ఫలితాలు వచ్చేందుకు అధ్యాపకులు, సిబ్బంది కృషి చేశారని కొనియాడారు. ఇంటర్ తొలి ఏడాది ఫలితాల్లో 85 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు అగ్రస్థానం దక్కింది. రెండో ఏడాది ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు ప్రథమ స్థానం లభించింది. తొలి ఏడాది ఫలితాల్లో 54 శాతం ఉత్తీర్ణతతో చిత్తూరు జిల్లాకు చివరి స్థానం వచ్చింది. రెండో ఏడాది ఫలితాల్లో 73 శాతం ఉత్తీర్ణతతో అల్లూరి జిల్లా ఆఖరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్ట్, సెకండియర్ ఫలితాలను ఒకేసారి రిలీజ్ అయ్యాయి.

2

## హత్య కాదు... ప్రమాదమే!

### పాస్టర్ ప్రవీణ్ మృతిలో అనుమానాల్లేవు

- అతను ప్రమాదంలోనే మరణించాడు
- ప్రయాణం మధ్యలో తరచూ మద్యం సేవించాడు
- వివరాలు వెల్లడించిన ఐజి అశోక్ కుమార్

**రాజమండ్రి, (నినాదం):** పాస్టర్ ప్రవీణ్ మృతిపై వివిధ రకాలుగా దర్యాప్తు చేపట్టి అసలు విషయాలు గుర్తించామని, అతను కేవలం రోడ్డు ప్రమాదంలోనే మరణించాడని నిర్ధారణ అయ్యిందని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి రాజమహేంద్రవరంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఆయన హైదరాబాద్, కోదాడ, ఏలూరులో మద్యం దుకాణాలకు వెళ్లారు.

2



## దేశంలో ఉగ్రదాడులు జరిగే ప్రమాదం

వ్యతిరేకంగా అల్లర్లు సృష్టిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నా.. దీని వెనుక కుట్ర దాగి ఉన్నట్లు–గా గవర్నర్ ఆనంద్ బోస్ అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఇప్పటికే పోలీసులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని అలర్ట్ చేశారు. ఉగ్రవాదులు నదీమార్గాల ద్వారా దేశంలోకి చొరబడ వచ్చని నిఘా వర్గాలు తెలిపాయి. ముంబై దాడుల నిందితుడు తహవూర్ రాణాను అమెరికా నుంచి ఢల్లీకి తీసుకొచ్చాక.. నిఘా వర్గాలు హెచ్చరిక చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే జమ్మూకాశ్మీర్‌లోని బోర్డర్‌లో ఉగ్రవాదులు చొరబాటుకు ప్రయత్నించగా.. ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. ఈ ఘటనలో ఒక సైనికుడు కూడా అమరుడయ్యాడు. నదీమార్గాల్లో తీవ్రవాదులు చొరబడవచ్చని చెప్పాయి. ముంబయి ఉగ్రదాడి కీలక కుట్రదారు తహవ్వుర్ రాణాను అమెరికా నుంచి భారత్‌కు తీసుకువచ్చి విచారిస్తోన్న తరుణంలో ఈ అలర్ట్ రావడం గమనార్హం. 2008 నవంబర్ 26న 10మంది పాకిస్థానీ ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా ముంబయికి చేరుకొని.. సీఎస్ఎంటీ, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్ తదితర ప్రాంతాల్లో దాడులకు పాల్పడ్డారు. నవంబర్ 29 వరకు మారణహోమం కొనసాగింది. ఈ ఘటనల్లో 18 మంది భద్రతా సిబ్బంది సహా 166 మంది ప్రాణాలు కోల్పోగా, అనేకమంది గాయపడ్డారు. అప్పటి యాంటీ– టె–ర్రరిజం స్క్వాడ్ (ఏటీ–ఎస్) చీఫ్ హేమంత్ కర్కరే, ఆర్మీ మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్, ముంబయి అదనపు పోలీస్ కమిషనర్ అశోక్ కామ్టే, సీనియర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ విజయ్ సలాస్కర్‌లు అమరుల య్యారు. రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి.

## ఎపిలో ఇంటర్ ఫలితాలు విడుదల

ఈ పరీక్షల్లో పదేళ్లలో కంటే అత్యధిక శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది. శనివారం ఉదయం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేష్ ఏపీ ఇంటర్ ఫలితాలను విడుదల చేశారు. ఈసారి అత్యధికంగా పాస్ పర్సంటేజ్ నమోదు అవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 70 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. రెండో సంవత్సరంలో 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. ప్రతీఏడు లాగే ఈ ఏడాది కూడా ఇంటర్ ఫలితాల్లో బాలికదే పై చేయిగా నిలిచింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో బాలికలు 71 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 64 శాతం ఉత్తీర్ణత పొందారు. అలాగే ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 81 శాతంతో బాలికలు ఉత్తీర్ణత పొందగా.. బాలురు 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇదిలా ఉండగా.. ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ఇంటర్మీడియట్ బోర్డు కీలక సమాచారం ఇచ్చింది. ఈ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై ఇంటర్ బోర్డు అధికారులు ముఖ్య ప్రకటన చేశారు. మే 12 నుంచి ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ జరుగనుంది. మే 12 నుంచి 20 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఏప్రిల్ 15 వరకు సప్లిమెంటరీ పరీక్షల కోసం ఫీజు చెల్లించాల్సిందిగా బోర్డు తెలిపింది. ఏప్రిల్ 22 వరకు చివరి తేదీగా ప్రకటించింది. అలాగే సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగనున్నాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎలాంటి ఆందోళన పడకుండా.. సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని అధికారులు కోరుతున్నారు.

## శివాజీ చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

సేవ చేయడం, సుపరిపాలనలో ఆదర్శవంతమైన మరాఠా సామ్రాజ్య స్థాపకుడి గురించి చెప్పాలని కోరారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర మంత్రి షా మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్‌ని మహారాష్ట్రకే పరిమితం చేయవద్దని, ఆయన నుంచి దేశం, ప్రపంచం ప్రేరణ పొందుతుందని చెప్పారు. రాజమాత జిజియా బాయి యువ శివాజీ మనసులో మంచి విలువలను నింపారని, స్వరాజ్యం, స్వధర్మం, భాషను పునరుద్ధరించడానికి ఆమె ప్రేరణనిచ్చిందని అమిత్ షా అన్నారు. చిన్నతనంలోనే మొత్తం దేశాన్ని ఏకం చేసి విముక్తి చేయాలనే ఆలోచనను ఆమె శివాజీకి ఇచ్చిందని, జిజౌ మా సాహెబ్ కూడా హిందవి స్వరాజ్యాన్ని స్థాపించడానికి శివాజీ మహారాజ్‌కి ప్రేరణగా నిలిచిందని చెప్పారు. భారతదేశంలో ప్రతీ బిడ్డ కూడా ఛత్రపతి చరిత్రను తెలుసుకోవాలని, వారికి తెలియజేయడం మనందరి బాధ్యత అని చెప్పారు.12ఏళ్ల బాలుడు సింధు నుండి కన్యాకుమారి వరకు కాషాయ జెండాను ఎగురవేస్తానని ప్రమాణం చేశాడు. నేను చాలా మంది వీరుల జీవిత చరిత్రలను చదివాను, కానీ అజేయమైన సంకల్ప శక్తి, గొప్ప వ్యూహం, ఈ వ్యూహాన్ని విజయవంతం చేయడానికి సమాజంలోని ప్రజలందరినీ ఏకం చేయడం ద్వారా, మరాఠాలు అపజయం లేని సైన్యాన్ని నిర్మించారు. వారు మొఘల్ సామ్రాజ్యాన్ని నాశనం చేశారు. వారి పోరాటం ఫలితంగా దేశం రక్షించబడిరది, భాష రక్షించబడిరది. స్వాతంత్య్రం తర్వాత, మనం ప్రపంచంలోనే ఉన్నతంగా నిలుస్తున్నాం‘ అని అమిత్ షా  అన్నారు. నేడు హిందవి స్వరాజ్ కోసం బలమైన సంకల్పం ఏర్పడిరదని, భారతదేశం స్వాతంత్యం వచ్చి 100 ఏళ్లు పూర్తి చేసుకునే సమయానికి ప్రపంచంలోనే తొలిస్థానలో ఉంటామని ఆయన అన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అనుమతి ఎందుకివ్వరు

**హైదరాబాద్, (నినాదం):** 2025 సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి కీలకమని పేర్కొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హన్మకొండ సమీపంలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు ఇప్పటివరకు పోలీసులు అనుమతులు ఇవ్వలేదని ఆరోపించారు. మార్చి 28న అనుమతికి దరఖాస్తు  చేసినప్పటికీ ఇంకా ప్రతిస్పందన లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందని, రాష్ట్రం రూపుదిద్దుకునే దశలో పుట్టిన ఈ పార్టీ ఇప్పటికి అరవై లక్షల సభ్యులను కలిగి ఉందన్నారు. రజతోత్సవం ప్రభుత్వానికి విరుద్ధంగా నిర్వహించే సభ కాదు, ఇది మేం ప్రతి సంవత్సరం జరుపుకునే వార్షికోత్సవ సభ మాత్రమేనని స్పష్టం చేశారు.  బస్సుల కోసం ఇప్పటికే ...10 కోట్లను చెల్లించామని, ఈ సభ అనంతరం ఏడాది పాటు– రజతోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. కంచె గచ్చిబౌలి భూముల వివాదాన్ని ప్రస్తావించిన కేటీ–ఆర్, ఆ భూములను ఎవరైనా కొనుగోలు చేస్తే మేము అధికారంలోకి వచ్చాక తిరిగి రికవరీ చేస్తాం అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పెద్ద ఫేక్‌గా అభివర్ణించిన కేటీ–ఆర్, ఆయన బదులుగా అపరిచితుడు అని విమర్శించారు. తమ హయంలో ప్రభుత్వ సంస్థలు భూములు అమ్మాయని అంగీకరించిన కేటీఆర్, ప్రస్తుతం బ్రోకర్ల చేతిలో భూములు అమ్ముబడుతున్నాయంటూ ఆరోపించారు. పదివేల కోట్ల రుణం కోసం రూ.170 కోట్లు బ్రోకర్ కమిషన్ చెల్లించారని, బీజేపీ ఎంపీ , బొంబాయి బ్రోకర్ కలిసి తాకట్టు పెట్టారని ఆరోపించారు. మూసీ నదిపై జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునేలా ప్రజలను దారి తప్పిస్తున్నారని, ఈ ప్రాజెక్టు వెనక లక్షా 50 వేల కోట్ల అవినీతి దాగి ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి కళ్లెం వేసే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ వేరేవేరు అని అనుకుంటే విచారణకు ఆదేశించండి అంటూ సవాల్ విసిరారు.

# విద్యార్థులను అమ్ముకుంటున్నారు..!

అయితే స్కూల్ ఫస్ట్ వచ్చిన వారికి ఫీజులో రాయితీ ఇస్తూనే ఆ విద్యార్థి చదివిన పాఠశాలకు ఏదైనా మంచి బహుమతి ఇచ్చే విధంగా కూడా ఒప్పందం చేసుకుంటున్నట్లు చెప్పుకుంటున్నారు.

**జిల్లాలో 9189 మంది**

మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో కలిపి 9189 మంది పదో తరగతి పరీక్షలు రాశారు. ఇందులో మెజారిటీ విద్యార్థులు ప్రైవేటు విద్యాలయాలలోనే ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలకు దాదాపుగా పోరు. వారు ప్రభుత్వ కళాశాల వైపు మొగ్గు చూపుతారు. మిషనరీ స్కూల్స్ లో చదివిన వారి పేరెంట్స్ కాస్త ఎడ్యుకేటెడ్ గా ఉంటారన్న నానుడి ఉంది. అందువల్ల వాళ్ళే కాలేజీ ని సెలెక్ట్ చేసుకునే అవకాశం కనిపిస్తున్నది. ఈ రెండు వర్గాల పోను మిగతా 50 శాతం మంది విద్యార్థులు ప్రైవేటు స్కూళ్లలోనే ఉంటారు. అటే దాదాపుగా నాలుగు నుండి ఐదు వేల మంది ఉండి ఉంటారు. వీరిలో ఎంతమందిని వీలైతే అంతమందిని తమకు తాయిలాలిచ్చే జూనియర్ కళాశాలలకు పంపేలా తమ పాఠశాలల సిబ్బందితో తల్లిదండ్రులతో మాట్లాడించే విధంగా ఆలోచిస్తున్నట్లు సమాచారం.

**లక్షల్లో నజరానా..!**

ఇక ఎక్కువ మందిని తమ పాఠశాలలో నుండి కళాశాలలకు పంపిస్తే లక్షల్లో బహుమతులు వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది.ఎక్కువ సంఖ్యలో విద్యార్థులున్న పాఠశాలల నిర్వహకులు యాభై మందిని ఇలా కళాశాలలకు అమ్ముకుంటే, యావరేజీగా ఒక్కో విద్యార్థికి పది వేలు అనుకున్నా కూడా ఐదు లక్షల రూపాయలు అవుతాయి. మరో మాట కూడా వినవస్తున్నది. ఇక్కడ ఓ మారు బేరం కూడా జరుగుతున్నదట. కోల్ బెల్ట్ లోని చిన్నచిన్న పాఠశాలలకు ఎంతో కొంత ఇచ్చి వారి స్కూల్ నుండి విద్యార్థులను సేకరించి ఒకరిద్దరు సిండికేట్ గా ఏర్పడి ఏకంగా 200 నుంచి 300 మందిని ఇంటర్ కాలేజీలకు పంపించే ఏర్పాటు చేస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ఇదే గనక జరిగితే 25 నుంచి 30 లక్షల రూపాయల బిజినెస్ జరిగినట్లే.

**అత్యంత కీలకం ఇంటర్**

స్కూల్ నుండి బయటపడి సివిల్ డ్రెస్సులో చదువులకు వెళ్లి, ప్రపంచాన్ని తెలుసుకునే అత్యంత కీలక సమయమే ఇంటర్మీడియట్ చదువు. ఇక్కడ సదరు విద్యార్థి నేర్చుకున్నదే సమాజంలో కీలకం. అది చదివే కావచ్చు.. సంస్కారం కావచ్చు.

అలాంటి ఇంటర్ విద్యను కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిలో ఉంది. ఏదేమైనా విద్యా వ్యవస్థ ఇంతటి విపరీత పోకడలకు పోవడం ఆ వ్యవస్థ నాశనానికి దారి తీస్తుందనే చెప్పవచ్చు.విద్య కూడా ఇప్పుడు పెద్ద వ్యాపారం అయిపోయింది. ఇకనైనా మేధావులు, స్వచ్ఛంద సంఘాలు, విద్యార్థి సంఘాలు ప్రజలను, ముఖ్యంగా తల్లిదండ్రులను చైతన్యపరిచి  విద్యార్థులకు అత్యంత కీలకమైన జూనియర్ ఇంటర్ చదువులను చక్కగా అందేలా చూడాల్సిన అవసరం ఉంది. కాలేజీలో సౌకర్యాలను బట్టి తమ పిల్లలను పంపేలా తల్లిదండ్రులే దృష్టి పెట్టాల్సిన అవసరం అంతకంటే ఉంది.

# రైతులను ఆదుకోండి

**సిద్దిపేట,(నినాదం):**రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతకు కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఒక్క సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. గత ఎండాకాలం జిల్లాలో 1350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంటనష్టం జరిగిందని, ఇప్పటివరకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించలేదన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూర్ మండలం రాజ్‌గోపాల్‌పేట గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. వడగండ్ల వానతో రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారన్నారు. రాగుల బాలయ్య అనే రైతు, ఆయన సతీమణి బాలమ్మలకు మూడెకరాల పొలం ఉందని, రెండు లక్షల పైనున్న రుణాన్ని అప్పు తెచ్చి కట్టామని ఇంకా రుణమాఫీ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రుణమాఫీ కాలేదని, రైతుబంధు పడలేదనే బాధలో ఉన్నాని చెప్పారు. అసెంబ్లీలో ఈ ప్రభుత్వం చాలా గొప్పగా చెప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పంటల బీమా తెస్తాం, రైతు బంధు రూ.15 వేలు ఇస్తాం, రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. వానకాలం రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారు. యాసంగి సగం మందికి వేసామన్నారు ఆ సగం మందికి కూడా పూర్తిగా రైతు బంధు రాలేదు. కేసీఆర్ హయాంలో అందరికీ రైతుబంధు డబ్బులు పడ్డాయి. ఈ ప్రభుత్వం కోతలు పెట్టాలని మొత్తం సర్వే నంబర్లలో అద్దెకరం, పావు ఎకరం ఎక్కువ ఉందనే సాకుతో రైతులకు రైతుబంధు ఆపారు. రూ.9 వేల కోట్ల రైతుబంధు ఇవ్వాల్సి ఉంటే రూ.4 వేల కోట్లు– మాత్రమే ఇచ్చాం అంటున్నారు. ఇంకా రూ.5 వేల కోట్లు– పంటపెట్టు–బడి సాయానికి కోతపెట్టారు. వానకాలం రూ.9 వేల కోట్లు–, ఈ యాసంగి రూ.5 వేల కోట్లు–.. మొత్తం రూ.14 వేల కోట్లు– ప్రభుత్వం రైతులకు ఎగబెట్టింది. 14 వేల కోట్లు రైతుబంధు ఎగ్గొట్టి వాటిని రుణ మాఫీలో ఇచ్చినట్టు చూపిస్తున్నారు. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు కేసీఆర్ రైతుబంధు ఆపలేదు. పంట బీమాకు సంబంధించి బడ్జెట్‌లో డబ్బులు పెట్టి ఒక్క రైతుకు కూడా ఇవ్వలేదు. వంట నష్టపరిహారం ఎకరానికి రూ.6 వేలు ఉంటే కేసీఆర్ రూ.10వేలకు పెంచారు. పోయిన ఎండాకాలం సిద్దిపేట జిల్లాలో 1,350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంట నష్టం జరిగింది. వాటికి ఇప్పటివరకు ప్రభుత్వం పరిహారం చెల్లించలేదు. తక్షణమే పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేస్తున్నాం. ఆరుగాలం కష్టం చేసిన రైతులకు నోటికాడి బుక్క కొట్టినట్టు– అయింది. నంగునూరు మండలంలో 11 గ్రామాల్లో దాదాపు 5,300 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు– గుర్తించాం.

ఒక సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాలు పంట నష్టం జరిగిందని అంచనా. 2500 ఎకరాల హార్టికల్చర్ పంటలు కూడా నష్టపోయాయి. ఇన్‌పుట్ సబ్సిడీతోపాటు యాసంగి రైతుబంధు కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రైతు బీమా విషయంలో కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. చాలామంది చనిపోయిన రైతులకు రైతు బీమా అందడం లేదు. వెంటనే చనిపోయిన రైతు కుటు–ంబాలకు రైతు బీమా డబ్బులను విడుదల చేయాలి. కేసీఆర్ ప్రభుత్వంలో అనేక విత్తనాలు సబ్సిడీ కింద ఇచ్చేవారు. కందులు, పెసర్లు, వరి లాంటి విత్తనాలను సబ్సిడీ కింద ప్రభుత్వం అందించేది. ప్రభుత్వం సబ్సిడీ కింద విత్తనాలను అందుబాటు–లో పెట్టి రైతులకు సకాలంలో అందించాలని కోరుతున్నాం. పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు వచ్చే వానకాలానికి విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కౌలు రైతుల గురించి ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. కౌలు రైతుకు రైతుబంధు ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు. ఇటు– రైతు బంధు రాక ఇన్పుట్ సబ్సిడీ రాక కౌలు రైతులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే వడగండ్ల వానకు పంట నష్టపోయిన కౌలు రైతులకు కూడా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# జమిలి ఎన్నికలతో దేశానికి మేలు

సాంకేతికత సాయంతో జమిలి ఎన్నికలు జరపడం కష్టం కాదని చెప్పారు. కొన్ని పార్టీలు దీన్ని వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదని పేర్కొన్నారు. జమిలి ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని, సంయమనం కోల్పోతున్నాయని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. పార్టీ మారే నేతలు పదవికి రాజీనామా చేయాలనే నిబంధన రావాలని వెంకయ్యనాయుడు సూచించారు. అలాగే రాజకీయనేతలు సంయమనంతో మాట్లాడాలని, నిందలు, అసభ్య పదజాలం ఉపయోగించే సంస్కృతి మంచిది కాదన్నారు.  గత ఎన్నికలలో బూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు అంటూ సెటైర్లు వేశారు. అసెంబ్లీలో అభివృద్ధి, సిద్ధాంతాలు, సమస్యలపై చర్చల కంటే నేతల బూతులు ఎక్కువయ్యాయి.. అసెంబ్లీలో బట్టలు చించుకుని కొట్టుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇంట్లో ఉండే అమ్మను, భార్యను తమ నేతలతో బూతులు తిట్టించి కొందరు రాక్షసానందం పొందారన్న ఆయన.. నువ్వే నా.. మేం అంతే అంటూ మరికొద్దిమంది బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. గత ఎన్నికలలో భూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు.. ప్రజలు అందరూ ఆ నేతల బూతులు వినలేక.. పోలింగ్ బూత్‌లోకి వెళ్లి ఓటు వేసి ఓడిరచారు.. బూతులు కంటే పోలింగ్ భూత్




గొప్పది.. బలమైనది అని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండాలి.. భాషను జాగ్రత్తగా వాడాలి అని వెంకయ్య నాయుడు సూచించారు.. ఇక, ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం... చదువు, వైద్యం మాత్రమే ఉచితంగా ఇవ్వాలి.. కానీ, ఉచితపథకాల వల్ల నష్టం తప్ప లాభం ఉండదు అన్నారు.. మరోవైపు, ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల సమయం ఆదా, ఖర్చు ఆదా అవుతుందన్నారు.. ఎన్నికల ఖర్చు వేలకోట్లకు చేరింది.. నేను ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో ప్రజలు విరాళంగా కొంత డబ్బులు ఇచ్చారు.. నేను రూపాయల జేబులో నుండి తీయలేదు.. ఒక్క రూపాయి జేబులో వేసుకోలేదని గుర్తుచేసుకున్నారు.. రాజకీయాల్లో కులం, ధనం, మతం లేకుండా చేయాలి.. కానీ, కులం, డబ్బులు, క్రిమినల్స్‌కి ఇప్పుడున్న పార్టీలు ప్రధాన్యత ఇస్తున్నాయన్నారు. ఇది విపరీత పరిణామాలకు దారితీస్తోందని గుర్తించాలని అన్నారు.



## అమెరికా-చైనా దేశాల మధ్య
# సుంకాల యుద్ధం

మధ్యాహ్నం వరకు పది గ్రాములకు రూ.96,600కి చేరగా.. 22 క్యారెట్స్ గోల్డ్ రూ.87,460 వద్ద కొనసాగింది. శుక్రవారంతో పోలిస్తే బంగారం ధర రూ.2వేల వరకు పెరిగిందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. బంగారం రికార్డు స్థాయి ధర రూ.లక్ష మార్క్‌ని చేరుకునేందుకు కేవలం రూ.4,500 దూరంలో ఉన్నది. ఈ క్రమంలో జవేరి బజార్‌లో రీసైకిల్ చేసిన బంగారం అమ్మకాలు, కొనుగోళ్లు పెరిగాయి. బంగారం ధర రికార్డు స్థాయిలో ఉండడంతో ప్రస్తుతానికి ఆభరణాల కొనుగోళ్లు జరగడం లేదని వ్యాపారులు చెప్పారు. పెళ్లిళ్ల సీజన్ కారణంగా 80శాతం మంది వినియోగదారులు రీసైకిల్ చేసిన బంగారాన్ని అంటే.. పాత ఆభరణాలను కొత్తగా తయారు చేయించుకుంటున్నారని చెప్పారు. పాత బంగారాన్ని అమ్మి దాని స్థానంలో కొత్త ఆభరణాలను కొనుగోలు చేస్తున్నట్లు– చెప్పారు. కస్టమర్లు బంగారు నాణేలు, గతంలో కొనుగోలు చేసిన బంగారాన్ని విక్రయిస్తూ ఆభరణాలుగా మార్చుకుంటున్నారన్నారు. ఇంత ఎక్కువ ధరలు ఉన్నా.. 5శాతం వరకు కొత్త కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఇందులో అధిక ఆదాయవర్గం మాత్రమే షాపింగ్ చేస్తున్నట్లుగా కనిపిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. వెండితో చేసిన చిన్న వస్తువులను కొనుగోలు చేస్తున్నారని.. ఇందులో బహుమతులుగా ఇచ్చే కాళ్ల పట్టీలు, తేలికపాటిక వస్తువులకు 10శాతం వరకు డిమాండ్ ఉంటుందని చెప్పారు.  ప్రస్తుతానికి, వినియోగదారులు బంగారం కొనడానికి ముందు కొంచెం ఓపికపట్టాలని.. పెట్టుబడి పెట్టాలనుకుంటే సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్  ద్వారా గోల్డ్ ఈటీఎఫ్‌లో పెట్టుబడి పెట్టాలన్నారు. ఎందుకంటే బంగారం ఖరీదైందని.. ప్రస్తుతం దాన్ని భౌతికంగా కాకుండా ప్రణాళికాబద్ధంగా కొనుగోలు చేయాలని చెప్పారు. అమెరికా –చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తత, సుంకాల ఆందోళనల కారణంగా ఇటీ–వల కొద్దిరోజులు ధరలు పతనమయ్యాయి. కానీ, తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధర రికార్డు స్థాయిలో 3200 డాలర్లకు చేరింది. రాబోయే రోజుల్లోనూ పసిడి, వెండి ధరలు సైతం పెరగడం ఖాయమని మార్కెట్ వర్గాలు పేర్కొంటు–న్నారు. అనిశ్చితి వాతావరణంలో భౌతికంగా బంగారం కొనుగోలు చేయకుండా.. సురక్షితమైన పెట్టు–బడుల్లో ఒక–టైన గోల్డ్ ఈటీ–ఎఫ్ ద్వారా పెట్టు–బడులను ఎంచుకోవచ్చని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

## అంబేద్కర్‌ను గౌరవించిన
# ఘనత బిజెపిదే

అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం అని, 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు–కుని చేసినవే అని పురంధేశ్వరి పేర్కొన్నారు. ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణపై రాష్ట్రస్థాయి కార్యాచరణ సమావేశానికి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరితో పాటు జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ హాజరయ్యారు. ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ... 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమసమాజ స్థాపనకు కృషి చేశారు. 2014 ఎన్నికల్లో విపక్షాలు మా పట్ల దుష్ప్రచారం చేశాయి. అంబేద్కర్‌ను గౌరవించింది బీజేపీ మాత్రమే. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం. 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయి. నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు–కుని చేసినవే. డీకే శివకుమార్ ముస్లిం మైనారిటీ–లకు 4 అదనపు రిజర్వేషన్ ఇవ్వడానికి రాజ్యాంగాన్ని మార్చేస్తాం అన్నారు. శివకుమార్‌కు రాజ్యాంగం పట్ల ఉన్న గౌరవం ఇదేనా.. మీకోసం మార్చేస్తారా?' అని మండిపడ్డారు. అంబేద్కర్ జయంతి వేడుకలు రేపటి నుంచి 25వ తేదీ వరకూ జరపాలని నిర్ణయం తీసుకున్నాం. అంబేద్కర్ ఆశయాలను గ్రామగ్రామాలకూ తీసుకెళ్ళాలని నిర్ణయించారు. బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారనే కాంగ్రెస్ దుష్ప్రచారం వల్ల వచ్చిన అనుమానాలు లేకుండా చేయడానికే ఈ వేడుకలు. అంబేద్కర్‌ను ఓడిరచాలని నెహ్రూ అప్పట్లో ఆదేశించారు. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ రాజ్యాంగానికి తూట్లు– పొడిచింది. మోడీ దేశ అభివృద్ధి కోసం రాజ్యాంగ సవరణలు చేశారు. పార్టీ అధికారం కోసం ఏనాడూ బీజేపీ రాజ్యాంగ సవరణలు చేయలేదు. మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధి ధ్యేయంగా అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నది బీజేపీ. ఎన్డీఏ ప్రభుత్వ కృషిని గురించి ప్రజలకు తెలిసేలా చేయడం, అంబేద్కర్ స్ఫూర్తి తెలిపేలా చేయడం మా ధ్యేయం' అని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.

## మతాల మధ్యచిచ్చు పెట్టే కుట్రలు

**అమరావతి (నినాదం):** కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఏపీ ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. తన పత్రికలో తప్పుడు కథనాలు ప్రసారం చేయిస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో  క్రైస్తవులు, ముస్లింలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అందుకు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి, తిరుమలలో గోవుల మృతి అంశాలను వాడుకుంటున్నారని మంత్రి కొల్లు మండిపడ్డారు.అందులో భాగంగానే టీటిడి ప్రతిష్టను దిగజార్చేందుకు మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పన్నాగాలు పన్నుతున్నారని మంత్రి కొల్లు ఆరోపించారు. 100 గోవులు మృతిచెందాయంటూ ఎస్వీ గోశాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. అన్యమతాన్ని అనుసరిస్తూ నాస్థికుడిగా చెప్పుకునే కరుణాకర్ రెడ్డి.. టిటిడీపై చేయని కుట్రలు లేవని మంత్రి కొల్లు నిప్పులు చెరిగారు. తాళిబొట్ల కుంభకోణం, ప్లాస్మా టీవీల కుంభకోణం, డాలర్ల మాయంతోపాటు అధికారాన్ని అడ్డుపెట్టుకుని భూమన నిధులు సైతం దారి మళ్లించారని ఆరోపించారు. ఛైర్మన్‌గా తిరుమలలో బస్ టికెట్లపై అన్యమత ప్రకటనలు రాయించిన ఘన చరిత్ర భూమనదని భగ్గుమన్నారు. తిరుమల ఏడు కొండలను ఐదు కొండలుగా మార్చే కుట్రలు సైతం చేసి స్వామివారి ప్రతిష్టను దిగజార్చాలని కుతంత్రాలు పన్నారని ధ్వజమెత్తారు. అదే విధంగా నేడు మరోసారి గోవుల మృతి పేరుతో నాటకం ఆడుతున్నారని ఆగ్రహించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఓ మతానికి అంటగట్టి రాజకీయ లబ్ధిపొందాలని వైసీపీ చూసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ముస్లింలను సైతం రెచ్చగొట్టాలని చూశారని ధ్వజమెత్తారు. వక్ఫ్ బిల్లుపై పార్లమెంట్‌లో ద్వంద్వ వైఖరి చూపి ముస్లింలను వైసీపీ మోసం చేయాలని చూసిందని మంత్రి కొల్లు దుయ్యబట్టారు. ఉద్దేశపూర్వకంగా మతాల మధ్య చిచ్చుపెట్టి లబ్ధిపొందాలని చూస్తున్న వైసీపీ నేతలపై పోలీసులు నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి, సాక్షిపై ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాలో ఫిర్యాదు చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# ఫిరాయింపుల బాగోతం బిఆర్ఎస్‌దే

**జనగామ, (నినాదం):**

పార్టీ ఫిరాయింపులు జరిగింది బిఆర్ఎస్ హయాంలో అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. 10ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో 36మంది ఎమ్మెల్యేలు పార్టీ మారి బిఆర్ఎస్ లో చేరారు.. ఈ విషయం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి తెలియదా.. వేరే పార్టీలో గెలుచిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కట్టబెట్టింది నిజం కాదా.. పార్టీ ఫిరయింపులను ప్రోత్సహించిందే బీఆరఎస్ పార్టీ.. మీకు ఒక చట్టం వేరేవాళ్లకు ఒక చట్టమా..అని ప్రశ్నించారు. జనగామ జిల్లా కేంద్రంలోఎమ్మెల్యే కడియం శ్రీహరి  మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పల్లా రాజేశ్వర్ రెడ్డి నాపై ఆధారాలు లేని ఆరోపణలు చేసి ప్రజల్లో నా పలుకుబడి గుర్తింపును దెబ్బతీయాలని ప్రయత్నం చేస్తుండు.. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపణలను, విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నాను.. పదే పదే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే పదవీకి రాజీనామా చేయాలి అంటున్నాడు.. ప్రస్తుతం ఈ విషయం కోర్టులో ఉంది, సుప్రీం కోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటానని అన్నారు.  రాజీనామా కోరే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదు.. డాక్టర్ కడియం కావ్య కు బీ ఫామ్ ఇచ్చి ఎన్నికల ఖర్చుకు నిధులు ఇచ్చామని అంటున్నారు.. ఇది నిజమని నిరూపిస్తే మా పదవులకు రాజినామా చేయడానికి మేము సిద్ధం.. నిరూపించలేకపోతే నువ్వు రాజీనామా చేస్తావా.. మీ ఇద్దరి మూతులు పగిలే విధంగా భారీ మెజారితో గెలిచి చూపించాం.. నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్లు కాదు కదా 8పైసలు కూడా తెలీదు అంటున్నారు.. మళ్ళీ మరుసటి రోజే ఇవన్నీ మేము గతంలోనే తేవాలని అనుకున్నాం కానీ కడియం శ్రీహరే అడ్డుకున్నాడు అంటున్నారు.. ఇంతకన్నా సిగ్గు లేని మాటలు ఏమైనా ఉంటాయా.. చెప్పడానికైనా సిగ్గు అనిపించాలి.. 800కోట్ల అభివృద్ధి పనుల వివరాలను మీడియా ముందు ఉంచాను.. ఆ పనులకు సంబందించిన జీవోలు మీ ముందు ఉన్నాయి.. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.. కడియం శ్రీహరి, కడియం శ్రీహరి కుటుంబ సభ్యులు దేవునూర్ గుట్టలలో 2వేల ఎకరాలను ఆక్రమించుకున్నాడు అన్నారు.. రెండు రోజులు బినామీ పేర్లతో 50ఎకరాలు పట్టా చేయించుకున్నాడు అన్నారు.. దేవునూర్ అటవీ భూములలో ఒక గుంట భూమి కబ్జా చేసిన, నా రాజకీయ జీవితంలో ఒక ఎకరం బినామీ పేరుతొ పట్టా చేయించినట్లు నిరూపిస్తే నీ ఇంట్లో గులాం గిరి చేస్తా.. లేకపోతే నువ్వు నా ఇంట్లో గులాంగిరి చేయాలి.. దీనిపై ఆ వెధవ ఇంతవరకు స్పందించలేదు.. చీము నెత్తురు ఉంటే నా సవాల్ ను స్వీకరించాలి.. నేను బొచ్చు కుక్కను కాదు కాపలా కుక్కను అంటున్నాడు.. ఏదైనా కుక్క కుక్కే కదా.. ఇప్పుడు ఈ బొచ్చు కుక్క కొన్ని పిచ్చి కుక్కలను తయారు చేశాడు.. ఆ పిచ్చి కుక్కలతో సోషల్ మీడియా లో దుర్మార్గమైన పోస్టులు పెట్టిస్తున్నాడు.. నా తల్లిపై పోస్టులు పెడుతున్నారు, నీకు తల్లి ఉంది.. ఎవ్వరిని వదిలి పెట్టను.. నువ్వు పెట్టించిన పోస్టులకు ముందు నా పేరు బదులు నీ



పేరు పెట్టుకొని చదువుకో అప్పుడు తెలుస్తుంది.. నేను ఒక్క రూపాయి కాంట్రాక్టు కేసీఆర్ దగ్గర తీసుకున్నానా.. నువ్వు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా సంపాదించుకున్నావ్.. దమ్ముంటే అభివృద్ధి లో పోటీపడదాం.. నా ఎజెండా అంతా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే.. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చూస్తా.. ప్రజల ప్రేమనే నా ఆస్తి.. నీలాగా నేను హైదరాబాద్ లో ఉంటూ గెస్ట్ లాగా వచ్చి పోను.. ఇప్పటికై–నా నిరూపించలేకపోతే నువ్వు ఒక వెధవవని నిన్ను వదిలేస్తానంటూ కడియం శ్రీహరి తీవ్ర విమర్శలు గుప్పించారు.

# ప్రశ్నించే తత్వం రావాలంటే హక్కులు తెలియాలే

- రాజ్యాంగంపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు
- రాజ్యాంగంలో ఏముందో తెలియకపోవడం బాధాకరం
- మనువాద సిద్ధాంతాలను అమలు చేస్తున్న బీజేపీ
- అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్






**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,ఏప్రిల్ 12(నినాదం):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రజలకు తెలిస్తేనే ప్రశ్నించే తత్వం వస్తుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బహుజన సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ స్తూపాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం, హక్కుల గురించి అవగాహణ లేకుంటే ధైర్యం ఉండదన్నారు. ఈ క్రమంలోనే రాజ్యాంగంలోని విషయాలు ప్రజలకు తెలిస్తే మనల్ని ప్రశ్నిస్తారనే కుట్రలు దాగి ఉన్నాయన్నారు. రాజ్యాంగ నిర్మాణం జరిగి 75ఏండ్లు గడుస్తున్న రాజ్యాంగం కోసం ప్రజల్లోకి తీసుకెళ్లే పరిస్థితులు రావడం బాధాకరమన్నారు. అయితే ఇన్నేండ్లుగా పరిపాలన చేస్తున్న ప్రభుత్వాలకు రాజ్యాంగంపై చిత్తశుద్ధి లేదని, అసెంబ్లీ, పార్లమెంట్‌లో రాజ్యాంగం గురించి మాట్లాడటం, అవసరమైతే అర్టికల్ గురించి చెప్పడం తప్ప ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఆలోచన చేయలేదన్నారు. ప్రజలకు రాజ్యాంగం గురించి తెలియజేయాలనే తపనతోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. దేశంలోని ప్రజలకు సమాన హక్కులు కల్పించాలని, సమానంగా జీవించాలని రాజ్యాంగంలో పొందుపర్చి ఉందన్నారు.అయితే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అగ్రవర్ణాలకు మనువాద సిద్ధంతాలను నూటికి నూరు శాతం అమలు చేస్తూ ఒక్క మతం కోసమే పని చేస్తుందన్నారు. కేవలం హిందుత్వాని ఎలా పెంచాలనే ఆలోచన తప్ప విద్యావకాశాలు, వ్యవసాయ రంగాలను ఎలా కాపాడాలనే ఆలోచన చేస్తలేదని ఆయన విమర్శించారు. ఆర్థికంగా విద్యాపరంగా పేదరికరంగాల్లో 50అంశాల్లో మనం వెనుకబడిపోయామని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఈ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అనేక అబద్ధాలు ఆడుతుందన్నారు. ఆనాడు గరీబ్ హటావ్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పాలనలో పేదరికం పోయిందా అని ఆయన ప్రశ్నించారు. ఈనాడు రాష్ట్రంలో సైతం అనేక అబద్ధాలు, మాయమాటలతో అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిందన్నారు. ప్రజలకు ఇచ్చిన ఒక్క వాగ్దానం కూడా పూర్తిగా అమలు చేయలేదని, ఈ ప్రభుత్వం మూలంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందని ఆయన అన్నారు. అంబేద్కర్ వారసులు రాజ్యాంగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

**రాజ్యాంగాన్ని అవమానపర్చింది రెండు పార్టీలే..**
**– పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే, మంథని**

రాజ్యాంగానికి తూట్లు పొడిచింది కాంగ్రెస్ పార్టీ అయితే అవమానపర్చింది బీజేపీ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శనివారం కాటారం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ స్థూపాన్ని ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు అవమానపర్చిన రెండు పార్టీలు ఈనాడు రాజ్యాంగం బుక్కు పట్టుకోకుండా అంబేద్కర్ పేరు ఎత్తకుండా ఉండలేకపోతున్నారని అన్నారు. ఈనాడు బీజేపీ పార్టీ అంబేద్కర్ జయంతి అభియాన్ అనే కార్యక్రమాన్ని చేపట్టితే సంవిధాన్ బచావ్ అంటూ రాహుల్ గాంధీ యాత్రను చేపట్టారని ఆయన తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ఆనాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలో ఏముందో తెలుసుకోకపోతే చరిత్ర సృష్టించలేమని అన్నారు. 1950లో అమలులోకి వచ్చిన రాజ్యాంగం గురించి తెలియకుండా చేసింది కాంగ్రెస్ పార్టీ అని, అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానపర్చింది కూడా ఆ పార్టీనేనని అన్నారు. అదే పార్టీ ఈనాడు రాజ్యాంగం బుక్కు పట్టుకుని తిరుగుతాండ్లని ఎద్దేవా చేశారు. ఆనాడు అంబేద్కర్ అణగారిన వర్గాల గురించి ఆలోచన చేసి రాజ్యాంగం రాసి ఉండకపోతే ఈనాడు అగ్రవర్ణాలు, భూస్వాముల ముందు చెప్పులు చేతపట్టుకుని నడిచేవాళ్లమని ఆయన అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తే ఆర్టికల్ 19 బావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తున్నారని, ఈ రాష్ట్రంలో ముఖ్యంగా మంథని నియోజకవర్గంలో జరుగుతోందన్నారు. రాహుల్ గాంధీ పిలుపునిచ్చిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో ఎక్కడా మంథని ఎమ్మెల్యే కనబడటం లేదని, అభిమానులు ఇచ్చిన అంబేద్కర్ చిత్రపటాన్ని బలవంతంగా పట్టుకుంటున్నారని ఆయన అన్నారు. 40ఏండ్లు ఒక్క కుటుంబానికి అధికారం ఇచ్చిన ప్రజలకు ఏం చేశామనే ఆలోచన చేయడం లేదని, ఏం చేసిండ్లో ఎమ్మెల్యే చెప్పడం లేదని ఆయన అన్నారు. అట్టడుగు వర్గాల్లో ఆలోచన, చైతన్యం తీసుకువచ్చేందుకే తమ ప్రయత్నాలు చేస్తున్నామని, ఏదైనా సాధించాలనే తపన, ఆలోచన లేకపోతే ఈ జన్మ వృధా అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఈ క్రమంలోనే అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణలు, రాజ్యాంగ స్థూపాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మహనీయుల మాసం సందర్భంగా దీక్ష చేపట్టిన ప్రతి ఒక్కరు గడపగడపకు వెళ్లి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే బాధ్యత తీసుకోవాలన్నారు. భవిష్యత్ తరాల కోసమే తమ ఆలోచన ఉంటుందని, మహనీయుల చరిత్రను చాటి చెప్పి చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

# మొరాయిస్తున్న సర్వర్.. పరేషాన్ అవుతున్న యువత

- గడువు సమీపిస్తుండడంతో ఆందోళన
- నేడు రేపు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినాలు
- ఇంకా దరఖాస్తు చేయని నిరుద్యోగులు ఎందరో
- ప్రభుత్వం గడువు పెంచేనా... మరోసారి అవకాశం కల్పించేనా..!




**కోదాడ,(నినాదం) :** కోదాడ నియోజకవర్గంలోని పలు మండలాల్లో నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాస్ యువ కేంద్రం ద్వారా రుణం పొందాలనే ఆశతో మీసేవ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. యువత వారి ఆశలపై నీళ్లు చల్లేలా గత రెండు రోజులుగా మీసేవ సెంటర్లల్లో సర్వర్ మొరాయిస్తోంది. దీంతో గడువు సమీపిస్తుండటంతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో యువత తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్నప్పటికీ, వాటి కాపీలను మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని వెళ్లిన వారికి కార్యాలయానికి తాళం వేసి ఉండటం మరింత నిరాశకు గురిచేస్తోంది. మండలకేంద్రంలో గ్రామాల నుండి వచ్చిన యువతీ, యువకులు అధికారులు లేకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో వెను తిరుగుతున్నారు.

**కేవలం మిగిలింది రెండు రోజులే...**

ఇప్పటికే కుల, ఆదాయ ధృవపత్రాలు సకాలంలో అందక సతమతమవుతున్న నిరుద్యోగులకు, ఈ సర్వర్ సమస్య మరింత గుదిబండలా మారింది. కనీసం నెట్వర్క్ సక్రమంగా ఉన్నా కొంతమంది అయినా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేదని వారు వాపోతున్నారు. ఇక మిగిలింది కేవలం రెండు రోజులే. అందులో ఆదివారం సెలవు దినం సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు. దీంతో శనివారం ఒక్కరోజే దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉండటంతో మీసేవ కేంద్రాలకు భారీగా తరలివచ్చిన యువత సర్వర్ బిజీగా ఉండటంతో నిస్సహాయంగా ఎదురుచూస్తున్నారు. "ఇన్ని ఆశలతో లోన్ కోసం ఎదురుచూస్తున్నాం! సర్వర్ సరిగా లేకపోతే మేమేలా దరఖాస్తు చేసుకోవాలి? ప్రభుత్వం ఇచ్చిన గడువు కూడా దగ్గరపడుతోంది. మాకు వేరే దారి లేదు," అంటూ తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు నిరుద్యోగ యువతీ,యువకులు.

**ఇక కొద్ది గంటలే సమయం...**

గడువు ముగియడానికి కేవలం కొద్ది గంటలే ఉండటంతో, అర్హులైన నిరుద్యోగ యువత రుణం కోసం దరఖాస్తు చేసుకోలేకపోతారేమోనని భయపడుతున్నారు.

**దరఖాస్తు గడువు పెంచాలి..**
**– బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం గడు వును పెంచాలి .రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఈ బిసి నిరుద్యోగులు ఉపాధి కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని వరుసగా సెలవులు ఉండటంతో దరఖాస్తు చేసుకోవడానికి ఆన్లైన్ సర్వర్లు పనిచేయకపోవడంతో దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారని అందుకని ప్రభుత్వం పునరా లోచించి గడువు పెంచాలి. దరఖాస్తు చేసుకున్న వారిలో చాలామంది పేదవారు ఉన్నారు వారందరికీ ఒక రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయాలని ప్రభుత్వాలు ఏర్పడిన నాటి నుంచి పేదవారికి ఉపాధి రుణాలు అందుట లేదు.

ఈ నేపథ్యంలో, ప్రభుత్వం వెంటనే స్పందించి మీసేవ కేంద్రాల్లోని సర్వర్ సమస్యను పరిష్కరించాలని, దరఖాస్తు గడువును కనీసం ఈ నెల చివరి వరకు పొడిగించాలని నిరుద్యోగ యువత విజ్ఞప్తి చేస్తున్నారు. లేకపోతే, ఎన్నో ఆశలు పెట్టుకున్న తమ భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతుందని వారు ఆందోళన చెందుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం పోయింది



- పభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ శ్రేణులు ఒడిసి పట్టుకొని ప్రజలకు వివరించాలి
- పెబ్బేరు మండల రజతోత్సవ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు విశ్వాసం పోయిందని ప్రభుత్వ వైఫల్యాలను టిఆర్ఎస్ రేణులు ఒడిసి పట్టుకొని ప్రజలకు వివరించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు శనివారం పెబ్బేరు మండల రజతోత్సవ సన్నాహక సమావేశం వనం రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పెబ్బేరు పట్టణాన్ని, మండలాన్ని నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధి చేశామని అన్నారు.కేసీఆర్ పై అబద్ధపు ప్రచారం, మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఆరు గ్యారంటీలు, 420హామీలలో ఏ ఒక్కటి అమలు చేయకుండా అబద్దాలపై ప్రభుత్వం నడుపుతుందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో 20వేల మెగావాట్ల ఉత్పత్తి చేసి నిరంతరం విద్యుత్ ఇచ్చామని, నేడు 23వేల మెగావాట్ల కరెంట్ ఉత్పత్తి ఉన్న కోతలతో పంటలు ఎండిపోయి రైతులు నానా హరిగోసా పడుతున్నారని విమర్శించారు. గురుకుల పాఠశాలను కేసీఆర్ కార్పొరేట్ స్థాయిలో నడిపితే నేడు గురుకులాలు విద్యార్థుల ఆత్మహత్యలకు నిలయంగా మారాయని ఆరోపించారు. రైతు భరోసా, రైతు భీమా, రైతు రుణ మాఫీ,ఆసరా పింఛన్లు రూ.4000, కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, మహిళలకు రూ.2500, నిరుద్యోగ భృతి విద్యార్థులకు విద్యా భరోసా, విద్యార్థినిలకు స్కూటీలు, 2లక్షల ఉద్యోగాల వంటి హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో ఆత్మకూరు, పెబ్బేరు రెండు ఆర్.డి.ఓ కార్యాలయాల కోసం కృషి చేశామని, రాబోవు ప్రభుత్వంలో ఖచ్చితంగా పెబ్బేరు లో ఆర్.డి.ఓ కార్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ప్రభుత్వాన్ని మెడలు వంచి అమలు చేసేందుకు తలపెట్టిన వరంగల్ రజతోత్సవ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కేసీఆర్ కు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, వైస్ చైర్మన్ కర్రెస్వామి, దిలీప్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మండల అధ్యక్షులు వెంకటస్వామి, జగన్నాథం నాయుడు, పెద్దింటి వెంకటేష్, ఎద్దుల సాయికుమార్, రాజశేఖర్, గౌడ్ నాయక్, కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎల్లా రెడ్డి, ఎల్లస్వామి, వేణు, మాజీ మార్కెట్ చైర్మెన్ విశ్వరూపం, సునీల్ వాల్మీకి, మాజిద్, వడ్డే రమేష్, శివ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వీర హనుమాన్ విజయయాత్ర



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 12(నినాదం న్యూస్) :** హనుమాన్ జయంతి పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్ మంచిర్యాల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వీర హనుమాన్ విజయ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ పాల్గొన్నారు. దీంతో జిల్లాలో ఒక్కసారిగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

**Unity Small Finance Bank Limited**
కార్పొరేట్ కార్యాలయము: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098
UNITY Small Finance Bank

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము**


ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీనా జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన **ఆస్తిని స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1. బాబు రావు ట్రాన్స్‌పోర్ట్, 2. సూర్యవంశీ దీపక్ 3. సూర్యవంశీ రత్నశీల<br>రుణ ఖాతా నంబర్లు: - USFBHYDLOAN000005012766<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 10-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 09.12.2024<br>05-12-2024 నాటికి రూ. 26,03,019.31/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల మూడు వేల పంతొమ్మిది మరియు పైసలు ముప్పై ఒక్కటి మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్ఎంసి సర్కిల్ క్రింద కుత్బుల్లాపూర్ మండలం, సూరారం గ్రామంలోని సూరారం గ్రామం-1 వద్ద ఉన్న సర్వే నెం.108లోని 80.0 చ.గ.లు లేదా 66.88 చ.మీ.ల (వార్డు నెం.1 మరియు బ్లాక్ నెం.6 క్రింద కవర్ చేయబడి ఉన్నది) విస్తీర్ణము గల శిథిలావస్థమైన ఇంటి నెం. 06-384 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: ఇం.నెం. 6-339/1, పడమర: 30-0 వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఇంటి నెం. 6-384/1, దక్షిణం: ఇంటి నెం. 6-385. | |
| 1) గంగ ఎలక్ట్రికల్స్ 2) జవ్వాజీ శ్రీనివాస్ 3) జవ్వాజీ జ్యోతి<br>రుణ ఖాతా నంబర్లు: - USFBHYDLOAN000005013947<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 08-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 06.01.2025<br>03/01/2025 నాటికి రూ.1,01,58,316.36/- (రూపాయలు ఒక కోటి ఒక లక్ష యాభై ఎనిమిది వేల మూడు వందల పదహారు మరియు ముప్పై ఆరు పైసలు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ (పూర్వపు బాలాపూర్ గ్రామ పంచాయతీ క్రింద) క్రింద, బాలాపూర్ రెవెన్యూ మండలం (పూర్వపు సరూర్ నగర్ రెవెన్యూ మండలం), బాలాపూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.లు 348 మరియు 349 లలోని 250.83 చ.మీ.లకు సమానమైన 300 చ.గ.ల విస్తీర్ణము గల భూమితో 891 చ.అ.ల ఆర్.సి.సి. రూఫ్ ప్లింత్ ఏరియా కలిగిన ప్లాట్ నెం.లు 20 మరియు 20ఎ లోని ఇంటి నెం. 4-122 గల ఆస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: 25 వెడల్పు రోడ్, పశ్చిమం: ప్లాట్ నెం. 29 మరియు 30, ఉత్తరం: సర్వే నం.348 మరియు 349 లోని పొరుగువారి భూమి, దక్షిణం: ప్లాట్ నెం.21. | |
| 1) కౌండిన్యా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ 2) నాగరాజ్ గౌడ్ కె 3) కొప్పుల పెంటమ్మ<br>రుణ ఖాతా నంబర్లు: - USFBHYDLOAN000005004703<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 09-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 09.01.2025<br>09/01/2025 నాటికి రూ.1509769.20/- (రూపాయలు పదిహేను లక్షల తొమ్మిది వేల ఏడు వందల అరవై తొమ్మిది మరియు ఇరవై పైసలు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా తూప్రాన్, జెడ్‌పి మెదక్ ఎంపి తూప్రాన్, జిపి నాగులపల్లి పరిధిలోని తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా, తూప్రాన్ మండలం, నాగులపల్లి గ్రామం వద్ద ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ 720.00 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియాలోని 245.81 చ.మీ.లకు సమానమైన లేదా 294.0 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం ఏరియా, జిపిహెచ్ నెం. 1-16 గల ఆర్.సి.సి. గృహము గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: సి సి రోడ్, పశ్చిమం: కె. రామచంద్రన్ రెడ్డి యొక్క ఖాళీ ప్రదేశం, ఉత్తరం: మెయిన్ రోడ్డు, దక్షిణం: చిట్టబోయిన దుర్గయ్య మరియు మల్లేష్ ఇల్లు. | |
| 1) మదీనా కిరణ్ అండ్ జనరల్ స్టోర్స్ 2) మహమ్మద్ అక్బర్ 3) మహమ్మద్ జుబేదా బేగం<br>రుణ ఖాతా నంబర్లు: - USFBWARLOAN000005007036<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 10-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 10.01.2025<br>10/01/2025 నాటికి రూ.2633296.80/- (ఇరవై ఆరు లక్షల ముప్పై మూడు వేల రెండు వందల తొంభై ఆరు మరియు ఎనభై పైసలు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: వర్ధన్నపేట్ ఆర్ఓ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, వరంగల్, రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని, వరంగల్ జిల్లా, వర్ధన్నపేట్ (మం), కత్రియాల్ (గ్రా) వద్ద ఉన్న 242.00 చదరపు గజాలు లేదా 202.33 చదరపు మీటర్ల విస్తీర్ణం గల భూమిలోని సర్వే నెం. 566లో ఉన్న ఇం.నెం. 1-54/4 గల భూమి మరియు భవనము యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: కత్రియాల నుండి కదారిగూడెంకు పోవు రోడ్డు, దక్షిణం: బందారి యెల్లయ్య యొక్క ఓపెన్ ప్లేస్, తూర్పు: బందారి రాములు ఓపెన్ ప్లేస్, పడమర: బందారి యెల్లయ్య ఓపెన్ ప్లేస్. | |
| 1) మహాదేవ్ పేపర్ ప్రొడక్ట్స్, 2) ప్రశాంత్ పైల్లా 3) పైల్లా ప్రసన్న<br>రుణ ఖాతా నంబర్లు: - USFBHYDLOAN000005007509 & USFBHYDMSME000000760<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 09-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 06.01.2025<br>05/01/2025 నాటికి రూ. 71,66,003.93/- (రూపాయలు డెబ్బై ఒకటి లక్షల అరవై ఆరు వేల మూడు మరియు తొంభై మూడు పైసలు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: జి.పి. మోరిపిరాల, యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మాకూర్ (మం) మండలం, మోరిపిరాల గ్రామం, ఆత్మాకూర్ గ్రామం వద్ద ఉన్న 1011.717 చ.మీ.లకు సమానమైన లేదా 1210 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం ఏరియా, సర్వే నెం. 134/2/1లోని ఖాళీ భూమి (నివాస/వాణిజ్య జోన్) గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: పన్నాల ఇంద్రారెడ్డి భూమి, దక్షిణం: సామ సంజీవ రెడ్డి భూమి, తూర్పు: 33 అ.ల రోడ్డు, పడమర: పన్నాల ఇంద్రా రెడ్డి భూమి. | |
| 1) సాబా ఎంటర్‌ప్రైజెస్ 2) ఎండి అల్లాబక్ష్ 3) పర్విన్ బేగం 4) షామా ఎంటర్‌ప్రైజెస్<br>రుణ ఖాతా నంబర్లు: - USFBHYDLOAN000005008752<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 09-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 06.01.2025<br>03/01/2025 నాటికి రూ.95,68,234.80/- (రూపాయలు తొంభై ఐదు లక్షలు అరవై ఎనిమిది వేల రెండు వందల ముప్పై నాలుగు మరియు ఎనభై పైసలు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: ఆస్తి 1: రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి కూకట్‌పల్లి సర్కిల్ క్రింద, బాలానగర్ మండలం, ఫిరోజ్‌గూడ గ్రామం, గౌతమ్ నగర్ వద్ద ఉన్న బ్లాక్ నెం.6, 900 చ.అ.ల కట్టుబడి ప్రదేశం (గ్రౌండ్ + 2 అంతస్తులు) కలిగిన 55.0 చదరపు గజాలు లేదా 45.90 చదరపు మీటర్ల విస్తీర్ణం గల సర్వే నెం.19 భాగములోని ప్లాట్ నెం. 180/భాగములో ఇంటి నెం. 7-8-307/1/ఎన్ఆర్ & నెం. 7-8-307/1 యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: ప్లాట్ నెం.181, పడమర: ప్లాట్ నెం.180లోని భాగము, ఉత్తరం: 30-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: 10-0" వెడల్పు రోడ్డు. ఆస్తి 2: తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి (ఆర్ఓ), ఎస్.ఆర్.ఓ. యొక్క రిజిస్ట్రేషన్ అధికార పరిధిలోని తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి (పూర్వపు మెదక్) జిల్లా, పటాన్‌చెరు మండలం, ఇస్నాపూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.లు 288, 289, 290, 291, 292, 293, 294, 315, 316 & 333 లోని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ (హెచ్ఎండిఎ) ఫైల్ పై అప్లికేషన్ నెం. 000454/SKP/LT/U2/HMDA/31122016 లోని లేఅవుట్ పర్మిట్ నెం. 000031/LO/PLG/HMDA/2020 తేది: 22-01-2020 క్రింద కవర్ చేయబడిన విర్తుసా సెలోసియా నెస్ట్‌లోని 300 చ.గజాలు లేదా 250.84 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ఖాళీ ప్లాట్ నెం.170 యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: ప్లాట్ నెం.156, పశ్చిమం: 30-0 వెడల్పు రోడ్, ఉత్తరం: 30- 0" వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.169. | |
| 1) శివ సాయి వెజిటేబుల్ మార్కెట్ 2) యెనాబోయిన కృష్ణ 3) యెనాబోయిన కలమ్మ<br>రుణ ఖాతా నంబర్లు: - USFBHYDLOAN000005003243<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 09-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 10.01.2025<br>07/01/2025 నాటికి రూ.10,27,560.96/- (రూపాయలు పది లక్షలు ఇరవై ఏడు వేల ఐదు వందల అరవై మరియు తొంభై ఆరు పైసలు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: జి.పి బస్వాపూర్ క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, బస్వాపూర్ గ్రామం వద్ద ఉన్న 280 చ.అ.లు ఆర్.సి.సి. రూఫ్ ఏరియా మరియు 306 చ.అ.ల ఎ.సి. షీట్ రూఫ్ ఏరియా, 200.64 చ.అ.లకు సమానమైన లేదా 240 చ.గ.ల విస్తీర్ణము గల రెండు గదులు, ఒక హాలు మరియు ఓపెన్ ప్లేస్ కలిగి ఉన్న అస్సెస్‌మెంట్ నెం. 443, నెం. 3-29 (గ్రామకంఠం) గల గృహం యావదాస్తి. (మరియు ఇక్కడ జతపరచబడిన ప్రణాళిక) సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: 18-0" వెడల్పు రోడ్డు. దక్షిణం: బెజ్జెంకి దామోదర్ రెడ్డి ఇల్లు, తూర్పు: 20-0" వెడల్పు రోడ్డు. పశ్చిమం: నరల చంద్రయ్య ఇల్లు. | |
| 1) శ్రేయాన్స్ మటన్ అండ్ చికెన్ సెంటర్ 2) మొగిలి చినరాజయ్య 3) మొగిలి లత<br>రుణ ఖాతా నంబర్లు: - USFBWARLOAN000005010007<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 10-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 09.01.2025<br>09/01/2025 నాటికి రూ. 1577512.44/- (రూపాయలు పదిహేను లక్షలు డెబ్బై ఏడు వేల ఐదు వందల పన్నెండు మరియు పైసలు నలభై నాలుగు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: జిల్లా రిజిస్ట్రార్ వరంగల్, సబ్ రిజిస్ట్రేషన్ ములుగు వారి కార్యాలయ పరిధిలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కర్కపల్లి ఘన్‌పూర్ ములుగు మండలం, లక్ష్మారెడ్డిపల్లి గ్రామం వద్ద ఉన్న ఇం.నెం. 5-144 గల 637.33 చ.అ.ల ఎసిసి రూఫ్ ప్లింత్ ఏరియా కట్టుబడి ప్రదేశముతో 348.05 చ.మీ.లకు సమానమైన 416.28 చ.గ.ల విస్తీర్ణము గల భూమి యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: గడ్డం రాజశేఖర్ ఇల్లు, పడమర: దేవనూర్ శంకరయ్య యొక్క ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ముస్కుల రాజిరెడ్డి యొక్క ఖాళీప్రదేశం, దక్షిణం: జిపి రోడ్డు. | |
| 1) స్రవంతి డైరీ ఫార్మ్ 2) ప్రవీణ్ తిరుమల్ రెడ్డి 3) పుదోట స్రవంతి<br>రుణ ఖాతా నంబర్లు: - USFBWARLOAN000005002916, USFBWARLOAN000005006367 & USFBHYDLOAN000005012424<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 10-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 21.01.2025<br>21/01/2025 నాటికి రూ. 1,30,65,480.70/- (రూపాయలు ఒక కోటి ముప్పై లక్షలు అరవై ఐదు వేల నాలుగు వందల ఎనభై మరియు డెబ్బై పైసలు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: ఆస్తి నం. 1: శ్రీ/శ్రీమతి/మెస్సర్స్ పుదోట శ్రావణ్‌కి చెంది ఉంది మరియు యజమానింపబడుతున్న తెలంగాణ 506330, వరంగల్ జిల్లా, గీసుకొండ మండలం, మరియాపురం గ్రామం, దోకల్ హవేలీ రెవెన్యూ, సర్వే నెం. 4641ఎ/12 (కొత్తది) 4541ఎ (పాతది) గల ఆస్తి యావత్తు. సరిహద్దులు:-ఉత్తరం: తుమ్మ జోగి రెడ్డి భూమి, దక్షిణం: రోడ్, తూర్పు: చర్చి యొక్క వ్యవసాయం భూమి, పడమర: రోడ్డు. ఆస్తి నెం.2 వరంగల్ రూరల్, సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలో మరియాపురం గ్రామ పంచాయతీ రోడ్డు పరిధిలోని వరంగల్ జిల్లా, గీసుగొండ మండలం, ఊకల్ రెవెన్యూ గ్రామం హవేలీ వద్ద ఉన్న 791.70 చ.అ.ల ప్లింత్ ఏరియా మంగళూర్ టైల్స్, 347.33 చ.గ.లు (లేదా) 250.36 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 464లోని ఇంటి నెం. 1-402 గల ఖాళీ ప్రదేశముతో మంగళూర్ టైల్స్‌తో గృహం యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: తిరుమలరెడ్డి శౌరీలమ్మ ఇల్లు, పశ్చిమం: తిరుమలరెడ్డి మర్రెడ్డి ఇల్లు, ఉత్తరం: తిరుమలరెడ్డి మర్రెడ్డి యొక్క ఓపెన్ ప్లేస్, దక్షిణం: అల్లం స్లీవమ్మ యొక్క ఓపెన్ ప్లేస్. ఆస్తి నెం.3 రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (రూరల్) అధికరా పరిధిలోని వరంగల్ జిల్లా, గీసుగొండ మండలం, మరియాపురం గ్రామ పంచాయతీ బోర్డు, ఊకల్ హవేలీ రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న జిపి ఇం.నెం. 1-40 మరియు 1-4ఎ గలఖాళీ ప్రదేశముతో ఆర్ సి సి ఇల్లు యావదాస్తి. విస్తీర్ణం: 241-11 చదరపు గజాలు, జోర్! 201-50 50, మీటర్లు, ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా: 167-50 చదరపు అడుగులు, ఆర్.సి.సి. మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా: 667-50 చదరపు అడుగులు. తనఖా ప్రకారం సరిహద్దులు: తూర్పు: తిరుమలరెడ్డి ఫ్రాన్సిస్ రెడ్డి ఇల్లు, పడమర: 2400 వెడల్పు రోడ్, ఉత్తరం: తిరుమలరెడ్డి మర్రెడ్డి ఇల్లు, దక్షిణం: ఎ.స్లీవమ్మ ఇల్లు. | |
| 1) శ్రీనివాస గార్మెంట్స్ 2) జెల్లా శ్రీనివాసులు 3) జెల్లా కృష్ణవేణి<br>రుణ ఖాతా నంబర్లు: - USFBHYDLOAN000005008530<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 09-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 09.01.2025<br>09/01/2025 నాటికి రూ. 2,105,667.69/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల ఐదువేల ఆరువందల అరవై ఏడు మరియు పైసలు అరవై తొమ్మిది మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: తెలంగాణ, మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మండలం, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ, కండ్లకోయ గ్రామం వద్ద ఉన్న గ్రామకంఠం ఏరియాలోని 750.00 చ.అ.ల (గ్రౌండ్, మొదటి, రెండవ అంతస్తులు) ప్లింత్ ఏరియాతో 40 చదరపు గజాలు లేదా 33.44 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ఇంటి నెం. 1-92 పిటిఐఎన్ 1230200195 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: అంజనేయులు ఇల్లు, పశ్చిమం: 60 వెడల్పు రోడ్డు, ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఓపెన్ ప్లేస్. | |
| 1) విఘ్నేష్ ఎంటర్‌ప్రైజెస్ 2) చింతల సురేష్ 3) చింతల స్వరూప<br>రుణ ఖాతా నంబర్లు: - USFBWARLOAN000005003736<br>స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 10-04-2025 | డిమాండ్ నోటీసు తేదీ 10.01.2025<br>10/01/2025 నాటికి రూ. 3431971.35/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షలు ముప్పై ఒకటి వేల తొమ్మిది వందల డెబ్బై ఒకటి మరియు ముప్పై ఐదు పైసలు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: సబ్ జిల్లా ఘన్‌పూర్ స్టేషన్ (2102) మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ అధికార పరిధి క్రింద చిన్నపెండియాల గ్రామ పంచాయతీ పరిధిలోని జనగాం జిల్లా, చిల్పూర్ మండలం, చిన్నపెండియాల గ్రామం వద్ద ఉన్న ఇంటి నెం. 8-38, సర్వే నెం. 21/సి గల 575 చ.అ.ల ఆర్.సి.సి. కట్టుబడిప్రదేశముతో భవనము, 177.811 చ.మీ.లకు సమానమైన 212.66 చ.గ.ల విస్తీర్ణము గల ఓపెన్ ప్లేస్‌తో గృహం యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: పూజారి ఉమా ఓపెన్ ప్లేస్, దక్షిణం: గ్రామ పంచాయతీ రోడ్డు, తూర్పు: ఎడ్ల నర్సయ్య ఇల్లు, పశ్చిమం: చుక్కా రవి ఇల్లు. | |

తేది: 13.04.2025, ప్రదేశం: తెలంగాణ — సం/- అధీకృత అధికారి- యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి

- రెండు జాతీయ పార్టీలు ఒకటి చెప్పులు మోస్తది, ఇంకోటి సంచులు మోస్తది
- బీఆర్ఎస్‌పై కోపంతో కాళేశ్వరం పక్కన పెట్టారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శాసనసభ్యులు కేటీఆర్



**కరీంనగర్, ఏప్రిల్ 12(నినాదం న్యూస్)** బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. . ఈ సందర్భంగా గులాబీ శ్రేణులు దండుగా కదిలి వచ్చి సభను విజయవంతం చేయాలన్నారు కేటీర్ అన్నారు. 25సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ధన్యవాదములు తెలిపారు.టీఆర్ఎస్ పార్టీకి ఈ సంవత్సరం కీలకం అవుతుంది అన్ని, పార్టీలు,మా పార్టీ కి శాపనార్థలు పెట్టారు. పార్టీలు వచ్చినవి పోయినవి కానీ ప్రజల లో నిలబడిన పార్టీ ఒకటి తెలుగుదేశం,తరువాత బిఆర్ఎస్అని జెండా మారలేదు ఏ ఎజెండా ఒక్కటే ప్రతి సంవత్సరం లాగే, ఈ సంవత్సరం వార్షికోత్సవ సభ కు ప్రభుత్వం మాకు అనుమతి ఇప్పటికి ఇవ్వలేదు అన్నారు. 1250ఎకరాల లో మీటింగ్ 10ఎకరాలలో పార్కింగ్ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని,2వేల మంది మా పార్టీ వాలంటీర్లను నియమించమని తెలిపారు. మే నెలలో బిఆర్ఎస్ సభ్యత్వం ఉంటుందని, దసరా వరకు పార్టీ అధ్యక్షున్ని ఎన్నుకుంట మని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. 500 మంది చొప్పున మొత్తం రెండు వేల మందికి శిక్షణ కార్యక్రమం రెండు రోజులు ఉంటుందని అన్నారు. సంస్కృత కార్యక్రమలు ఉంటాయని, రెండు ఢిల్లీ పార్టీలు ఒక్కటి చెప్పులు మోసే పార్టీ మరొకటి సంచులు మోస్తదన్నారు. వాపోయారు. ఎల్ఎండి లో ఇప్పుడు 7టిఎంసి ల నీరు ఉన్నది ఎర్రటి ఎండలలో కూడా మా ప్రభుత్వం లో మత్తలు పడ్డావి ,కెసిఆర్ పై కోపం తో కాళేశ్వరం ను పక్కన పెట్టినారు సుంకి శాల టన్నలు కూలి పోయింది ఎస్ఎల్బిసి కూలి 8మంది చనిపోయారు కేవలం మా పార్టీ మీద కోపం తో కాళేశ్వరం రిపేర్ చేయడం లేదు. ఎచ్చియు భూములు కుదపెట్టి 10వేల కోట్లు తెచ్చినారు పీసీసీ ప్రెసిడెంట్ చెప్పిండు సఏం ఒక్కటీ చెప్పుతాడు ఏది నిజం చెప్పాలన్నారు. మీటింగ్ లో 10 లక్షల వాటార్ ప్యాకెట్స్. మజ్జిగ కూడా అందుబాటులో ఉచ్చమని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఏంఎల్ఏ లు రసమయి బాలకిషన్, పుట్ట మధు, విద్యసాగర్ రావు, కోరుకంటి చందర్, సతీష్ బాబు, ఏంఎల్ఏ లు గంగుల కమలాకర్, కౌశిక్ రెడ్డి, సంజయ్ కుమార్, ఎల్ రమణ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నినాదం





## ధాన్యం సేకరణలో అస్పష్ట విధానం !

సంపాదకీయం

ధాన్యం కావచ్చు...పండిరచిన పంటలు ఏవైనా కావచ్చు...ఏటా రైతులకు తిప్పలు తప్పడం లేదు. పాలకులు మాటలే తప్ప క్షేత్రస్థాయిలో పథకాలు అమలు కావడం లేదు. కనీస మద్దతు ధరలు ప్రకటించినా వాటిని అమలు చేయడంలో శ్రద్ధ చూపడం లేదు. తాలు పేరుతో, దడవాయి పేరుతో దోచేస్తున్నారు. పంటలకు సకాలంలో రుణాలు అందడం లేదు. బ్యాంకులు కూడా పైకి చెప్పినంతగా ఉదారంగా ఉండడం లేదు. పంటరుణాలను ప్రైవేట్ వ్యక్తుల నుంచే తెచ్చుకోవాల్సి వస్తోంది. దళారులు కొన్న తరవాతనే ప్రభుత్వ అధికారులు రంగప్రవేశం చేస్తారు. పంటల కోసం తెచ్చిన పెట్టుబడి అప్పులు తీర్చే తొందరలో ధాన్యాన్ని, పంటలను వచ్చిన రేటుకు, అంటే దళారుల రేటుకు అమ్ముకోక తప్పడం లేదు. ఇదంతా క్షేత్రస్థాయిలో అధికారులకు తెలుసు. మార్కెట్ కమిటీలు పెట్టినా,సహకార సంఘాలు ఉన్నా.. ధాన్యం చేతికొచ్చే సమయానికి తిప్పలు పడక తప్పడం లేదు. పంట పెట్టినా ఇదే దుస్థితి ఉంది. కొనుగోళ్ల విషయంలో ఆందోళనలు రాజకీయపార్టీల బలాబలాల ప్రదర్శనగా తప్ప రైతులను ఆదుకునే విధానంలా ఉండడం లేదు. ఇందులో అన్ని పార్టీలు ఎవరికివారు తమ వంతు రాజకీయ లాభం కోరే పాత్ర పోషిస్తూ రక్తి కట్టిస్తున్నారు. పాలకులు తమ రాజకీయ విన్యాసాలకు ప్రజలను ఎలా మోసం చేస్తారో స్పష్టంగా కనిపిస్తోంది. జానికి కేంద్రం తీరు కూడా ఏ మాత్రం సరిగా లేదు.ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. ధాన్యం కొనుగోళ్లే కాదు..అనేకానేక విషయాల్లో కేంద్రాన్ని నిలదీయాల్సిందే. రైతులు బతకడానికి కష్టపడుతున్నారు. మనలను బతికించ డానికి వారు వ్యవసాయం చేస్తున్నారు. కేంద్రం పెట్రో, డీజిల్,గ్యాస్ ధరలతో మొత్తంగా అన్ని సరకుల ధరలు పెంచుతూ పోతున్నది. సామాన్యులు నానాయాతనలు పడు తున్నా పట్టించుకోవడం లేదు. అలాగే ధాన్యం ధరలను ఏటేటా పెంచడం లేదు. ఎవరికి వారు ధాన్యం ధరలు ని ణయించుకునే పరిస్థితి లేదు.నిజానికి వ్యవసాయంపై జాతీయ విధానం రావాల్సిందే. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శక విధానం రావాలి. వ్యవసాయ దిగుమతులను తగ్గించుకుని..ఎగుమతులను పెంచుకోవాలి. వంటనూనెలు దిగుమతిని ఆపేయాలి. దేశీయంగా నూనెలకు ప్రోత్సా హం ఇవ్వాల్సిందే. ఇవన్నీ చర్చించడానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అన్ని రాష్ట్రాల్లో ఏకాభిప్రాయం రావాలి. కానీ అలా జరగడం లేదు. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారు చూసు కుంటున్నారే తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదు. రైతుల పట్ల ఎవరికీ వివక్ష చూపడం లేదని కేంద్ర ప్రభుత్వం చెబుతున్న ధాన్యం కొనుగోళ్లు మాత్రం సజావుగా సాడం లేదు. ఇప్పుడు వడగళ్ల వానల కాలం. ధాన్యం కల్లాల్లోకి చేరకముందే తడిసి ముద్దవుతోంది. కల్లాల్లో కొన్నిసార్లు తడిసి కొట్టుకు పోతోంది. ఇదంతా దైవాధీ నంగా రైతుల పరిస్థితి ఉంది. మార్కెట్లో పత్తి, మిర్చి, వరి తదితర పంటలు వచ్చినా.. ట్రాక్టర్లు బారులు తీరినా సక్రమంగా అమ్ముకుని ఇంటికి చేరుతామన్న ధైర్యం రైతుల్లో ఏ రోజూ కనిపించడం లేదు. పంజాబ్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసిన తరహాలోనే దేశమంతటా ఒకే విధానాన్ని అమలు చేస్తున్నామని కేంద్రం తెలిపినా..ఏటేటా మాత్రం ధాన్యం అమ్మకాల వ్యవహారం ప్రహసనంగా మారుతోంది. తెలంగాణలో డీసెంట్రలైజ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం (డీసీపీ)లో బియ్యం సేకరిస్తున్నామని.. పంజాబ్ నుంచి నాన్ డీసీపీ విధానంలో సెంట్రల్ పూల్ ద్వారా బియ్యం సేకరించి ఇతర రాష్ట్రాలకు పంపిస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ నేటిదాకా ఒకే విధానం అమల్లో ఉందని కేంద్ర అధికా రులు చెప్పారు. తెలంగాణ అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తోందని గుర్తు చేశారు. తెలంగాణతోపాటు దక్షిణ భారతదేశం నుంచి ఎఫ్‌సీఐ సేకరించే బాయిల్డ్ రైస్‌ను సెంట్రల్ పూల్ కింద కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు పంపిస్తా మని అధికారులు తెలిపారు. తెలంగాణ కూడా పశ్చిమ బెంగాల్, బిహార్‌లకు బాయిల్డ్ రైస్‌ను పంపుతుంది. తెలంగాణలో బాయిల్డ్ రైస్ వినియోగం లేనందున మొత్తం బియ్యాన్ని ఎఫ్‌సీఐకే పంపిస్తూ వస్తోంది. దేశంలో బాయిల్డ్ రైస్ బియ్యానికి డిమాండ్ లేకుండా పోయింది. అంతుకే రా రైస్ మాత్రమే సేకరిస్తున్నారు. నిజంగానే జాతీయ విధానం రావాలంటే అందుకు ప్రత్యామ్నాయంగా ఆయా రాష్ట్రాలను కలుపుకుని పోరాడాలి. అందుకే వరి,మిర్చి తదితరు పంటల కొనుగోళ్ల విష యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏటా విమర్శల పర్వం కొనసాగుతూనే ఉంది. ధాన్యం కొను గోలు విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని.. రైతులకు భరోసా కల్పించాలి. దీనిని కడవరకు ముందుకు తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వాలదే. పడిరచిన పంటలకు గిట్టు బాటు ధరలు రావాలి. అసలే వడగళ్ల సీజన్‌లో ధాన్యం తడిసినా, చేలో నష్టపోయినా తక్షణం పరి హారం అందాలి. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వారితోనే చర్చించాలి. వారే తమ సమస్యలను వివరించగలరు. పాలకులు ఇన్నేళ్లయినా రైతుల సమస్యలపై అవగాహన కలిగి ఉండడం లేదు. ఈ విధానం పోవాలి. కేంద్ర,రాష్ట్రాలు కలసి పంటల కొనుగోళ్లపై సమగ్రంగా చర్చించాలి. రైతులకు ఏది చేస్తే లాభమో దానిని అనుసరించాలి. దానినే ఖరారు చేయాలి. అప్పుడే మార్పులు రాగలవు.

## విలువల కోసం పాటు పడిన ధీరుడు బి.పి.మండల్

మనస్సాక్షిని వంచింపలేక, విలువలకై పరితపించి, తాము నమ్మిన సిద్ధాంతాల నుండి దూరం కాలేక, ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమై, కుల తత్వాన్ని ఎట్టి స్థితిలో నూ ప్రదర్శింపక భారత దేశ చరిత్ర లో ప్రత్యేక స్థానాన్ని పొందిన మాన వతా వాది బి.పి.మండల్ గా ప్రసిద్ధులైన బిందేశ్వర ప్రసాద్ మండల్. భారత పార్లమెంట్ సభ్యులుగా , బీహార్ ముఖ్య మంత్రిగా, వెనకబడిన తరగుతుల కమిషన్ ఛైర్మన్ గా, పదవి లేవైనా , లక్ష్య సిద్ధికై వాటిని తృణప్రాయంగా భావించి ఆదర్శనీయులు అయినా రాయన. ధనిక జమీందారీ కుటుం బంలో జన్మించినా, వెనక బడిన వర్గా ల అభ్యున్నతికి రాజీలేని సిద్ధాంత పర పోరాటాలు చేసి, బీ సీ ల బాంధవునిగా చిర స్థాయిగా నిలిచి పోయారు మండల్. 1918 ఆగస్టు 25 న బీహార్ లోని బనారస్ లో యాదవ భూస్వామ్య కుటుం బంలో జన్మించి మాధేపురా జిల్లాలో ని మోరో గ్రామంలో పెరిగిన మండ ల్ మండే పురంలో ప్రాథమిక విద్యను, దర్భాంగాలో ఉన్నత విద్యను పూర్తి చేశారు. 1930లో పాట్నాలో ఇంటర్ పూర్తి చేసి, కలకత్తా ప్రసిడెన్సీ కళాశాలలో ఉన్నత విద్యాభ్యాసం కోసం చేరి, అనివార్య కారణాల వల్ల చదువు వదిలి పెట్టారు. 23వ ఏట జిల్లా కౌ కౌన్సిల్ కు , 1945 – 51 మధ్య మాధేపురాలో జీతం లేకుండా స్వచ్ఛందంగా జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గా పని చేశారు. జాతీయ కాంగ్రెస్లో చేరి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు . బీహార్ శాసనసభకు 1952లో ఎన్నికై, అధికార పార్టీలో ఉంటూ, బీహార్ లోని కుర్మీలనే బీసీలపై రాజపు త్రుల దాడిని నిరసించి, తమ నియోజక వర్గంలో పామా గ్రామంలో దళి తులపై, మైనా రిటీలపై పోలీసుల అత్యాచారాల గురించి మాటాడాలని మండల్ భా వించారు. కాని అధికార పక్షంలో ఉండి మాటాడ కూడదని ని సిఎం ఆదేశిస్తే, నమ్మిన విలువల కోసం పార్టీ నుండి వైదొలిగి, రామ్ మనోహర్ లోహియా , జయప్రకాశ్ నారాయణ్ స్ఫూర్తి ద్వారా సంయుక్త సోషలిస్టు పార్టీలో చేరి, ప్రతిపక్ష పాత్ర పోషించ డానికి వెనకాడలేదు. 1967లో సోషలిసు అభ్యర్థుల ఎంపికపై ఆయన సల్పిన కృషి, ప్రచారం కారణంగా 1962లో కేవలం 7 సీట్లకే పరిమితంగా ఉన్న పార్టీకి 1967 లో 69 సీట్లు రావడం ఆయన చిత్తశుద్ధికి తార్కాణం. బీహార్ ని ప్రప్రథమ కాంగ్రెసేతర ప్రభుత్వంలో ఎంపీ అయి ఉండీ, ఆరోగ్య మంత్రిత్వ బాధ్యతలు స్వీకరిం చారు. ప్రభుత్వంతో విభేదాల వల్ల కాంగ్రెస్ పార్టీ బయటి మద్దతు పొంది, 1968 ఫిబ్రవరి 1న ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్ మద్దతు పొంది ఉన్నా, సీనియర్ కాంగ్రెస్ నేతల అవినీతిపై అయ్యర్ కమిషన్ ద్వారా విచారణ జరిపిం చడంలో వెనకాడలేదు. కమిషన్ నివేదికను బయట పెట్ట రాదనే నాటి ప్రధాని ఇందిర ఒత్తిడితో రాజీ పడక పోవడం మూలాన అవిశ్వా సం, ఫలితంగా రాజీనామా చేయాల్సి వచ్చినా వెరవలేదు. "ఓట్లు సంపాదించడానికి కులపర విజ్ఞపులు చేసినా, ప్రభుత్వ నిర్ణయాలలో కులతత్వం సహించేది లేదని" స్పష్టం చేసిన ధీశాలి, నిష్పక్షపాతి ఆయన. 1967 మార్చి 5న సోషిత్ దళ్ (అణ గారిన ప్రజల పార్టీ) స్థాపించి, 1967 నుండి 70 వరకు లోకసభ సభ్యుడిగా, 1972 లో తిరిగి ఎన్నికై, నాటి సిఎం పాండే, మిథిలా విశ్వవిద్యాలయంలో కింది స్థాయి ఉద్యోగం నుండి వైస్ ఛాన్సలర్ వరకు ఒకే కులానికి చెందిన వారిని నింపాలని ప్రయత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 1974లో శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి, జయ ప్రకాశ్ నారాయణ్ నేతృ త్వంలో చేరి, అవినీతి వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషిం చారు. 1977లో జనతా పార్టీ పక్షాన లోక సభకు ఎన్నికై, 79 వరకు కొనసాగారు. ఎమర్జెన్సీ అనంతరం అధికారానికి వచ్చిన జనతా ప్రభుత్వం ఇందిరా గాంధీ పై కక్ష సాధింపును వ్యతిరేకించారు. ఇది మండల్ ఆదర్శ వ్యక్తిత్వ ఒక పార్శ్వం కాగా, సామాజిక, విద్య తదితర రంగాల్లో ఇతర వెకబడిన వర్గాల సమానత్వాన్ని ఆయన స్వప్న సాకారానికి అనన్య సామాన్య కృషి మరో పార్శ్వం. సామాజిక, ఆర్థిక, విద్యా మూలాలను కనుగొని, బీసీ కులాల వారు దేశంలో 52 శాతం ఉన్నారని, వారికి న్యాయ పరంగా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పిం చాలని కృషి చేశారు. 1979 జనవరి 1 న నాటి ప్రధాని మొరార్జీ దేశాయ్ ఐదుగురు సభ్యులతో పౌర హక్కుల కమిషన్ నియమించగా, మండల్ ఛైర్మన్ గా, 1980 డిసెం బర్ 31న నివేదిక అందజేశారు. అన్ని ప్రభుత్వ, విద్యా సంస్థలు ఇతర వెనక బడిన తరగతులు బిసి) అభ్యర్థులకు రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించాలని సిఫార్సు చేశారు. రిజర్వేషన్లు 50శాతం, మించరాదనే సుప్రీం కారు ఆదేశాలను అనుసరించి, ఎస్సీ ఎస్టీ లతో కలిపి 49 శాతం ఉండేలా బీసీ లకు 27శాతం రిజర్వేషన్లు ఉండాలని కమిటీ ద్వారా సిఫార్సు చేశారు. తర్వాత వచ్చిన ఇందిర ప్రభుత్వం అమలు చేయక పో గా దశాబ్దం తర్వాత విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రధాన మంత్రిత్వ పాలనలో అమలుకు నోచుకుంది.

# నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు

## మద్దతు ధరలను పట్టించుకోని అధికారులు - దళారులకు తక్కువ ధరలకే అమ్ముకోవాల్సిన దుస్థితి

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు నత్తనడకన సాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 20 రోజుల నుంచి వరి కోతలు సాగుతున్నాయి. ఇప్పటివరకు 12 వేల ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయి.43 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. కాని ఇందులో వంద మెట్రిక్ టన్నుల ధాన్యం కూడా నేటికీ కొనుగోలు చేయలేదు. ధాన్యం సేకరణకు జిల్లాలో 225 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు– చేసినా రైతులకు ఉపయోగపడడం లేదు. ఈ నెల మూడు నుంచి కొనుగోళ్లను ప్రారంభించామని అధికారులు ప్రకటించినప్పటికీ కేంద్రాల్లో పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించకపోవడంతో కొనుగోళ్లు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం సవాలక్ష నిబంధనలు విధించడం, కొనుగోలు కేంద్రాలకు సిబ్బంది రాకపోవడంతో అన్నదాతలకు దిక్కుతోచడం లేదు. వాతావరణ మార్పులు, ధాన్యం నిల్వ చేసుకునే వెసులుబాటు– లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇప్పటి వరకూ కేవలం 98 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ ఏడాది రబీ సీజన్‌లో కాకినాడ జిల్లాలో 1.62 లక్షల ఎకరాల్లో 1.45 లక్షల మంది రైతులు వరిని పండిరచారు. 5.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, తేమ శాతం తదితర నిబంధనల వల్ల రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. మరోపక్క సిబ్బంది కూడా కొనుగోలు కేంద్రాలకు పూర్తిస్థాయిలో రావడం లేదు. గత ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వేతనాలు కూడా ఇవ్వకపోవడంతో చాలామంది విధులకు గైర్హాజరవుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో కొన్నిచోట్ల సిబ్బంది హాజరవుతున్నప్పటికీ కొనుగోళ్లు మాత్రం నత్తనడకనే సాగుతున్నాయి. ఇప్పటి వరకు రెండు కేంద్రాల నుంచి 98 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయడం కేంద్రాల పనితీరుకు నిదర్శనం. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సరిగా పనిచేయకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తోంది. ప్రభుత్వం సాధారణ రకం క్వింటాలు రూ.2,300, ఎ–గ్రేడ్ రకానికి రూ.2,320 మద్దతు ధరగా ప్రకటించింది. ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం 75 కిలోలకు సాధారణ రకానికి రూ.1725, ఎ–గ్రేడ్ రకానికి రూ.1740 రావాల్సి ఉంది. కానీ దళారులు రూ.1,400 మించి కొనుగోలు చేయడం లేదు. కోతలు కోసిన తర్వాత తేమ శాతం ఎక్కువగా చూపించి రూ.1000కే అడుగుతున్నారని పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని పలువురు రైతులు చెబుతున్నారు. బస్తాపై రూ.340 నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తీసుకొచ్చి నిబంధనలను సడలించి మద్దతు ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతాంగం కోరుతోంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఇంకా సేకరించడం లేదని రైతులు వాపోతున్నారు. సాధారణ రకం మద్దతు ధర ప్రకారం (75 కిలోలు) రూ.1,740 అని చెబుతున్నారు. ప్రయివేటు వ్యాపారులకు రూ.1,400కు అమ్ముకోవాల్సి వచ్చింది. ఒక్కో బస్తాపై



రూ.340 నష్టపోవాల్సి వచ్చింది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనలు సడలించి మద్దతు ధర అందించి రైతులను ఆదుకోవాలి.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది ఎవరూ అందుబాటులో ఉండడం లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయివేటు– వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. తేమ శాతం పేరుతో వారు తక్కువ ధర చెల్లిస్తున్నారు. వాతావరణ మార్పులు, ధాన్యం దాచుకునే వీలు లేకపోవడంతో తక్కవ రేటుకే అమ్ముకోవాల్సి వస్తోంది.

# దివికేగిన వనజీవి...

**ఖమ్మం, (నినాదం):** రామయ్య మృతితో ప్రకృతి ప్రేమికులు శోక సంద్రంలో మునిగిపోయారు. రామయ్యను కడసారి చూడటానికి జనం భారీగా తరలి వచ్చారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్, సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సహా పలువురు రాజకీయ నేతలు రామయ్య మృతిపట్ల సంతాపం తెలిపారు. 1937, జూలై 1న దరిపెల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు రామయ్య జన్మించారు. ఆయన ఇంటిపేరు దరిపల్లి రామయ్య అయినప్పటికీ వనజీవిగా మార్చుకున్నారు. ఆయనను చెట్ల రామయ్య అనికూడా పిలుస్తారు. 50 ఏండ్లుగా అలుపెరగకుండా విత్తనాలు చల్లుతూ మొక్కలు పెంచేందుకు ప్రయత్నించారు. వేసవిలో విత్తనాలు సేకరించి తొలకరి రాగానే వాటిని ఆయా ప్రాంతాల్లో చల్లుతుండేవారు. ఇలా 120 రకాల మొక్కల చరిత్రను అలవోకగా చెప్పగలరు వనజీవి. మూడు కోట్ల మొక్కలు నాటాలన్నదే తన లక్ష్యమని వనజీవి రామయ్య చెప్తుండేవారు. తెలంగాణ ప్రభుత్వం ఆరో తరగతి సాంఘీకశాస్త్రంలో వనజీవి గురించి పాఠ్యాంశంగా చేర్చింది. అదేవిధంగా మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నది.రామయ్యకు భార్య జానమ్మ, నలుగురు సంతానం. ఓవైపు కుటుంబ భారాన్ని మోస్తూనే.. నాలుగు దశాబ్దాలకు పైగా మొక్కలు నాటుతూ వచ్చారు. మనుమళ్లు, మనుమరాళ్లకు కూడా ఆయన చెట్ల పేర్లే పెట్టారు. ఒకామె పేరు చందనపుష్ప, ఇంకో మనుమరాలు హరిత లావణ్య. కుబంధపుష్ప అని ఇంకో పాపకు పెట్టాడు. మరో మనవరాలికి వనశ్రీ అని నామకరణం చేశారు. కోటికిపైగా మొక్కలను నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన రామయ్య సేవలకుగాను పలు సంస్థలు అవార్డులతో సత్కరించాయి. 2005లో సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ నుంచి మనమిత్ర అవార్డులో ఇచ్చింది. యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. 1995లో భారత ప్రభుత్వం నుంచి వనసేవా అవార్డు లభించింది.

### రామయ్య జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయం

జీవితాంతం మొక్కలు నాటుతూ వన జీవిగా పేరు తెచ్చుకున్న పద్మశ్రీ వనజీవి రామయ్య గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. అయితే ఆయన మరణ వార్త తెలుసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ వేదికగా సంతాపం తెలిపారు. మొక్కలు నాటి వాటిని జీవితాంతం రక్షించారు. రామయ్య కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి అంటూ పేర్కొన్నారు మోదీ. చెట్లను నాటి, వాటి రక్షణ కోసం వనజీవి రామయ్య తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మోదీ.. రామయ్య అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల ప్రేమ, భవిష్యత్తు తరాల పట్ల బాధ్యతను తెలియజేస్తుందన్నారు. ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన మరణ వార్త తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు, మాజీ సిఎం కెసిఆర్ తదితరులు తీవ్ర సంతాపం తెలిపారు. పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి పొంగులేటి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు, పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తంచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారం వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారు. వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని తన శరీరంలో భాగం చేసుకుని, కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన వనజీవి రామయ్య లక్ష్యం మహోన్నత మైనదని అన్నారు. మొక్కల పెంపకం కోసం వనజీవిగా మారిన దర్పల్లి రామయ్య జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయమని కొనియాడారు. ప్రపంచ పర్యావరణం కోసం సాగిన మానవ కృషిలో వనజీవిగా ఆయన చేసిన త్యాగం అసమాన్యమైనదని కేసీఆర్ అన్నారు. అడవులు, పచ్చదనం అభివృద్ధి దిశగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన.. తెలంగాణకు హరితహారం ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దర్పల్లి రామయ్య అందించిన సహకారం గొప్పదని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తు తరాలకు మనం అందించే సంపద హరిత సంపదే కావాలని, భౌతిక ఆస్తులు కావని పునరుద్ఘాటించారు. పచ్చని అడవులను ధ్వంసం చేస్తూ, వన్యప్రాణులకు నిలువనీడ లేకుండా ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న పర్యావరణ వ్యతిరేక ధోరణులను నిలువరించడానికి, వర్తమాన పరిస్థితుల్లో వేలాది వనజీవి రామయ్యల అవసరం ఉన్నదని స్పష్టం చేశారు. వనజీవి మరణంతో తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణ వేత్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేసారు. శోకంలో మునిగిన వారి కుటుంబ సభ్యులకు అభిమానులకు పర్యావరణ పరిరక్షకులకు కేసీఆర్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వనజీవి రామయ్య మృతి రాష్ట్రానికి, దేశానికి తీరని లోటని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆయన జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కోటి మొక్కల ప్రధాత మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వనజీవి రామయ్య ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటి చెప్పారని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. వనజీవి మృతిపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ వద్దిరాజు రవిచంద్రం సంతాపం వ్యక్తంచేశారు. పద్మశ్రీ వనజీవి రామయ్యను కోల్పోవడం చాలా బాధాకరమని మాజీ ఎంపీ సంతోష్ కుమార్ అన్నారు. చెట్ల పెంపకం, పర్యావరణ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితం చేసిన నిజమైన ప్రకృతి యోధుడని చెప్పారు. రామయ్య కుటు–ంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వనజీవి మృతిపట్ల సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సంతాపం తెలిపారు. ప్రకృతి ప్రేమికుడు, హరిత స్ఫూర్తి కుడు, వనజీవి దరిపెల్లి రామయ్య మృతి తీరని లోటన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుం బ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వృక్షో రక్షతి రక్షితః అన్న సిద్ధాంతాన్ని త్రికరణశుద్ధిగా ఆచరించి, మొక్కలను బిడ్డలవలే పెంచారు. ఇంటిపేరునే వనజీవిగా మార్చుకొని కోట్లాది మొక్కలకు ప్రాణం పోశారు. పర్యావరణ హితమే తన ఊపిరిగా భావించిన ఆయ న, ఆరోగ్యం సహకరించకున్నా మొక్కలు నాటే ఉద్యమాన్ని మాత్రం ఆపలేదు. వారి జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి. అలాంటి గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య నేడు మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు.



## హత్య కాదు...ప్రమాదమే!

దారిలో ఆయనకు 3 సార్లు చిన్న చిన్న ప్రమాదాలు జరిగాయని వివరించారు. కీసర టోల్‌ప్లాజా వద్ద ఆయన అదుపుతప్పి కింద పడిపోయారు. సాయం చేసేందుకు అంబులెన్స్, వైద్య సిబ్బంది వెళ్లారు. రామవరప్పాడు జంక్షన్ వద్ద ప్రవీణ్ పరిస్థితిని ఆటో డ్రైవర్ చూశారు. ట్రాఫిక్ ఎస్సై సూచనతో పార్కులో రెండు గంటలు నిద్రపోయారు. కండిషన్ బాగో లేదు, వెళ్లవద్దని చెప్పినా ఆయన వినలేదు. హెడ్‌లైట్ పగిలిపోవడంతో రైట్‌సైడ్ బ్లింకర్ వేసుకునే ప్రయాణించారు. ఏలూరులో ఆయన మద్యం కొనుగోలు చేశారు. మద్యం దుకాణానికి వచ్చినప్పటికే ప్రవీణ్ కళ్లజోడు పగిలిపోయి ఉంది. కొంతమూరు పైవంతెనపై కూడా ఆయన వేగంగా వెళ్లారు. ప్రమాదం జరిగిన స్థలంలో బుల్లెట్ వాహనం రోడ్డు పక్కకు దూసుకుపోయింది. ఆయన బుల్లెట్‌ను ఏ వాహనం కూడా ఢీకొనలేదు. బైక్‌కు, పక్కన వెళ్తున్న కారుకు చాలా గ్యాప్ ఉంది. ప్రమాద స్థలంలో రోడ్డు పనులు జరుగుతున్నాయి. కంకర రాళ్లు ఉన్నాయి. బుల్లెట్ పైకి ఎగిరి పాస్టర్ ప్రవీణ్‌పై పడిరదని ఫోరెన్సిక్ నివేదిక చెప్పింది. ప్రమాదం జరిగినప్పుడు బండి ఫోర్త్‌గేర్‌లో ఉంది. ఇతర వాహనాలను ఢీకొనలేదని ఫోరెన్సిక్ నిపుణులు స్పష్టం చేశారని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. పాస్టర్ పగడాల ప్రవీణ్ కేసుపై ఐజీ అశోక్ కుమార్, ఎస్పీ నర్సింహ కిషోర్‌లు శనివారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలు వెల్లడిరచారు. ఈ సందర్భంగా ఐజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. పాస్టర్ పగడాల ప్రవీణ్ గతనెల 24వ తేదీన మృతిచెందారని అన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఈ కేసు దర్యాప్తు చేశామని చెప్పారు. 26వ తేదీన డాక్టర్లు పోస్టుమార్టం చేశారని అన్నారు. హైదరాబాద్ ఫోరెనిక్స్ ల్యాబోరేటరీకి పంపామని తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ హైదరాబాద్ నుంచి బయలుదేరి రాజమండ్రి వచ్చే వరకు సీసీ పుటేజ్ సేకరించామని అన్నారు. ఆయన ఫోన్‌లో మాట్లాడిన వారందరినీ విచారణ చేశామన్నారు. ప్రవీణ్ ఫోన్ పే చేసిన వివరాలు సేకరించామని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులను విచారణ చేశామని తెలిపారు. ప్రవీణ్ దారిలో వెళ్తుండగా పలువురితో మాట్లాడారు. పలువురు సాక్షులను ప్రశ్నించి సమాచారం రాబట్టాం. సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించాం. ప్రవీణ్ మృతిపై ఆయన కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయలేదు. సోషల్ మీడియాలో మాట్లాడిన వారు ఎలాంటి ఆధారాలూ ఇవ్వలేదు. పోలీసుల దర్యాప్తుపై నమ్మకం ఉందని ప్రవీణ్ కుటుంబ సభ్యులు చెప్పారు. సోషల్ మీడియాలో చెప్పినవన్నీ నిరాధార ఆరోపణలే. ప్రవీణ్ దారిలో ఆరుసార్లు యూపీఐ పేమెంట్లు చేశారు. ఆయన శరీరంలో మద్యం ఆనవాళ్లు ఉన్నాయని ఎఫ్ఎస్ఎల్ నివేదిక చెప్పిందని ఐజి వివరించారు.

# జలియన్ వాలా బాగ్ సంస్మరణ దినం

1919, ఏప్రిల్ 13... భారత దేశ చరిత్రలో దుర్దినం. బ్రిటిష్ పాలకుల దమన కాండకు పరాకాష్టగా చరిత్ర సాక్ష్యంగా నిలిచిన చీకటి దినం. భారత స్వాతంత్ర సంగ్రామ చరిత్రలో అత్యంత దురదృష్టమైన, హేయమైన సంఘటన జలియన్ వాలాబాగ్ ఉదంతం. నాటి బ్రిటిష్ పాలకుల కిరారక్ చర్యలు వంద లాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన నేపద్యం. శతాబ్ద కాలం గడిచినా చెరగని నెత్తుటి మరకల జ్ఞాపకం. పంజాబ్, బెంగాల్ లో నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం, భారత ప్రజల్లో నానాటికీ రగులు తున్న అసంతృప్తి (ముఖ్యంగా బాంబే మిల్ వర్కర్స్ లో), మొదలైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తి యైన సిడ్నీ రౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు. రౌలట్ కమిటీ ప్రతిపాదనను అనుస రించి బ్రిటీష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది. ఈ చట్టం ద్వారా తిరుగుబాట్లను అణిచి వేయడానికి వైస్రాయ్ లకు విశేష అధికారాలను కట్టబెట్టారు. ప్రెస్ నోళ్ళను కట్టేయడానికీ, విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం, తిరుగుబాటు దారులుగా అనుమానితులైన వ్యక్తులను వారంటు లేకుండా అరెస్టు చేయడం మొదలైన నిరంకుశ మైన అధికారాలు ఇందులో ఉన్నాయి. ఈ చట్టం పై దేశంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. జలియన్ వాలాబాగ్ దురంతం భారత స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో జరిగిన అత్యంత దురదృష్టమైన సంఘటన. 1919, ఏప్రిల్ 13న పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ లోగల స్వర్ణ దేవాలయం పక్కనే ఉన్న జలియన్ వాలాబాగ్ తోట లో దాదాపు 20 వేలమంది ప్రజలు సమావేశమైనారు. అది వైశాఖ మాసం, సిక్కులకు ఆధ్యాత్మిక నూతన సంవత్సరం. వారు అక్కడ సమావేశమవడానికి ముఖ్య కారణం, ప్రముఖ నేతలు ఆంగ్లేయ పాలనకు వ్యతిరేకిస్తూ చేస్తున్న ఉపన్యాసాలను వినడం, అనేక విమర్శలకు గురైన రౌలట్ చట్టం క్రింద సత్యపాల్, సైఫుద్దీన్ కిచ్లూ లను అక్రమంగా నిర్బంధించ డాన్ని, వారికి ప్రాంత బహిష్కరణ శిక్ష విధించడానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన సార్వజనీన సమావేశం. వివిధ విభాగాలకు చెందిన 90 మంది సైనికులు (ఇండియన్ ఆర్మీ), వారితో బాటు రెండు ఆయుధా లతో కూడిన సురక్షిత వాహనాలు అక్కడికి వచ్చాయి. ఇరుకైన సందుల కారణంగా వాహనాలు బాగ్ లోపలికి రాలేక పోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాలతోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలావాటికి తాళాలు వేసి ఉన్నాయి. ఏప్రిల్ 13, 1919 న బ్రిటీష్ సైనికులు జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమావేశ మైన నిరాయుధులైన స్త్రీ, పురుష లు, పిల్లలపైన విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. పంజాబ్ అమృత్ సర్ లోని 1919 ఏప్రిల్ 13 న జలియన్ వాలా భాగ్ లో శాంతియుతంగా వేల మంది సామన్య పౌరులు సమావేశం అయి ఉండగా పోలీసులతో చుట్టుముట్టి విచ్చలవిడిగా కాల్పులు జరిపి వేల మంది మరణానికి కారణం అయ్యాడు జనరల్ డైయర్. నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడినవారిని ఆసుపత్రులకు తీసికొని వెళ్ళడం సాధ్యం కాలేదు. తన ఆఫీసులో బ్రిగేడియర్ జనరల్ రెజినాల్డ్ డయ్యర్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం అతనికి తిరుగుబాటు విప్లవకారుల సేన ఎదురైనందున కాల్పులు జరుపవలసి వచ్చింది. దయ్యర్‌కు పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ మైకేల్ ఓడ్వయర్ ఇచ్చిన టెలిగ్రాములో "నీ చర్య సరైనదే. దానిని లెఫ్టినెంట్ గవర్నర్ సమర్ధిస్తున్నాడు" అని వ్రాసి ఉంది. ఈ ఉదంతంపై విచారణ జరపడానికి 1919లో "హంటర్ కమిషన్" ఏర్పరచారు. ఆ కమిషన్ సమక్షంలో డయ్యర్ – తనకు ఆ మీటింగ్ గురించి 12:40కి తెలిసిందనీ, దానిని నిలపడానికి తానేవిధమైన ప్రయత్నమూ చేయలేదనీ, అక్కడ సమావేశమైన గుంపు గనుక కనిపిస్తే కాల్పులు జరపాలనే ఉద్దేశంతోనే తాను అక్కడికి వెళ్ళాననీ – చెప్పాడు. "బహుశా కాల్పులు జరుపకుండా గుంపును చెదరగొట్టడం సాధ్యం అయ్యుండవచ్చునని నేను భావిస్తున్నాను. కాని వాళ్ళంతా మళ్ళీ తిరిగివచ్చి నన్ను అవహేళన చేసేవారు. నేను చేతగాని వాడిన య్యుండేవాడిని." —హంటర్ కమిషన్ సమక్షంలో డయ్యర్ పేర్కొన్నాడు. అంతే గాకుండా ఆ స్థలంలోనికి వాహనాలు వెళ్ళగలిగితే తాను మెషిన్ గన్లతో కాల్పులు జరిపించి ఉండేవాడినని, కాని ఇరుకైన సందులలోకి సాయుధ వాహనాలు వెళ్ళడం కుదరలేదని చెప్పాడు. భారతదేశంలో దీనికి ప్రతిగా తీవ్రమైన ఆగ్రహావేశాలు వ్యక్తమ య్యాయి. పంజాబ్ లో జరుగు తున్న స్వాతంత్ర్యోద్యమానికి మరింత ఆజ్యం పోసింది. 1920 లో గాంధీజీ ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా సహాయ నిరాకరణో ద్యమం ప్రారంభించడానికి నాంది పలికింది. భగత్ సింగ్ విప్లవకారుడిగా మారడానికి కూడా ఈ సంఘటనే కారణం. విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్, బ్రిటీష్ ప్రభుత్వం తనకిచ్చిన సర్ బిరుదును ఇంగ్లండు ప్రభువుకు తిరిగి ఇచ్చివేశాడు. మొత్తమ్మీద ఈ సంఘటన స్వాతంత్ర్యోద్యమానికి మరింత స్ఫూర్తినిచ్చి వేగవంతం చేసింది.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

## ఇసుక దోపిడీ కోసం గుండ్లకమ్మ గేట్లు ధ్వంసం

• వైకాపా నేతలపై మంత్రి గొట్టిపాటి సంచలన ఆరోపణలు



**బాపట్ల, ఏప్రిల్12(నినాదం న్యూస్):** ఇసుక దోపిడీ కోసమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గుండ్లకమ్మ గేట్లను విరగొట్టారని అంటూఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సంచలన ఆరోణలు చేశారు.. అధికారంలో ఉండగా వైకాపా నేతలు అనేక అరచకాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజక వర్గంలో పర్యటించిన ఆయన.. బల్లికురవలో ఈర్ల గంగమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం సాగునీటి సంఘాల కమిటీ సభ్యులతో మాట్లాడి దిశానిర్దేశర చేవారు.. ఎండాకాలం పూర్తి అయ్యేలోపు కాలువ పూడికతీత, మరమత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇక, ఈ సందర్భంగా మంత్రి గొట్టి పాటి మాట్లాడుతూ.. వ్యవసాయం సీజన్ నాటికి పంట కాలువలు రైతులకు అందుబాటు-లో ఉండేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.. గుండ్లకమ్మ చుట్టు- పక్కల గ్రామాల ప్రజలతో పాటు- రైతాంగాన్ని కాపాడుకుంటాం అన్నారు.. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక దోపిడీ కోసమే గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లను విరగొట్టారని ఆరోపించారు.. గుండ్లకమ్మ నుంచి వైసీపీ నేతలు కోట్లాది రూపాయిల ఇసుక దోపిడీ చేశారని విమర్శించారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరమత్తుల కోసం నిధులు కేటాయించింది. గుండ్లకమ్మ ప్రాజెక్టులో 3 టీ-ఎంసీల నీటిని నిల్వ చేసి 20 లక్షల చేపపిల్లలను వదిలామని వెల్లడించారు.. జలాశయం మీద ఆధారపడి జీవించే వారికి జీవనోపాధి కలిస్తున్నాం అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు..

## దమ్ముంటే ఆ ఎంపి ఎవరో చెప్పండి

• కేటీఆర్‌కు ఎంపి డికె అరుణ సవాల్



**విజయవాడ, ఏప్రిల్12(నినాదం న్యూస్):** సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కాకరేపుతోంది.. మాజీ మంత్రి కేటీఆర్ ఈ వ్యవహారంలో కాంగ్రెస్, బీజేపీపై ఆరోపణలు గుప్పించారు.. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూనే.. ఓ బీజేపీ ఎంపీకి కూడా సంబంధం ఉందని కామెంట్ చేశారు.. ఈ నేపథ్యంలో కేటీఆర్‌పై బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ఫైర్ అయ్యారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆమె.. కేటీఆర్ కి దమ్ముంటే ఆ ఎంపీ పేరు చెప్పాలి కదా అని సవాల్ చేశారు.. ఎవరి గురించి మాట్లాడాడో చెప్పకుండా... ఒక ఎంపీ అని గాలివార్త చెప్తే సరిపోదు కదా. అని నిలదీశారు.. దక్షిణాదిపై భారతీయ జనతా పార్టీ ఫోకస్ పెట్టింది.. తెలంగాణలో మొన్న ఎన్నికల్లో విజయవంతంగా ఎనిమిది మంది ఎంపీలు గెలిచాం... ఆంధ్రాలో కూడా బీజేపీ ఎంపీలు గెలిచారన్న డీకే అరుణ.. ఆంధ్రలో ఎన్డీఏ ప్రభుత్వం ఉంది... తెలంగాణలో బీజేపీ స్వతంత్రంగా అధికారంలోకి రాబోతుందన్నారు.. ఏపీలో కూడా మళ్లీ ఎన్డీఏ అధికారంలోకి వస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఇద్దరూ ఒక్కటే కాబట్టి... తమిళనాడులో జరిగిన స్టాలిన్ సమావేశానికి వెళ్లారని విమర్శించారు.. తమిళనాడులో తండ్రీ కొడుకులే ఉండాలనుకుంటున్నారు కాబట్టి.. ఏదేదో కామెంట్ చేస్తున్నారు అంటూ ఎంపీ డీకే అరుణ మండిపడ్డారు..

## అంబేడ్కర్‌ను గౌరవించిన ఘనత బిజెపిదే..

• 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు


• బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి



**విజయవాడ, ఏప్రిల్12(నినాదం న్యూస్):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను గౌరవించింది భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం అని, 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే అని పురంధేశ్వరి పేర్కొన్నారు. ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణపై రాష్ట్రస్థాయి కార్యాచరణ సమావేశానికి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరితో పాటు జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ హాజరయ్యారు. ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ... 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమసమాజ స్థాపనకు కృషి చేశారు. 2014 ఎన్నికల్లో విపక్షాలు మా పట్ల దుష్ప్రచారం చేశాయి. అంబేద్కర్‌ను గౌరవించింది బీజేపీ మాత్రమే. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం. 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయి. నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే. డీకే శివకుమార్ ముస్లిం మైనారిటీ-లకు 4??? అదనపు రిజర్వేషన్ ఇవ్వడానికి రాజ్యాంగాన్ని మార్చేస్తాం అన్నారు. శివకుమార్‌కు రాజ్యాంగం పట్ల ఉన్న గౌరవం ఇదేనా.. మీకోసం మార్చేస్తారా?' అని మండిపడ్డారు. అంబేద్కర్ జయంతి వేడుకలు రేపటి నుంచి 25వ తేదీ వరకూ జరపాలని నిర్ణయం తీసుకున్నాం. అంబేద్కర్ ఆశయాలను గ్రామగ్రామాలకూ తీసుకెళ్ళాలని నిర్ణయించారు. బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారనే కాంగ్రెస్ దుష్ప్రచారం వల్ల వచ్చిన అనుమానాలు లేకుండా చేయడానికే ఈ వేడుకలు. అంబేద్కర్‌ను ఓడించాలని నెహ్రూ అప్పట్లో ఆదేశించారు. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ రాజ్యాంగానికి తూట్లు-పొడిచింది. మోడీ దేశ అభువృద్ధి కోసం రాజ్యాంగ సవరణలు చేశారు. పార్టీ అధికారం కోసం ఏనాడూ బీజేపీ రాజ్యాంగ సవరణలు చేయలేదు. మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధి ధ్యేయంగా అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నది బీజేపీ. ఎన్డీఏ ప్రభుత్వ కృషిని గురించి ప్రజలకు తెలిసేలా చేయడం, అంబేద్కర్ స్ఫూర్తి తెలిపేలా చేయడం మా ధ్యేయం' అని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.

## అమోనియా లీక్...

• పలువురు కార్మికులకు అస్వస్థత



**నెల్లూరు, ఏప్రిల్12(నినాదం న్యూస్):** జిల్లాలో అమోనియా లీక్ ఘటన కలకలం సృష్టించింది. టీపీ గూడూరు మండలం అనంతపురం గ్రామంలో అమోనియా లీకైంది. వాటర్‌బేస్ కంపెనీలో అమోనియా గ్యాస్ లీక్ కావడంతో.. ఊపిరాడక కార్మికులు హుటాహుటిన పరుగులు తీశారు. ఈ ఘటనలో 10 మంది కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. అనంతపురం చుట్టుపక్కల గ్రామాలకు సైతం అమోనియా గ్యాస్ భారీగా వ్యాపించింది. అమోనియా గ్యాస్ లీక్‌తో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ముందు జాగ్రత్తగా అందరూ మాస్కులు ధరించారు. జనాలు ఇళ్లలోనే ఉండి తలుపులు, కిటికీలు వేసుకున్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# జమిలి ఎన్నికలతో దేశానికి మేలు

• ఎన్నికల ఖర్చు భారీగా తగ్గించుకోవచ్చు

• గతంలో ఒకే దఫాలో ఎన్నికలు జరిగాయి

• కేవలం రాజకీయ కోణంతోనే జమిలిపై వ్యతిరేకత

• తిరుపతిలో ఒకేదేశం-ఒకే ఎన్నిక సదస్సులో వెంకయ్య

**తిరుపతి, ఏప్రిల్12(నినాదం న్యూస్):** జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహ అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఒకప్పుడు ఎన్నికలన్నీ కలిసే జరిగాయన్న విషయం మరచి మాట్లాడుతున్నారని అన్నారు. కలిసి ఎన్నికలు జరగడం దేశానికి మంచిదన్నారు. తిరుపతిలో 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' అంశంపై నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన మాట్లాడారు. సాంకేతికత సాయంతో జమిలి ఎన్నికలు జరపడం కష్టం కాదని చెప్పారు. కొన్ని పార్టీలు దీన్ని వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదని పేర్కొన్నారు. జమిలి ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని, సంయమనం కోల్పోతున్నాయని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. పార్టీ మారే నేతలు పదవికి రాజీనామా చేయాలనే



నిబంధన రావాలని వెంకయ్యనాయుడు సూచించారు. అలాగే రాజకీయనేతలు సంయమనంతో మాట్లాడాలని, నిందలు, అసభ్య పదజాలం ఉపయోగించే సంస్కృతి మంచిది కాదన్నారు. గత ఎన్నికలలో బూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు అంటూ సెటైర్లు వేశారు. అసెంబ్లీలో అభివృద్ధి, సిద్ధాంతాలు, సమస్యలపై చర్చల కంటే నేతల బూతులు ఎక్కువయ్యాయి.. అసెంబ్లీలో బట్టలు చించుకుని కొట్టుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇంట్లో ఉండే అమ్మను, భార్యను తమ నేతలతో బూతులు తిట్టించి కొందరు రాక్షసానందం పొందారన్న ఆయన.. నువ్వే నా.. మేం అంతే అంటూ మరికొద్దిమంది బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. గత ఎన్నికలలో భూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు.. ప్రజలు అందరూ ఆ నేతల బూతులు వినలేక.. పోలింగ్ బూత్‌లోకి వెళ్లి ఓటు వేసి ఓడించారు.. బూతులు కంటే పోలింగ్ భూత్ గొప్పది.. బలమైనది అని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండాలి.. భాషను జాగ్రత్తగా వాడాలి అని వెంకయ్య నాయుడు సూచించారు.. ఇక, ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం... చదువు, వైద్యం మాత్రమే ఉచితంగా ఇవ్వాలి.. కానీ, ఉచితపథకాల వల్ల నష్టం తప్ప లాభం ఉండదు అన్నారు.. మరోవైపు, ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల సమయం ఆదా, ఖర్చు ఆదా అవుతుందన్నారు.. ఎన్నికల ఖర్చు వేలకోట్లకు చేరింది.. నేను ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో ప్రజలు విరాళంగా కొంత డబ్బులు ఇచ్చారు.. నేను రూపాయల జేబులో నుండి తీయలేదు.. ఒక్క రూపాయి జేబులో వేసుకోలేదని గుర్తుచేసుకున్నారు.. రాజకీయాల్లో కులం, ధనం, మతం లేకుండా చేయాలి.. కానీ, కులం, డబ్బులు, క్రిమినల్స్‌కి ఇప్పుడున్న పార్టీలు ప్రధాన్యత ఇస్తున్నాయన్నారు. ఇది విపరీత పరిణామాలకు దారితీస్తోందని గుర్తించాలని అన్నారు.

## ఎపిలో ఇంటర్ ఫలితాలు విడుదల

• ప్రథమంలో 70..ద్వితీయలో 83శాతం ఉత్తీర్ణత

• ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేశ్



**అమరావతి, ఏప్రిల్12(నినాదం న్యూస్):** ఏపీ ఇంటర్ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించగా.. రెండో ఏడాదిలో 83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది నమోదైందని పేర్కొన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజీల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఇంటర్‌లో మంచి ఫలితాలు వచ్చేందుకు అధ్యాపకులు, సిబ్బంది కృషి చేశారని కొనియాడారు. ఇంటర్ తొలి ఏడాది ఫలితాల్లో 85 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు అగ్రస్థానం దక్కింది. రెండో ఏడాది ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు ప్రథమ స్థానం లభించింది. తొలి ఏడాది ఫలితాల్లో 54 శాతం ఉత్తీర్ణతతో చిత్తూరు జిల్లాకు చివరి స్థానం వచ్చింది. రెండో ఏడాది ఫలితాల్లో 73 శాతం ఉత్తీర్ణతతో అల్లూరి జిల్లా ఆఖరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్ట్, సెకండియర్ ఫలితాలను ఒకేసారి రిలీజ్ అయ్యాయి. ఈ పరీక్షల్లో పదేళ్లలో కంటే అత్యధిక శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది. శనివారం ఉదయం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేష్ ఏపీ ఇంటర్ ఫలితాలను విడుదల చేశారు. ఈసారి అత్యధికంగా పాస్ పర్సంటేజ్ నమోదు అవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 70 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. రెండో సంవత్సరంలో 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. ప్రతీఏడు లాగే ఈ ఏడాది కూడా ఇంటర్ ఫలితాల్లో బాలికదే పై చేయిగా నిలిచింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో బాలికలు 71 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 64 శాతం ఉత్తీర్ణత పొందారు. అలాగే ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 81 శాతంతో బాలికలు ఉత్తీర్ణత పొందగా.. బాలురు 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇదిలా ఉండగా.. ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ఇంటర్మీడియట్ బోర్డు కీలక సమాచారం ఇచ్చింది. ఈ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై ఇంటర్ బోర్డు అధికారులు ముఖ్య ప్రకటన చేశారు. మే 12 నుంచి ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ జరుగనుంది. మే 12 నుంచి 20 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఏప్రిల్ 15 వరకు సప్లిమెంటరీ పరీక్షల కోసం ఫీజు చెల్లించాల్సిందిగా బోర్డు తెలిపింది. ఏప్రిల్ 22 వరకు చివరి తేదీగా ప్రకటించింది. అలాగే సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగనున్నాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎలాంటి ఆందోళన పడకుండా.. సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని అధికారులు కోరుతున్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిలో అనుమానాల్లేవు

• అతను ప్రమాదంలోనే మరణించాడు

• ప్రయాణం మధ్యలో తరచూ మద్యం సేవించాడు

• వివరాలు వెల్లడించిన ఐజి అశోక్ కుమార్



**రాజమండ్రి, ఏప్రిల్12 (నినాదం న్యూస్):** పాస్టర్ ప్రవీణ్ మృతిపై వివిధ రకాలుగా దర్యాప్తు చేపట్టి అసలు విషయాలు గుర్తించామని, అతను కేవలం రోడ్డు ప్రమాదంలోనే మరణించాడని నిర్ధారణ అయ్యిందని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి రాజ మహేంద్రవరంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఆయన హైదరాబాద్, కోదాడ, ఏలూరులో మద్యం దుకాణాలకు వెళ్లారు. దారిలో ఆయనకు 3 సార్లు చిన్న చిన్న ప్రమాదాలు జరిగాయని వివరించారు. కీసర టోల్‌ప్లాజా వద్ద ఆయన అదుపుతప్పి కింద పడిపోయారు. సాయం చేసేందుకు అంబులెన్స్, వైద్య సిబ్బంది వెళ్లారు. రామవరప్పాడు జంక్షన్ వద్ద ప్రవీణ్ పరిస్థితిని ఆటో డ్రైవర్ చూశారు. ట్రాఫిక్ ఎస్సై సూచనతో పార్కులో రెండు గంటలు నిద్రపోయారు. కండిషన్ బాగోలేదు, వెళ్లవద్దని చెప్పినా ఆయన వినలేదు. హెడ్‌లైట్ పగిలిపోవడంతో రైట్‌సైడ్ బ్లింకర్ వేసుకునే ప్రయాణించారు. ఏలూరులో ఆయన మద్యం కొనుగోలు చేశారు. మద్యం దుకాణానికి వచ్చినప్పటికే ప్రవీణ్ కళ్లజోడు పగిలిపోయి ఉంది. కొంతమూరు పైవంతెనపై కూడా ఆయన వేగంగా వెళ్లారు. ప్రమాదం జరిగిన స్థలంలో బుల్లెట్ వాహనం రోడ్డు పక్కకు దూసుకుపోయింది. ఆయన బుల్లెట్‌ను ఏ వాహనం కూడా ఢీకొనలేదు. బైక్‌కు, పక్కన వెళ్తున్న కారుకు చాలా గ్యాప్ ఉంది. ప్రమాద స్థలంలో రోడ్డు పనులు జరుగుతున్నాయి. కంకర రాళ్లు ఉన్నాయి. బుల్లెట్ పైకి ఎగిరి పాస్టర్ ప్రవీణ్‌పై పడిందని ఫోరెన్సిక్ నివేదిక చెప్పింది. ప్రమాదం జరిగినప్పుడు బండి ఫోర్త్‌గేర్‌లో ఉంది. ఇతర వాహనాలను ఢీకొనలేదని ఫోరెన్సిక్ నిపుణులు స్పష్టం చేశారని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. పాస్టర్ పగడాల ప్రవీణ్ కేసుపై ఐజీ అశోక్ కుమార్, ఎస్పీ నర్సింహ కిషోర్‌లు శనివారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఐజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. పాస్టర్ పగడాల ప్రవీణ్ గతనెల 24వ తేదీన మృతిచెందారని అన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఈ కేసు దర్యాప్తు చేశామని చెప్పారు. 26వ తేదీన డాక్టర్లు పోస్టుమార్టం చేశారని అన్నారు. హైదరాబాద్ ఫోరెన్సిక్స్ ల్యాబోరేటరికి పంపామని తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ హైదరాబాద్ నుంచి బయలుదేరి రాజమండ్రి వచ్చే వరకు సీసీ ఫుటేజ్ సేకరించామని అన్నారు. ఆయన ఫోన్‌లో మాట్లాడిన వారందరినీ విచారణ చేశామన్నారు. ప్రవీణ్ ఫోన్ పే చేసిన వివరాలు సేకరించామని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులను విచారణ చేశామని తెలిపారు. ప్రవీణ్ దారిలో వెళ్తుండగా పలువురితో మాట్లాడారు. పలువురు సాక్షులను ప్రశ్నించి సమాచారం రాబట్టాం. సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించాం. ప్రవీణ్ మృతిపై ఆయన కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయలేదు. సోషల్ మీడియాలో మాట్లాడిన వారు ఎలాంటి ఆధారాలూ ఇవ్వలేదు. పోలీసుల దర్యాప్తుపై నమ్మకం ఉందని ప్రవీణ్ కుటుంబ సభ్యులు చెప్పారు. సోషల్ మీడియాలో చెప్పినవన్నీ నిరాధార ఆరోపణలే. ప్రవీణ్ దారిలో ఆరుసార్లు యూపీఐ పేమెంట్లు చేశారు. ఆయన శరీరంలో మద్యం ఆనవాళ్లున్నాయని ఎఫ్ఎస్ఎల్ నివేదిక చెప్పిందని ఐజి వివరించారు.

## వైభవంగా ఒంటిమిట్ట కోదండరాముని రథోత్సవం

**తిరుపతి, ఏప్రిల్12(నినాదం న్యూస్):** ఒంటిమిట్ట శ్రీకోదండ రామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండ రాములవారు రథాన్ని అధిష్టించి గ్రామవీధుల్లో విహరించారు. భజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఇంజినీరింగ్ అధికారులు, భక్తులు పాల్గొన్నారు. కాగా నిన్న రాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సీతారాముల కల్యాణం తరువాత గజవాహనంపై సీతారాములు భక్తులకు దర్శనమిచ్చారు. సీతారాములు మాత్రమే కలిసి విహరించే ఈ వాహనానికి ఎంతో విశిష్టత ఉంది. వాహన సేవలో టీటీడీ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



## డిస్కంలకు నిధుల విడుదలకు ప్రభుత్వం ఆమోదం

**అమరావతి, ఏప్రిల్12(నినాదం న్యూస్):** డిస్కంలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది .. డిస్కంలకు టారిఫ్ సబ్సిడీ నిధులు విడుదల చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. డిస్కంలకు టారిఫ్ సబ్సిడీ విడుదలకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకుంది. మూడు ప్రాంతాల్లోని విద్యుత్ పంపిణీ సంస్థలకు రూ.4,470 కోట్లు విడుదల ద్వారా వినియోగదారులకు బదలాయిస్తున్న టారిఫ్ సబ్సిడీ భరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి సర్కార్ నిర్ణయం తీసుకుంది.. 2025-26 ఏడాది తొలి త్రైమాసికానికి నిధులు విడుదలకు పాలనా అనుమతి మంజూరు చేసింది.. ప్రజలపై టారిఫ్ ల భారం పడకుండా సబ్సిడీ మొత్తం బదలాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.. డిస్కంల ఖాతాల్లో మొత్తం జమ చేయాలని పవర్ కోఆర్డినేషన్ కమిటీ-కి ఆదేశాలు వెళ్లాయి.. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు..

## రాజమండ్రి జైలుకు మాజీ ఎంపి గోరంట్ల మాధవ్

**అమరావతి, ఏప్రిల్12(నినాదం న్యూస్):** మాజీ ఎంపీ, వైసీపీ నేత గోరంట్ల మాధవ్‌ను పోలీసులు రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ఉదయం 5 గంటల 20 నిమిషాల సమయంలో మాధవ్‌తో పాటు మరో ఐదుగురిని 14 రోజుల రిమాండ్ నిమిత్తం రాజమండ్రి జైలు అధికారులకు అప్పగించారు. పోలీసుల అదుపులో ఉన్న నిందితుడిపై దాడి చేయడంతో పాటు విధి నిర్వహణలో ఉన్న పోలీసులను అడ్డుకున్న కేసులో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు గుంటూరు కోర్టు రిమాండ్ విధించింది. గోరంట్ల మాధవ్‌ను మొదట నెల్లూరు జైలుకు రిమాండ్ కోసం పంపాలని న్యాయమూర్తి ఆదేశించినప్పటికీ.. అక్కడ ఇబ్బందులు ఉన్నాయని పోలీసులు కోర్టుకు తెలిపారు. దీంతో న్యాయమూర్తి ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా పోలీసులు సంతకాలు చేసిన అనంతరం రాజమండ్రి జైలుకు తీసుకువచ్చారు.

## సిట్టింగ్ జడ్జితో పిఆర్‌సి వేయాలి

**అమరావతి, ఏప్రిల్12 (నినాదం న్యూస్):** గత వైకాపా ప్రభుత్వం ఉద్యోగులను వేధించిందని ఏపీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.ఆర్. సూర్యనారాయణ అన్నారు. ఈ మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉద్యోగులకు రూ. 25 వేల కోట్ల బకాయిలు అందాల్సి ఉందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 6,200 కోట్లు చెల్లించిందని చెప్పారు. ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. విశ్రాంత ఐఏఎస్‌తో కూడిన పీఆర్సీ వద్దు. సిట్టింగ్ జడ్జి లేదా ముగ్గురు సభ్యులతో పీఆర్సీ సంఘం వేయాలన్నారు.

## టిటిడి గోశాలపై దుష్ప్రచారం

• మాజీ ఛైర్మన్ భూమనపై మండిపడ్డ మంత్రి ఆనం



**కడప, ఏప్రిల్12(నినాదం న్యూస్):** టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్వీ గోశాలలో గోవులు మృతిచెందాయంటూ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఫైర్ అయ్యారు.. కడపలో మీడియాతో మాట్లాడిన ఆయన.. తిరుమలలో అన్ని పూజా కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయి... ఆగమ శాస్త్రము ప్రకారం అన్ని పూజా కార్యక్రమాలు చేపడుతున్నాం.. గోశాలలో కొన్ని ఆవులు చనిపోయాయని చేస్తున్న ప్రచారం గోబెల్స్ ప్రచారం మాత్రమేనని స్పష్టం చేశారు.. గోవుల విలువ తెలియని వ్యక్తులు ఈ ప్రచారం చేస్తున్నారన్న ఆయన.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోవును తల్లిగా భావిస్తారు... తల్లి లాంటి గోవుల పరిస్థితిని సీఎం, డిప్యూటీ సీఎం ప్రతిరోజు పరిశీలిస్తున్నారు.. టీటీడీ గోశాలలో 230 మంది పరిచారకులు పనిచేస్తున్నారు... గోశాలలో అన్ని వసతులు ఉన్నాయని తెలిపారు. గోవులు వయసు పైబడి, అనారోగ్యంతో చనిపోయే ఘటనలను భూతద్దంలో చూపిస్తున్నారన్నారు మంత్రి ఆనం.. టీటీడీని, ప్రభుత్వాన్ని విమర్శించడమే వారు పనిగా పెట్టు-కున్నారని.. ఇది వారి అజ్ఞానానికే నిదర్శనం.. తల్లి గురించి మాట్లాడుతున్నారు మీరు.. మీకు మీ నాయకుడికి తల్లి గురించి తెలుసా? ఈ కొడుకుకు నేను ఎందుకు తల్లిగా ఉన్నానని బాధపడిన పరిస్థితి ఉంది కదా? అని ప్రశ్నించారు. అమ్మ అన్న పదానికి అర్థం తెలియని వ్యక్తి మీ నాయకుడు... టీటీడీలో ఎంత అవినీతిని మూట కట్టకున్నారో మీకు తెలుసా...? అని నిలదీశారు.. సనాతన ధర్మం గురించి, హిందూ ధర్మం గురించి నీ కుటు-ంబంలో నువ్వు అమలు చేస్తున్నావా..? అంటూ భూమన కరుణాకర్ రెడ్డిపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విరుచుకు పడ్డారు.

## నిడదవోలులో వైసిపికి షాక్

• జనసేన వశమైన మున్సిపాలిటీ




**కాకినాడ, ఏప్రిల్12(నినాదం న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మున్సిపాలిటీ జనసేన కైవసం చేసుకుంది. మున్సిపాలిటీలో 28 మంది కౌన్సిలర్లు ఉండగా.. ఇందులో 27 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. ఒక తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ ఉండేవారు. అయితే, జనసేన పార్టీకి ఒక్క కౌన్సిలర్ కూడా లేకపోయినా మున్సిపాలిటీ జనసేన పార్టీ ఖాతాలోకి చేరింది. గత నెల 20వ తేదీన వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు 17 మంది సంతకాలతో ఛైర్మన్ ఆదినారాయణపై కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం నోటీ-సు ఇచ్చారు. అయితే, ఆ నోటీ-సు ఇచ్చినవారిలో ముగ్గురు కౌన్సిలర్లు జనసేన పార్టీలో చేరడంతో అవిశ్వాస తీర్మానానికి ఇచ్చిన నోటీ-సును జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తిరస్కరించారు. దీంతో నిడదవోలు మున్సిపాలిటీ జనసేన వశమైంది.. జనసేన పార్టీలో చేరిన 14 మంది కౌన్సిలర్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి కందుల దుర్గేష్.. పార్టీ సిద్ధాంతాలు, డిప్యూటీ- సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆశయలకు ఆకర్షితులై.. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ తో కలిపి 14 మంది కౌన్సిలర్లు పార్టీలో చేరారని తెలిపారు. వీరందరి సహకారంతో నిడదవోలు పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు మంత్రి కందుల దుర్గేష్. అయితే, నిడదవోలు కూడా జనసేన ఖాతాలోకి వెళ్లిపోవడంతో.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలినట్టు అయ్యింది..

## టిటిడి గోశాలపై దుష్ప్రచారం తగదు

• భూమన వ్యాఖ్యలకు మంత్రినారాయణ ఖండన



**అమరావతి, ఏప్రిల్12 (నినాదం న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని ఎస్వీ గోశాలలో ఆవుల మరణాలపై వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రాజకీయలబ్ధి కోసం ఇలాంటి ఆరోపణలు నీచమని అన్నారు. తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారం చేయడం ద్వారా మత విద్వేషాలను రెచ్చగొట్టి అలజడి సృష్టించేందుకు కుట్ర చేస్తున్నారని ఆక్షేపించారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేస్తూ టిటిడి ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. తితిదే గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను చూసుకుంటున్నారని చెప్పారు. గోవుల బాగోగులను తితిదే పట్టించుకోవడం లేదని తప్పుడు ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. గత ప్రభుత్వ హయాంతో పోల్చుకుంటే ఇప్పుడు గోశాలలో అధునాతన సదుపాయాలు కల్పించినట్లు నారాయణ తెలిపారు. వాటికి సకాలంలో దాణా తదితరాలు అందుతున్నాయని, వైద్యులు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. కారీ భూమన తమ హయాంలో ఏమైనా జరిగివుంటే ఇప్పుడు చెబుతున్నారేమో అని మంత్రి అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**• ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## హనుమాన్ జయంతి వేడుకలు



**మహేశ్వరం, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** హనుమాన్ శోభాయ యాత్రను విజయవంతం చేసిన విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దళ్ కార్యకర్తలకు మరియు హిందూ బంధువులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటే కార్ మధుమోహన్ హనుమాన్ విజయోత్సవ యాత్రలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంటెస్ట్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ మరియు తుక్కుగూడ మున్సిపాలిటీ పుర ప్రముఖులు మహేశ్వరం నియోజకవర్గం నాయకులు హిందూ బంధువులు యువకులు పెద్ద సంఖ్యలో హనుమాన్ శోభాయాత్రలో పాల్గొనడం జరిగింది తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిరాల నుండి తుక్కుగూడ ఇమామ్ గూడా మహేశ్వరం వరకు శోభయాత్ర సాగింది.


## సన్నబియ్యం పంపిణీ పేద కుటుంబాలకు వరం

**• శాసనసభ్యులు కాలే యాదయ్య**



**చేవెళ్ల ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** సన్నబియ్యం పంపిణీ పేద కుటుంబాలకు వరమని స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకంలో భాగంగా, చేవెళ్ళ నియోజకవర్గం చేవెళ్ళ మునిపాలిటీ కేంద్రంలో కందడ మాణిక్యం ఇంటిలో వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొని భోజనం చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు "కాలే యాదయ్య" మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపడంతోపాటు వారి కళ్ళల్లో వెలుగు నింపాలన్న సంకల్పంతోనే ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి అంకురార్పణ చుట్టిందన్నారు. కందాడ మాణిక్యం గారి కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యం తో వండిన భోజనాన్ని భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు ఆగి రెడ్డి సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ వైస్ చైర్మన్ బేగరి రాములు, మాజీ ఉప సర్పంచ్ గంగి యాదయ్య గుండాల రాములు ప్రజా,ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మూల విరాట్ రూపంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం



**అల్వాల్, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్)**
ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలోని మూలవిరాట్ స్వామివారిని శనివారం మబ్బుల్లో పౌర్ణమి చంద్రుని వెలుగు వలే ప్రకాశిస్తూ భక్తులను అనుగ్రహిస్తున్నారు. ఇప్పటివరకు పౌర్ణమి చంద్రుడిని రాత్రిపూట మాత్రమే చూశాము. మొదటిసారిగా పట్టపగలు మబ్బుల్లో చంద్రుని ఆనంద్ బాగ్ ఆలయంలోని మూలవిరాట్ స్వామివారిని చూస్తున్నాము. ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు ఇలాంటి అలంకరణ, ఆలోచన తీరును వర్ణించడం మా వల్ల కావడంలేదని భక్తులు కొనియాడారు. శనివారం హనుమాన్ విజయోత్సవం కలిసి రావడంతో ఆలయం మొత్తం భక్తులతో పోటెత్తింది. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ వారు తగు ఏర్పాట్లు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**మహేశ్వరం ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** కల్వకుర్తి పట్టణం కైలాసగుట్ట హనుమాన్ దేవాలయం హనుమాన్ నగర్ లోని హనుమాన్ దేవాలయాలలో ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమాలకు హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిసిఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా... భక్తులందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారి తీర్ధప్రసాదాలు స్వీకరించి,స్వామి ఆశీస్సులతో అందరు సుఖసంతోషాలతో ఉండాలని,తనను పూజా కార్యక్రమాలకు ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ యద్మ సత్యం ఆలయ కమిటీ చైర్మన్ చింతల వెంకట్ రెడ్డి,గౌరవ అధ్యక్షుడు డాక్టర్ దామోదర్ రెడ్డి, కార్యదర్శి శ్రీశైలం (మాజీ మున్సిపల్ చైర్మన్),సభ్యులు తలసాని జనార్దన్ రెడ్డి, పురం శేఖర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,సైదులు యాదవ్,మల్లేష్ యాదవ్,చందు ముదిరాజ్,బృంగి వివేకానంద,బొట్టు రాజు,భగత్ సింగ్,రామచందర్ సింగ్, వెంకటయ్య, గణేష్,మహేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న కేపీ విశాల్ గౌడ్





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా వాడవాడలా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన శ్రీరాముని పట్టాభిషేకం ఉత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట, వెంకటరామిరెడ్డి నగర్, గాంధీనగర్, చింతల్, అంబేద్కర్ నగర్ పలు బస్తీలలో,కాలనీలో నిర్వహించిన శ్రీ హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమాలకు యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కె.పి. విశాల్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, శోభయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ, శ్రీ సీతారామ చంద్రుని, శ్రీ ఆంజనేయస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలిగించాలని వేడుకున్నానన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీ హనుమాన్ శోభాయాత్ర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు నందనం దివాకర్, యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ. నాయకులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో మజ్జిగ పంపిణీ చేసిన కార్పొరేటర్






**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్‌లో హనుమాన్ జయంతి సందర్భంగా మజ్జిగలు పంపిణీ, హిందు వాహిని, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రషీద్ బేగ్, నవాబ్ బాయ్, సాయి నేత, శ్రీనివాస రెడ్డి, పాపాని కృష్ణ, మురళీకృష్ణ, ఎర్ర శ్రీను, శ్రీనివాస్, చందు, పులి రాజు, నరేష్ గౌడ్, ఆనంద్, భరత్ కుమార్, రవి, సాయి రెడ్డి, నవీన్, జగదీష్ గుప్తా, అనిల్, మధు, రాజు, ప్రశాంత్, మంజు నాథ్, సిద్ధిరాములు, సాయి, ప్రవీణ్, రాజు, సురేష్, శ్రీకాంత్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల సంపదను దోచుకోడానికే వక్ఫ్‌బోర్డ్ చట్టం

**• సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్**




**జవహర్‌నగర్, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** ముస్లింల సంపదను దోచుకోవడానికే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వక్స్ బోర్డ్ చట్టాన్ని తీసుకు వచ్చిందని దీనిని వెంటనే రద్దు చేయాలని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో వక్స్ బోర్డ్ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తోటపల్లి శంకర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకే అనుకూలంగా పనిచేస్తుందని, గరీబోళ్లను పట్టించుకున్న పాపాన పోలేదని, పేదల ప్రభుత్వం అని చెప్పకుంటున్న కేంద్ర ప్రభుత్వం గరీబోళ్లకు చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి ,రాములు గౌడ్ ,స్వరూప ,జయమ్మ ,ఎల్లయ్య, గంగారం, మాధవి, లలిత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లో మాజీ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆగం పాండు శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. హనుమాన్ జయంతి శోభాయాత్ర సందర్భంగా బాచుపల్లి పోలీసు అధికారులు సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించారు. హనుమాన్ జయంతి వేడుకలు శోభాయాత్రను చూచుటకు స్థానిక ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఉత్సవాలు చూసి తరించి వెళ్లారు. దైవ కార్యక్రమాలు నిర్వహించుటలో ఆగం పాండు ముదిరాజ్ చూపించే ప్రత్యేక శ్రద్ధ ఆదర్శప్రాయమని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆగం పాండు ముదిరాజ్ మాట్లాడుతూ రామభక్త హనుమాన్ ఆశీస్సులతో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల ప్రజలు సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లేలా చూడాలని అందుకు కావలసిన ఆశిస్తులను స్వామి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



**చేవెళ్ల, ఏప్రిల్ 12(నినాదం న్యూస్):** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల కేంద్రంలో వీరహనుమాన్ విజయోస్సవ వేడుకలో పాల్గొన్న చేవెళ్ల బీజేపీ నాయకులు. చేవెళ్ల మండల అధ్యక్షుడు అత్తేల్లి అనంతరెడ్డి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు నాగరాజు మృతి

**• టీడబ్ల్యూజేఎఫ్ సంతాపం**




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** సీనియర్ జర్నలిస్టు వై. నాగరాజు తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందారు. ఆయన వయసు 60 సంవత్సరాలు. నాగరాజుకు భార్య,ఒక కూతురు. 1990 దశకంలో ఆంధ్రజ్యోతిలో కూకట్ పల్లి ఏరియా రిపోర్టర్ గా చేరిన నాగరాజు పాతికేళ్ళుగా వివిధ పత్రికల్లో రిపోర్టర్ గా పనిచేశారు. ప్రస్తుతం సొంత వార పత్రికను నడుపుతున్నారు. నిజాం పేటలో నివాసం ఉంటున్న నాగరాజు ఎల్ ఎల్ బీ కూడా పూర్తి చేశారు.

**"టీడబ్ల్యూజేఎఫ్ సంతాపం"**

జర్నలిస్టు నాగరాజు మృతి పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నాగరాజు మృతికి ఆయన సంతాపం తెలియజేస్తూ అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తాను శనివారం ఉదయం నాగరాజు చికిత్స పొందుతున్న కూకట్ పల్లిలోని రాందేవ్ ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించానని, తనతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, గోవింద రావు, పద్మారావు తదితరులు కూడా పరామర్శిం చారు. ఇంతలోనే సాయంత్రం ఆయన మృతి వార్త వినాల్సి వచ్చిందని మామిడి సోమయ్య పేర్కొన్నారు. 1990 దశకంలో నాతో పాటు ఆంధ్రజ్యోతిలో లోకల్ రిపోర్టర్ గా పనిచేసిన నాగరాజును ఆసుపత్రిలో పరామర్శించినప్పుడు కళ్ళు తెరిచి చూసి మాట్లాడలేని పరిస్థితిలో ఉండి కంట తడి పెట్టుకున్నాడని తెలిపారు.

## గాజులరామారంలో ఆంజనేయ స్వామిని దర్శించుకున్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పండితుల వేదమంత్రాల మధ్య స్వామి వారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈ రోజు హనుమాన్ జయంతి సందర్భంగా గాజులరామారంలో శ్రీ భక్త ఆంజనేయ స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు, అనుగ్రహం, స్వామి వారి చల్లని దీవెనలు నియోజవర్గ ప్రజలందరికీ ఎల్లవేళలా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో సారా నాగేంద్ర వర్మ, యాంసాగర్, గోమారం లక్ష్మ రెడ్డి, రామకృష్ణ, యశ్వంత్ రెడ్డి, సుజిత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రవికిరణ్, సాయి కిరణ్ రెడ్డి, హేమంత్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన తిప్పారపు సంపత్



**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మండలంలోని నాగారం గ్రామానికి చెందిన సముద్రాల శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ చైర్మన్ తిప్పారపు సంపత్ శనివారం రోజున వృత్తిని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసి వారి కుటుంబానికి తను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం యువజన కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు చల్లూరి రాహుల్ వెంకటేశ్వర పల్లి మాజీ సర్పంచ్ బోయిని రాజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాసాడి కిషన్ రావు నాగారం వావిలాల కాంగ్రెస్ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర కుమార్ వానరాశి జాన్ నాగారం ఉపసర్పంచి ప్రదీప్ యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

## వీర హనుమాన్ ర్యాలీకి పటిష్ట బందోబస్తు
### -కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్, ఏప్రిల్ 13(నినాదం న్యూస్) :**
హనుమాన్ జయంతి సంద ర్భంగా శనివారంనాడు కరీంన గర్ నగరంలో నిర్వహించు వీర హనుమాన్ విజయయాత్ర కొరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీ విధుల్లో పాల్గొంటున్న అధికారులకు ఆయ న బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 450 మంది పోలీసు అధికారులు ఈ బందొబస్తు విధుల్లో పాల్గొంటున్నరన్నారు. సున్నితమైన ప్రాంతాల్లో స్టాటిక్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, రూఫ్ టాప్, మొబైల్ పెట్రోలింగ్ పార్టీలు ఇలా పలు రకాల విధులు కేటాయించామన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన అన్ని చోట్ల దారి మళ్లింపు చర్యలు చేపట్టామని తెలిపారు. వీర హనుమాన్ విజయాత్ర ర్యాలీ కి పోలీస్ శాఖ తరపున అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టామని కరీంనగర్ పోలీసు కమీషనర్ తెలిపారు.

## ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు



**చింతపల్లి, ఏప్రిల్ 12 ( నినాదం న్యూస్) :**
మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీ హనుమాన్ జయంతి వేడుక లను ప్రజలకు ఘనంగా జరుపు కున్నారు. మండల కేంద్రంలో భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ప్రాతః కాల సమయంలో స్వామివారికి అభిషేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేళలో స్వామివారి ఊరేగింపు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. యువకులు నృత్యాలు చేస్తూ బాణాసంచా కాల్చి ఎంతో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ మండల అధ్యక్షుడు సోమరాజు ప్రదీప్ కుమార్, బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, జిల్లా రైతు మోర్చా కార్యదర్శి కుంభం శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ మాజీ అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, యన్నం శేఖర్,గజ్జ అభినవ్, లింగంపల్లి చంద్రప్రకాష్, టిఆర్ఎస్ నాయకులు వందనపు ఆంజనేయులు, ఉప్పల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోవిందు రవి, అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు ఎర్ర వెంకటయ్య, డాక్టర్ శ్రీనివాసరావు, బొల్సాని సత్యనారాయణ, ఆగిరి రవి, ఆగిరి నరేందర్, బచ్చు సురేష్, కంచుకట్ల సాయి, కుకుడపు సదానందం, నీల కోటేష్, వాస,భిక్షం ,వంగాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం



**కోదాడ,ఏప్రిల్ 12(నినాదం న్యూస్):**
కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఉయ్యాల నరసయ్యను, ఈసీ మెంబర్ కానంగుల మురళి ని శనివారం కోదాడ పట్టణంలోని వేద శ్రీ ఫర్నిచర్ షోరూం వద్ద సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా అంజన్ గౌడ్ మాట్లాడుతూ... వామపక్ష భావజాలం ఉన్న వ్యక్తి అంచలంచెలుగా ఎదుగుతూ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గా ఎన్నిక కావడం నిజంగా అభినందనీయమన్నారు. నరసయ్య సారథ్యంలో కక్ష దారులు త్వరితగతిన న్యాయం జరిగేలా కేసులను వాదించాలని కోరారు. ఈ సి మెంబర్ మురళి సైతం భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానిక ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేదశ్రీ వెంకటేశ్వరరావు, మరికంటి లక్ష్మణ్, తంగేళ్ల లక్ష్మణ్, మల్లం రమేష్, లాయర్ బెల్లంకొండ గోవర్ధన్, మల్లేష్ ,బద్రి గౌడ్, సంపేట నరేష్, వీరబాబు, గోపాలకృష్ణ బండి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలి:
## జిల్లా మైనారిటీ నాయకులు అబ్బాస్ అలీ



**సూర్యాపేట ప్రతినిధి ఏప్రిల్ 12 ,(నినాదం న్యూస్):**
వక్ఫ్ బిల్లు పై కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలని జిల్లా మైనారిటీ నాయకులు నూతనకల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్బాస్ అలీ అన్నారు. శనివారం నూతనకల్ మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డ్ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టడం సరైనది కాదని ముస్లిం మైనారిటీ ప్రయోజనాలను పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. భారతదేశం లౌకిక దేశమని ఇతర మతాలను సైతం గౌరవించేలా బిల్లులను ప్రతి పాదించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ వర్గాలకు సమాన ప్రాధాన్యత ఇస్తుందని ముస్లిం మైనారిటీ వర్గాలకు అన్యాయం జరిగితే కాంగ్రెస్ పార్టీ తరపున పోరాడుతామని హెచ్చరించారు.

## ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి



**కోదాడ,ఏప్రిల్ 12(నినాదం న్యూస్):**
అనంతగిరి మండల వ్యాప్తంగా పిఎసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం వేగవంతంగా కాటా వేయాలని మండలంలోని పలువురు రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం వాతావరణం లో మార్పులు చోటు చేసుకుంటూ నేపథ్యంలో ఆందోళన చెందాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు గోదాంలో లు కేటాయించింది కానీ గోదాముల వద్ద త్వరితగతన ధాన్యం దిగుమతి చేయడం లేదని, సెలవు దినాలు ఉన్నాయని చెప్పి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. దిగుమతి చేసేటప్పుడు కూడా బస్తాకు 4 నుండి 5 రూపాయలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. తక్షణమే అధికారులు స్పందించి కొనుగోలను వేగవంతం చేసి గోదాముల వద్ద త్వరితగతిన ధాన్యం దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు

# జార్జి రెడ్డి వర్ధంతి సభను విజయవంతం చేయండి




**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు సంస్థాపకుడు, ఉస్మానియా కామ్రేడ్ జార్జిరెడ్డి వర్ధంతి సభలను జయప్రదం చేయాలని కోరుతూ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలికల వసతి గృహంలో విద్యార్థినీలతో కలిసి జార్జి రెడ్డి కి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పిడిఎస్యు ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో మతోన్మాద గుండాల దాడిలో అమరత్వం చెందిన కామ్రేడ్ జార్జి రెడ్డి 53వ వర్ధంతి సభలను జయప్రదం చేయాలన్నారు. కామ్రేడ్ జార్జి రెడ్డి సమాజంలో అందరికీ విద్య వైద్యం ఉపాధి రావాలని సమ సమాజం కావాలని కలలుగన్నారన్నారు. అందులో భాగంగానే ఉస్మానియా యూనివర్సిటీలో పేద విద్యార్థుల తరపున పోరాటం చేశారన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఏదో బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ పేరిట పోరాడారన్నారు. ఈవ్ టీజింగ్ ర్యాగింగ్, అమ్మాయిల పై జరుగుతున్న లైంగిక వేధింపులు, యూనివర్సిటీలో అవినీతి వ్యతిరేకంగా పేద విద్యార్థుల తరపున గొంతు ఎత్తారన్నారు. అతి కొద్ది కాలంలోనే యూనివర్సిటీ విద్యార్థుల మన్నలను పొందిందన్నారు. క్యాంపస్ లో జరిగిన విద్యార్థి సంఘ ఎన్నికల్లో జార్జ్ స్థాపించిన పిడిఎస్ గెలవడాన్ని జీర్ణించుకోలేని ఏబీవీపీ ఆర్ఎస్ఎస్ మతోన్మాద గుండాలు తనను భౌతికంగా హతమార్చాలని కుట్ర చేసి ఏప్రిల్ 14,1972న ఎన్నికల ప్రచారానికి వెళ్లి వస్తున్న జార్జిరెడ్డిపై కత్తులతో దాడి చేసి హతమార్చారన్నారు. జార్జిరెడ్డిని హతమార్చితే తిరుగులేదని కలలు కన్న మతోన్మాద గుండాల కలలు ఆవిరయ్యాయని, జార్జిరెడ్డి అమరత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు నేటికీ దేశవ్యాప్తంగా బిజెపి ఆర్ఎస్ఎస్ మతోన్మాద బావజాలనికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నార న్నారు. జార్జిరెడ్డి స్థాపించిన పిడిఎస్ ఆ తర్వాత కాలంలో పిడిఎస్యు గా దేశవ్యాప్తంగా ఆవిర్భవించి విద్యా కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ కాషాయకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుందన్నారు. జార్జి రెడ్డిని భౌతికంగా హతమార్చిన మతోన్మాద శక్తులు నేడు కేంద్రంలో పరిపాలన కొనసాగిస్తున్నాయని దేశంలో ఉన్న ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మతోన్మాద దాడులను ప్రోత్సహిస్తూ దేశ సహజ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతుందన్నారు. అందులో భాగంగానే అనేక చట్టాలను మారుస్తూ ఫాసిస్ట్ చర్యలకు తెగబడుతుందన్నారు. నూతన జాతీయ విద్యా విధానం, యూజీసీ నిబంధనల మార్పు తో ఉన్నత విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతుంది అన్నారు. జార్జి రెడ్డి స్ఫూర్తితో ఈ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కెంసారపు రవితేజ,జిల్లా నాయకులు కొయ్యడ బాబు, ఎండీ అస్లాం, శ్రీజ, అనుష, స్వప్న, రవళి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి



**కోదాడ/మునగాల ఏప్రిల్ 12, (నినాదం న్యూస్):**
గ్రామీణ ప్రాంతంలోని పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు, శనివారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన 15వ ఆర్థిక సంఘం నిధులు ఒక కోటి 56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ఆమె ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జనాభా పెరుగుదలకు అనుగుణంగా వ్యాపిస్తున్న వివిధ రకాల వ్యాధుల నిర్మూలించేందుకు వైద్య సదుపాయాలు అందించేందుకు అనుగుణంగా ఈ నూతన భవనాన్ని నిర్మాణం చేయడం జరిగిందని ఆమె తెలిపారు, ప్రతి ఒక్కరూ విధిగా వైద్యశాల నందు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించుకుని తమ యొక్క వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు, వైద్యశాల నందు కావలసిన మౌలిక వసతులు ఏర్పాటుకు చేస్తానని, ప్రస్తుత పరిస్థితుల్లో క్యాన్సర్ ప్రమాదకారిగా తయారైందని ప్రతి ఒక్కరు క్యాన్సర్ ప్రాథమిక నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని, ముఖ్యంగా మహిళల్లో గర్భకోశ క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలనిఆమె సూచించారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఉత్తంకుమార్ రెడ్డిల సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని, జాతీయ రహదారి వెంటఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న ఈ వైద్యశాల నందు భవిష్యత్తులో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ట్రమా కేర్ సెంటర్ ఏర్పాటుకు సైతం కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం, ఆర్డీవో సూర్యానారాయణ, తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, డాక్టర్లు రవీందర్, పుష్పలత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఎలక నరేందర్ రెడ్డి, బిందు, ఉప్పుల జానకి రెడ్డి రజిత, వేనేపల్లి వీరబాబు, కే సామెల్, కాసర్ల శ్రీను కల్పన, గంధం సైదులు, మునగాలపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ మరియు వైద్యశాల సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## బంజారా సమాజ ప్రగతికి ఐక్యంగా పని చేయాలి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
బంజార సమాజ ప్రగతికి అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ పిలుపునిచ్చారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారా సమాజ అభివృద్ధి, సౌభ్రాతృత్వం, సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బంజారా యువతకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడంతో పాటు నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా ఆర్థికంగా సామాజికంగా ఎదగడం సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయంగా వెనుకబడి ఉన్న బంజారా సమాజానికి రాష్ట్ర కేంద్ర స్థాయిలో మరింత ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా సమాజ గళాన్ని బలంగా వినిపించవచ్చని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. బంజారా సమాజ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బంజారా సమాజంలోని నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అంతర్గత విభేదాలను తగ్గించి, బంజారా సంఘాన్ని ఐక్యంగా ఉంచేందుకు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో విస్లావత్ దేవన్, పోరిక సమ్మయ్య, కేతవత్ వినయ్ కుమార్, అజ్మీర జంపన్న, గుగులోత్ సంతోష్, భూక్య సురేష్, బానోత్ కిషన్, అజ్మీర రఘురామ్, అజ్మీర రాజు నాయక్, సభవత్ నాగరాజు, సభవత్ శంకర్, గుగులోత్ హేమానాయక్, నంగావత్ భాస్కర్, నంద రాజు, సరేందర్, నంగావత్ రాజేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ పై జీవో విడుదల చేసి అమలు చేయాలి

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్) :** బీసీ రిజర్వేషన్లు 42 శాతం రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించినందున వెంటనే జీవో విడుదల చేసి అమలు చేయాలని బీసీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ డిమాండ్ చేశారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆయన నివాస గృహంలో బి సి ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధిగా అక్కల నాగరాజు గౌడ్ ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీసీ కుల గణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం బీసీలకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను కేవలం జెండాలు మోసే కార్యకర్తలుగా వాడుకుంటూ బానిసలుగా వినియోగించుకుం టున్నారని, బీసీలకు సరైన నాయకత్వ స్థాయిని అందించడం లేదన్నారు. బీసీలకు ప్రాధాన్యత కల్పించి నాయకత్వ స్థాయిని అందించి ప్రోత్సహించి గౌరవించాలని, అప్పుడే అన్ని రాజకీయ పార్టీలు సజీవంగా ఉంటాయని, లేదంటే చరిత్ర గర్భంలో కలిసిపోతాయని హెచ్చరించారు. అనంతరం అక్కల నాగ రాజు గౌడ్ మాట్లాడుతూ బీసీఎఫ్ ను బలోపేతం చేస్తానని, రాష్ట్ర అధ్యక్షుడి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. బి సి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లాడి భగవంతు గౌడు, రాష్ట్ర కార్యదర్శి కే. వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ పాల్గొన్నారు.

## కాళికాంబ గుడికి ఎమ్మెల్యే రూ.3 లక్షల 50 వేలు విరాళం



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్)** వనపర్తి పట్టణంలోని పాత బజార్ 4వ వార్డులో శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమలేశ్వర స్వామి గుడి విగ్రహ ప్రతిష్టకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రూ.3 లక్షల 50 వేలు విరాళంగా అందజేశారు. గుడి విగ్ర ప్రతిష్టకు అడిగిన వెంటనే సొంత డబ్బులతో పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం కాంగ్రెస్ నాయకుల ద్వారా విరాళాన్ని అందజేశారు. వనపర్తి నియోజకవర్గంలో ఎంతో మంది నాయకులు, ప్రజా ప్రతినిధులు ప్రజాపాలన చేసిన వారు ఉన్నారని, కానీ ఇలాంటి నాయకుడిని ఇప్పటివరకు చూడలేదని, ఎమ్మెల్యే మేఘారెడ్డి దాతృత్వ గుణానికి నిదర్శనమని ప్రజలంటున్నా రని కాంగ్రెస్ నేతలు చెప్పారు.

## నేషనల్ హైవే భూ సేకరణ వేగంగా పూర్తి చేయాలి




**వరంగల్ బ్యూరో(నినాదం న్యూస్):** జిల్లాలో జాతీయ రహదారి 163 భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లో జిల్లాలోని సంగెం, పర్వతగిరి, గీసుగొండ, నెక్కొండ మండలాల్లోని గ్రామాల్లో 38.20 కిలో మీటర్ల మేర గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం హెచ్ ఏ ఐ. దివ్య, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణిలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పర్యవేక్షకులు శ్రీకాంత్ జాతీయ రహదారుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీర హనుమాన్ శోభాయాత్ర




**సూర్యాపేట ప్రతినిధి ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**
ఆంజనేయ స్వామి సీతమ్మ జాడ తెలుసుకొని విజయవం తంగా శ్రీ రాముని సన్నిధికి చేర్చిన రోజును పురస్కరించు కొని శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ రోడ్ లోని శ్రీభక్తాంజనేయ స్వామి దేవాలయం నుండి విశ్వహిందు పరిషత్ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున సూర్యాపేట పట్టణం లో పెద్ద ఎత్తున జై శ్రీ రామ్ అంటూ భక్తి శ్రద్ధలతో పుర వీధుల గుండా శోభా యాత్ర నిర్వహించారు.శ్రీ భక్తాజ0నేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభ మైన శోభాయాత్ర శ్రీ రామ్ నగర్ లోని శ్రీ విజయాంజనేయ స్వామి ఆలయం వరకు శోభా యాత్ర నిర్వహించారు. అంతకు ముందు ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక వాహనం పై ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిట్టెమ్మ మృతి బాధాకరం
### -పార్టీ కోసం ఆమె చేసిన సేవలు మరువలేనివి
### -కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ/నడిగూడెం, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసి, ఎనలేని సేవలు అందించిన నాయకురాలు వేపూరి చిట్టమ్మని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. కోదాడ మార్కెట్ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అత్త మాజీ వార్డు మెంబర్ చిట్టెమ్మ శనివారం మృతి చెందడంతో ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి, కాంగ్రెస్ జెండా కప్పి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. చిట్టెమ్మ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెల్గేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవేటి రామారావు, నడిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకట్ రెడ్డి, మాజీ ఏంపిటిసి గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ పెసిడెంట్ గుండు శ్రీను, కోదాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లా నర్సిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోషణ లోపం నుంచి విముక్తి కావాలి
### -ఏఎన్ఎంల సూపర్వైజర్ సత్యమ్మ విజ్ఞప్తి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్)** గర్భవతులు, బాలింతలు, బాలికలు సెనగలు, అలచందలు, గుడ్లు, పల్లీలు, బెల్లం, కూరగాయలు, ఆకుకూరలు, పాలు, గుడ్లు తీసుకొని పోషణ లోపం నుంచి విముక్తి కావాలని ఏఎన్ఎం ల సూపర్వైజర్ సత్యమ్మ విజ్ఞప్తి చేశారు. శనివారం వనపర్తి పట్టణంలోని భగత్ సింగ్ నగర్ అంగన్వాడి కేంద్రంలో జాతీయ పోషణ మాసం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పోషణ లోపం నుంచి విముక్తి చేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు. గర్భిణీలు, పిల్లలు, బాలికలు మహిళలకు ఆకుకూరలతో భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంల సూపర్వైజర్ సత్యమ్మ మాట్లాడుతూ పోషణ లోపం నుంచి విముక్తి పొంది ఆరోగ్యవంతులను చేసేందుకు సమిష్టి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఈశ్వరమ్మ, ఏఎన్ఎం చంద్రమ్మ, ఆశా వర్కర్ శ్రీదేవి, ఆయా అలివేల తదితరులు పాల్గొన్నారు

# క్రీడాకారులు మున్ముందు మంచి ఆట తీరును ప్రదర్శించాలి

## పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ఆటలో మంచి ప్రతిభను కనబరిచిన జట్టే గెలుపు పొందుతుందని ఓడిన వారు నిరాశ నిస్పృహలకు లోను కాకుండా మున్ముందు మంచి ఆట తీరును ప్రదర్శించి గెలుపే ధ్యేయంగా బరిలోకి దిగాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. శనివారం చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో ఫస్ట్ ఫెడరేషన్ కప్ ఛాంపియన్స్ త్రీ సైడ్ వాలీబాల్ కప్ 2025 మొట్ట మొదటిసారిగా ఘనంగా ప్రారంభమైంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, జమ్మూకాశ్మీర్, దయ్యూ అండ్ డామన్, గుజరాత్, పంజాబ్, కర్నాటక, హర్యానా, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన మహిళల, పురుషుల జట్లు ఈ ఫెడరేషన్ కప్ లో పాల్గొంటున్నాయి. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ వాలీబాల్ టోర్నమెంట్ ను త్రీ సైడ్ జనరల్ సెక్రటరీ మారుతి హజారే, చైర్మన్ జీవన్ కిరణ్ జాలాది, ఎల్. రత్నకుమార్, రఘునాథ్ రెడ్డి, హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ నిమ్మల ఫౌండేషన్ చైర్మన్ నిమ్మల ధ్రాతినాథ్ గౌడ్, రఘునందన్ రెడ్డిలతో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఫస్ట్ ఫెడరేషన్ కప్ ఛాంపియన్స్ త్రీ సైడ్ వాలీబాల్ కప్ 2025 మొదటి సారిగా మన ప్రాంతంలో నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. 11 రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని, క్రీడాకారులకు తగిన సదుపాయాలు ఉన్నాయని, అన్ని క్రీడలకు, క్రీడాకారులకు ప్రభుత్వం ఎప్పుడూ ప్రోత్సహిస్తుందని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గచ్చిబౌలి, పీజేఆర్ లాంటి స్టేడియాలు అందుబాటులో ఉన్నాయని, రానున్న కాలంలో మరిన్ని సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సర్వ సాధారణమని, ఓటమి గెలుపుకు నాంది అన్నది మర్చిపోవద్దని, గెలిచేందుకు ప్రయత్నించాలని క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, రవీందర్ రెడ్డి, సత్య రెడ్డి, సందీప్ రెడ్డి, నరేందర్ బల్లా, ఎల్లమయ్య, రాహుల్, ఆయా రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ పోస్టర్ ఆవిష్కరణ



**మహదేవపూర్ ఏప్రిల్ 12, ( నినాదం న్యూస్):** ఈనెల 25 26 27 తేదీలలో ఖమ్మం జిల్లాలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభల పోస్టర్ను ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజు శనివారం మహదేవపూర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియింబర్స్మెంట్ విడుదల చేయాలని విద్యారంగ సమస్యలపై నిరంతరం ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భగవంతుడు బందీ అయ్యేది భక్తి పాశానికే

### రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** భగవంతుడు బందీ అయ్యేది భక్తి పాశానికే.. అందుకే నవవిధ భక్తిమార్గాల ద్వారా దైవాన్ని చేరుకునే ప్రయత్నం చేస్తుంటారని, ఈ భక్తి విధానాల్లో దాస్యభక్తికి నిలువెత్తు నిదర్శనం హనుమంతుడని, తనలో అనంతశక్తులు దాగి ఉన్నా.. రామబంటుగా ఒదిగి ఉండటమే దాసాంజనేయుడికి ఇష్టమని రవికుమార్ యాదవ్ అన్నారు. శనివారం లింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి నగర్ గ్రామంలో శ్రీ హనుమాన్ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శోభయాత్ర ప్రారం భించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లా డుతూ శ్రీరాముని పట్ల హను మంతునికి ఉన్న అచంచలమైన భక్తి మనందరికీ ఆదర్శమని అన్నారు. భక్తి ఉంటే ఎంతటి కష్టమైనా సులువుగా దాటగల మని ఆయన జీవితం మనకు నేర్పుతుందన్నారు. ఆయన ధైర్యం, సాహసం అసామాన్యం. ఎలాంటి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా పోరాడే తత్వాన్ని మనం ఆయన నుండి నేర్చుకోవాలని సూచించారు. ఈ హనుమాన్ జయంతి సందర్భంగా హనుమంతుని యొక్క ఈ గొప్ప గుణాలను మన జీవితంలో ఆచరించడానికి ప్రయత్నిద్దామని పిలుపునిచ్చారు. తదనంతరం నియోజకవర్గ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, సీనియర్ నాయకులు చంద్రమోహన్, కిషోర్ ముదిరాజ్, కేశవులు, పుట్ట వినయ్ గౌడ్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమంతుడులేని రామాయణాన్ని అస్సలు ఊహించలేము

## పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** హనుమంతుడికి శ్రీరాముడు అంటే అమితమైన ప్రేమ, శ్రీరాముడు అనగానే హనుమంతుడు గుర్తుకు వస్తాడు. హనుమంతుడులేని రామాయణాన్ని అస్సలు ఊహించలేమని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్కడ శ్రీరాముడు కొలువై ఉంటాడో, ఎక్కడ శ్రీరామ నామం వినిపిస్తుందో.. అక్కడ హనుమంతుడు ఉంటాడని అన్నారు. ఆయనను మించిన భక్తుడు లేడంటూ శ్రీ రామచంద్రుడు ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న భాగ్యశాలి హనుమంతుడు అని పేర్కొన్నారు. అదేవిధంగా రామాయణానికి ఓ నిండుదనాన్ని తీసుకు వచ్చాడని, సుగ్రీవుడిలో కదలిక తీసుకు వచ్చి అతని సైన్యాన్ని ముందుకు నడిపించడంలోనూ, లంకలో ఉన్న సీతమ్మవారి ఆచూకీ తెలుసుకోవడంలోను,వారధి నిర్మించడంలోను, యుద్ధరంగాన లక్ష్మణుడు మూర్చ పోయినప్పుడు 'సంజీవిని' పర్వతాన్ని పెకిలించి తీసుకు రావడంలోను హనుమంతుడు కీలకమైన పాత్రను పోషించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్తర్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బోయిన మహేష్ యాదవ్, రఘునాథ్, లక్ష్మణ్ గౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల వికాసం కోసం జీవితాన్ని అంకితం చేసిన న్యాయపతి రాఘవరావు

## రేడియో అన్నయ్య జయంతి



న్యాయపతి రాఘవరావు పేరు నేటి తరానికి తెలియక పోవచ్చు. అయితే రేడియో ప్రధాన మనో రంజన సాధనంగా ఉన్న పాతకాలపు రోజుల్లో రేడియో అన్నయ్యగా ఆయన సుపరిచితులు. పిల్లలే సర్వస్వంగా ఎంచి, పిల్లల కోసం అయన ఒక్కరే కాక, సహధర్మచారిణి అయిన కామేశ్వరితో కలిసి ఎన్నో పిల్లల కార్యక్రమాలను నిర్వహించారు. బాలికల శ్రేయస్సు, సాంస్కృతిక వికాసానికి తన జీవితాన్ని అంకితం చేసిన విద్యావేత్త, కళా కోవిదుడు, రచయిత. నాటి రేడియో శ్రోతల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించు కున్నారు.

న్యాయపతి రాఘవరావు (ఏప్రిల్ 13, 1905 – ఫిబ్రవరి 24, 1984) రేడియో అన్నయ్యగా ప్రసిద్ధుడు, ఆంధ్ర బాలానంద సంఘం సంస్థాపకుడు, బాలసాహిత్యవేత్త, బాలబాలికల శ్రేయస్సు, సాంస్కృతిక వికాసానికి తన జీవితాన్ని అంకితం చేసిన విద్యావేత్త, కళాకోవిదుడు, రచయిత. పిల్లల కోసం ఎవరూ, ఏ సంస్థా , ఏ ప్రభుత్వమూ చేయనంత కృషి సలిపారు రాఘవ రావు. 1905వ సంవత్సరం ఏప్రిల్ 13 న ఒరిస్సాలోని బరంపురం లో అయన జన్మించారు. తండ్రి న్యాయపతి రామానుజస్వామి ప్రముఖ న్యాయవాది. పాఠశాల చదువు అనంతరం విజయనగరం లోని మహారాజ కళాశాల లో డిగ్రీ పూర్తి చేసారు. 1934 లో కామేశ్వరితో పెళ్ళయింది. "రేడియో అక్కయ్య"గా పేరుగాంచిన న్యాయపతి కామేశ్వరి ఆమే. రాఘవరావుకు బాల్యం నుంచి పిల్లలంటే ప్రాణం. వారికి కథలు చెప్పటమన్నా, నటించి చూపటమన్నా మహా ఇష్టం. పాఠశాలలో వకృత్వ పోటీల్లో కథలు చెప్పే పోటీల్లో ప్రథమ బహుమతులన్నీ ఆయనకే సొంతం, సొత్తు అయ్యేవి.డిగ్రీ అయ్యాక, మద్రాసు లో "ది హిందూ" పత్రికలో విలేఖరిగా జీవితం ప్రారంభించి, పది సంవత్సరాల తరువాత, దానికి రాజీనామా చేసి , ఆకాశవాణి లో కాంట్రాక్టు పద్ధతిపై చేరాడు. ఆ రోజుల్లో బి.బి.సి లోని పిల్ల కార్యక్రమాల తరహాలో మన దేశంలో కూడ రేడియో చిన్న పిల్లల కొరకు రేడియో ప్రసారలను చేపట్టాలని అప్పటి ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఒక నిర్ణయం తీసుకుంది. మద్రాసు రేడియోలో పిల్లల కార్య క్రమాలను దుర్గాబాయి దేశముఖ్ నిర్వహించే వారు. 1933 లో రాఘవ రావు, కామేశ్వరి జంటకు ఆ అవకాశం వరించింది. అక్కడ చేరిన తరువాత చిన్నపిల్లల కార్యక్రమాలను ప్రతి వారం నిర్వహించే పద్ధతిని ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తూ క్రమంగా రాఘవరావు "రేడియో అన్నయ్య" గా పేరొందారు. ప్రతి ఆదివారం "ఆటవిడుపు" అనే కార్యక్రమం ప్రారంభించి, తెలుగు బాల బాలికలను... రారండోయ్ రారండోయ్........ పిల్లల్లారా రారండోయ్ అంటూ పిలుపు నిచ్చారు. ఆయనకు చేదోడు వాదోడుగా ఆయన శ్రీమతి న్యాయపతి కామేశ్వరి అండగా నిలిచి ఆ కార్యక్రమాలను విజయవంతం చేసి "రేడియో అక్కయ్య" గా పేరొందారు. రేడియోలో పనిని వారు ఉద్యోగంగా కాకుండా ఒక ఉద్యమంగా భావించారు.ఆటవిడుపు కార్యక్రమానికి శ్రోతల సంఖ్య విపరీతంగా పెరిగి పోయింది. దాంతోపాటే ఆ కార్యక్రమంలో పాల్గొనే పిల్లల సంఖ్యకూడా ఎక్కువ కావటంతో పదీ సంవత్సరాల లోపు పిల్లలకు శనివారం బాలానందం అనీ, పది సంవత్సరాలు పైబడిన వారికి ఇతర కార్యక్రమం పెట్టి బాలబాలికల సృజనాత్మక శక్తిని పెంపొందించే ప్రయత్నంలో రేడియో అన్నయ్య ఎంతో కృషి చేశారు. వారిని ఒడిలో కూర్చో పెట్టుకుని లాలించి, ముద్దాడి, ముద్దు ముద్దు పాటలు పాడిస్తూ, వారి పాట కనుగుణంగా నోటితో రకరకాల ధ్వనులను చేస్తూ మధ్య మధ్యలో అగ్గిపెట్టితో చిత్రవిచిత్ర ధ్వనులు చేస్తూ ఆ కార్యక్రమం వింటున్న వారికి గిలిగింతలు పెట్టే వారు. వాస్తవానికి ఆ కార్యక్రమం కోసం పిల్లలకన్నా పెద్దలే ఆతృతగా వేచి చూసేవారన్నది వాస్తవం.రేడియో అన్నయ్య సృష్టించిన పాత్రల్లో "మొద్దబ్బాయి, పొట్టిబావ, చిట్టిమరదలు, దొడ్డమ్మ" శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆయన "బూరెల మూకుడు, కొంటె కిష్టయ్య, పిల్లలకే స్వరాజ్యం వస్తే, చీమ కథ, ఏనుగొచ్చిందేనుగు, బడి గంట, మడతకుర్చీ, రామూ సోమూ, పిల్లల దొంగ" ఇంకా అనేక హాస్య నాటికలు, గమ్మత్తు నాటికలు, చిట్టి నాటికలు దాదాపు పన్నెండు వందలకు పైగా రచించి వాటిని పిల్లలతో వేయించారు. దాదాపు పది చలన చిత్రాలలో కూడా పిల్లలచే వేషం వేయించారు. అనేక గ్రామఫోను రికార్డులు ఇచ్చి పిల్లల బంగారు భవిష్యత్తుకు ఎవరూ, ఏ సంస్థా , ఏ ప్రభుత్వమూ చేయనంత కృషి సలిపారు. 1940లో మద్రాసులో ఆంధ్ర బాలానంద సంఘం స్థాపించారు.రేడియో కార్యక్రమాల అనంతరం అన్నయ్య చేపట్టిన మరో బృహత్కార్యం బాలల కోసం "బాల" పత్రికను ప్రచురించడం. అంతవరకూ పిల్లల కంటూ ఒక పత్రిక లేదు. "బాలకేసరి" అనే పత్రిక కొంతకాలం వచ్చినా అది వెంటనే ఆగిపోయింది. రేడియో అన్నయ్య పిల్లల పత్రిక అవసరం గుర్తించి 1945లో బాల పత్రిక స్థాపించి బాల సాహిత్యంలో అనేక ప్రయోగాలు చేశారు. అది అపారమైన ప్రభావాన్ని చూపింది.రేడియో అన్నయ్య స్థాపించిన "ఆంధ్ర బాలానంద సంఘం" విజయభేరి మ్రోగించింది. 1956లో హైదరాబాదు లో బ్రాంచి కూడా వెలిసింది. అనంతరం ఈ విజయం గ్రహించి బాలబాలికల పత్రికల సంఘాల అవశ్యకతను గుర్తించి అనేక బాలానంద సంఘాలు ఏర్పడ్డాయి. బాలబాలికల ప్రగతికై పాటుబడిన న్యాయపతి రాఘవరావుకు సంతానంలేదు. రేడియో అన్నయ్య , అక్కయ్యల కున్న లక్షల ఆస్తిని ఆంధ్ర బాలబాలికలకే ధారాదత్తం చేసిన త్యాగ ధనులు. బాలబాలికల ఆటపాటలకు, వారిలో నిక్షిప్తమై ఉన్న సహజమైన కళాకౌశలానికి ప్రోత్సాహం అందించే వేదిక కోసం ప్రభుత్వంచే బాలల అకాడమీ స్థాపింప చేసి, ఆయన ఆశయాన్ని సాకారం రేడియో అన్నయ్య ధన్యులు.బాలానందం రేడియో అన్నయ్య 1984 ఫిబ్రవరి 24న పరమపదించారు. రేడియో అన్నయ్య శత జయంతి సందర్భంగా తపాలా శాఖా ఒక ప్రత్యేక కవరు విడుదల చేసింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

**పిల్లలారా రారండోయ్... బాల బాలికలు రారండోయ్... బాలల ప్రోగ్రాం విన్న రారండోయ్... అంటూ ప్రారంభమై, పాటతో మొదలై... 'పోదామా ఇక పోదామా ఇళ్లకు... మన ఇళ్లకు...అనే ముగింపుతో వినిపించే రేడియోలో ప్రసారమయ్యే బాలానందం కార్యక్రమం కోసం పిల్లలే కాదు...పెద్దలు సైతం ఉత్సాహం తో ఎదిరి చూసిన పాత జ్ఞాపకాలు అయిదు పదుల వయసు దాటిన వారికి చేటుగి పోనివి. రేడియో అన్నయ్యగా న్యాయ పతి రాఘవరావు, రేడియో అక్కయ్యగా ఆయన సతీమణి కామేశ్వరి కలిసి ఆకాశవాణి ద్వారా నిర్వహించిన పిల్లల కార్యక్రమాలు మరిచి పోలేనివి.**

# ప్రజల మనిషి శ్రీపాద రావు


దుద్దిళ్ళ శ్రీపాదరావు (మార్చి 2, 1935 – ఏప్రిల్ 13, 1999) సీనియర్ కాంగ్రెస్ శాసనసభ్యులు, శాసనసభ స్పీకరుగా పని చేశారు.
1935 సంవత్సరమలో మార్చి 2 న కాటారం మండల ధన్వాడ గ్రామానికి చెందిన మౌళి పటేల్ రాధా కిష్టయ్య, కమలా బాయి దంపతులకు జన్మించారు. అమ్మమ్మ వారు నివాసముండే నాగపూర్ లో పుట్టిన అయన ప్రాథమిక విద్య ధన్వాడ గ్రామంలో చేసి, ఎస్ ఎస్ సి వరకు మంథనిలోని బావ సువర్ణ చంటయ్య ఇంట్లో ఉండి పూర్తిచేశారు. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్ లో చేసిన తరువాత ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతి ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం కొన్ని రోజులు చేశారు. ఆ తరువాత నాగపూర్ లో న్యాయవాదిగా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో ఎల్. ఎల్. బి. పూర్తి చేసి ప్రాక్టీసు పెట్టారు. తండ్రి మరణాంతరం స్వంత ఊరికి వచ్చిన శ్రీపాద వ్యవసాయమే వృత్తిగా చేసుకొని, గ్రామంలోనే ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామం నుండి సర్పంచ్ గా పోటీ చేయాలని ప్రజలు ఒత్తిడి చేశారు. నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద రాజకీయాల్లోకి అడుగిడాలని స్నేహితులు, హితులు ప్రోత్సాహించారు. ఆ దిశగా అడుగులు వేస్తూ పోటీ చేసి మొదటిసారి సర్పంచ్ గా ఎన్నుకో బడ్డారు. వరుసగా మరో మారు ఆయనకే ప్రజలు మద్దతు పలకడంతో రెండవ సారి ఎన్నికయ్యారు. మహాదేవపూర్ సమితి అధ్యక్షునిగా ఎన్నికైన తరువాత ఎల్ ఎం బి ఛైర్మన్ పదవికి మంథని నుండి గెలిచారు. ఆయన రాజకీయ ఎదుగుదలకు ఎల్ ఎం బి బ్యాంకు ఛైర్మన్ ఎన్నిక ఎంతో సహకరించింది. దీంతో పూర్తిగా నియోజకవర్గానికే ఆయన సుపరిచితమైనారు. పదవివస్తే ముఖం చాటు చేసుకునే నాయకులకు భిన్నంగా అయన ప్రజల మధ్యనే ఉంటూ, వారి కష్ట, నష్టాలలో పాలు పంచుకొని ప్రజానాయకునిగా ఎదిగారు.
1984 ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఏమ్మెల్లెగా పోటి చేసే అవకాశం లభించింది. అప్పుడే పురుడు పోసుకున్న తెలుగు దేశం పార్టీ ప్రభావం, ఎన్టిఆర్ ప్రభంజనం ముందు శ్రీపాదరావు విజయం సాధించ గలుగుతారా? అనే అంశం పై స్వ, విపక్షాలలో చర్చ జరిగింది. తెలుగుదేశం, సంజయ్ విచార మంచ్ మధ్య ఎన్నికల ఒప్పందం కారణంగా మంథని శాసనసభ నియోజక వర్గం నుండి పోటిగా సంజయ్ విచార మంచ్ నుండి చంద్రుపట్ల రాజి రెడ్డి పోటీ పడ్డారు. వీరిద్దరి మధ్య గట్టి పోటీ నెలకొనగా చివరకు శ్రీపాదరావు విజయం సాధించారు. కరీంనగర్ జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ తరపున మంథని ప్రాంత ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయనకు పి. సి.సి. సభ్యునిగా స్థానం కల్పించారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు శాసన సభ్యులుగా ఎన్నికైన ఆయనకు శాసనసభ స్పీకర్ గా అన్ని పార్టీల మద్దతుతో పదవి అలంకరించారు ఆ పదవికి వన్నె తెచ్చారని ఎంతో మంది ప్రముఖుల, రాజకీయ విశ్లేషకుల ప్రశంశలు పొందారు. ఒకవైపు స్పీకర్ పదవి బాధ్యతతో నిర్వహిస్తునే మరోవైపు తన స్వంత నియోజకవర్గ ప్రజలను మాత్రం మరిచిపోకుండా, మరింత దగ్గరయ్యారు. విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా, అభివృద్ధిపై దృష్టి సారిస్తూ ముందుకు కదిలారు. ఒక సామాన్య కుటుంబం నుండి ఎదిగిన రాజకీయ నాయకుడు కావడంతో ప్రజల కష్ట, సుఖాలు తెలిసిన మహా మేధావి కనుక ప్రభుత్వ విధి – విధానాలపై అసెంబ్లీలో చురుకైన పాత్ర పోషించి, ఆ పదవికే వన్నె తెచ్చారని ఎంతో రాజకీయ విశ్లేషకులు కితాబిచ్చారు.



1994 ఎన్నికల ముందు నక్సల్స్, పోలీసుల మధ్య జరిగిన ప్రత్యక్ష పోరు తీవ్రంగా ప్రభావం చూపింది. తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల్లో ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికల్లో శ్రీపాదరావు పరాజయం పాలయ్యారు. అయిన ఓటమి పాలయిన ప్రజలకు మాత్రం దూరం కాలేదు. వారి మధ్య లోనే ఉంటూ వారికి తన శక్తి మేరకు సేవ చేస్తూనే ఉంటూ వచ్చారు. తన ఓటమికి విమర్శ కూడా చేయకుండా హుందాగా వ్యవహరించి, తన ప్రజాభిమాన్ని మరింత చూరగొన్నారు. ప్రజల మధ్య ఉంటూ వారి బాగాగులను ఎల్లవేళలా యోచించే ఆయనను మృత్యువు నక్సల్స్ రూపంలో కబళించింది. 1999 ఏప్రిల్ 13న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంతటా విషాద ఛాయలు అలుము కున్నాయి. మంథని ప్రాంతమంత శోక సాగరంలో మునిగి పోయింది. మహాదేవపూర్ మండలం అన్నారం కు తన అనుచర వర్గంతో వెళ్లి వస్తున్న క్రమంలో మార్గమధ్య లోని అడవుల్లో శ్రీపాదరావు వాహనాన్ని నక్సల్స్ ఆపివేసి, ఆయనతో మాట్లాడాలని చెప్పి లోపలి తీసుకెళ్ళి తుపాకి తూటాలతో విగత జీవున్ని చేశారనే వార్త తెలవగానే ప్రజలలో నక్సల్స్ పై ఆక్రోశం ఒక్కసారిగా ఉప్పెనల బయటికి వచ్చింది. ప్రజా నాడి అయిన శ్రీపాదరావును హత మార్చిన విషయం తెల్సుకున్న ప్రజలు నక్సల్స్ ను ఎవరిపైన మీ యుద్ధం ప్రజల పైననా? ప్రజా హృదయం పైననా?" అంటూ
ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఎన్నడు అపకారాన్ని తలపెట్టని నాయకున్ని నిష్కారణంగా హత మార్చిన నక్సల్స్ పై విమర్శలు వెల్లు వెత్తాయి. రాజకీయంగా అనిశ్చిత పరిస్థితి నెలకొంది. ప్రజల కోసం తుపాకులు పతి పోరు బాట పట్టినట్లు చెప్పుకొనే నక్సల్స్ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడం ప్రతి ఒక్కరు ప్రత్యక్షంగా విమర్శించారు. అప్పటి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు సైతం హుటా హుటిన మార్చురీలో ఉన్న మృత దేహాన్ని చూసేందుకు తరలి వచ్చారు. నక్సల్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, వేల మందికి పైగా కన్నీటి పర్యంతమై శ్రీపాదరావు అంత్య క్రియల్లో పాల్గొన్నారు. అనంతరం పీపుల్స్ వార్ అగ్రనాయకత్వం, కేంద్ర కమిటీ సభ్యుడు సంతోష్, శ్రీపాదరావును హతమార్చడం నక్సల్స్ యొక్క చారిత్రాత్మక తప్పిదం అని పేర్కొన్నాడు . ఒక ప్రజా నాయకున్ని అన్యాయంగా చంపామంటూ తప్పు ను ఒప్పుకునారు.

## మాజీ సర్పంచ్ మృతి, నివాళులు అర్పించిన నాయకులు





**భీమదేవరపల్లి ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రాంనగర్, గ్రామపంచాయితీ పరిధిలో మంగళపల్లి లో శనివారం మాజీ సర్పంచ్ పార్నంది వెంకటయ్య మృతి చెందిన ఘటన అందరిని కలచివేసింది. రాంనగర్ నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటుకు కృషిచేసి,ఉప సర్పంచ్గా, సర్పంచ్ గా, సేవలందించిన తొలితరం దళిత నాయకుడు, శనివారం ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం బావి దగ్గరకు వెళ్లగా గుండెపోటు వచ్చింది. అక్కడనుండి హాస్పిటలకు తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు. మృదుస్వభావిగా తనదైన ఒరవడితో అందరిని మెప్పించే మనస్తత్వం ఉన్న తొలితరం దళిత నాయకుడు మరణించిన పట్ల పలువురు నాయకులు ప్రజాసంఘాల నాయకులు మాజీ సర్పంచ్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, గోనెల సంపత్, దళిత నాయకులు ద్యాగల సారయ్య, రేణిగుంట్ల బిక్షపతి, కొమురయ్య, సయ్యద్ భాష తదితరులు పాల్గొన్నారు.


## రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ రాజ్యసభ సభ్యులు



**ఎల్కతుర్తి/భీమదేవరపల్లి ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ, ఏర్పాట్లను పరిశీలించిన మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ కాంతారావు,ఏప్రిల్ 27న హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి- చింతల పల్లిలో ఈ సభ జరగనున్నది. ఈ సభ ఏర్పాట్లను మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వి లక్ష్మీకాంతారావు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు సభా ప్రాంగణాన్ని, వాహన పార్కింగ్, ప్రజలు కూర్చునే ఏర్పాట్లు, టెంట్, ధ్వనివ్యవస్థ తదితర అంశాలను సమీక్షించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రానికి దిశానిర్దేశం చేసే మహాసభగా ఇది నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## డ్యూటీ కని చెప్పి ...

### పిఎస్‌లో ఫిర్యాదు చేసిన తల్లి.



**జవహర్ నగర్ ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** డ్యూటీ కని చెప్పిఇంటి నుండి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది .ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివాజీ నగర్ కు చెందిన దంపతులు సురేష్ మంజులదేవి తమ ముగ్గురు పిల్లలతో బాలాజీ నగర్ లోని శివాజీ నగర్ లో నివసిస్తున్నారు. పెద్ద కుమారుడు కార్తీక్ (22) ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు. కార్తీక్ ఈనెల 11వ తేదీన డ్యూటీకి వెళ్తున్నానని చెప్పి తిరిగి ఈరోజు కూడా ఇంటికి రాలేదు. కార్తీక్ తల్లి మంజులాదేవి ఆఫీస్కు ఫోన్ చేయ గా ఆఫీస్ వాళు డ్యూటీ నుండి వెళ్లిపోయారని సమాధానం ఇచ్చారు. ఈ మేరకు తల్లి కార్తీక్ కొరకు చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు తల్లి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వస్త్ర దుకాణాలలో చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్
### విలువైన 14 చీరలను అపహరణ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** దొంగలు ఎక్కడ పడితే అక్కడ చేతివాటం చూపిస్తూనే ఉన్నారు. పబ్లిక్, ప్రైవేట్ ప్రాంతాలు అని వారికి సంబంధం లేదు. అదును దొరికితే చాలు సైలెంట్గా వారి పనిని వారు చేసుకుని దర్జాగా వెళ్తున్నారు. అందినకాడికి దోచుకొని వెళ్తున్నారు. తాజాగా వస్త్ర దుకాణాలలో దృష్టి మరల్చి చోరీలకు పాల్పడుతున్న ఓ అంతర్రాష్ట్ర ముఠాను మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసిపి శ్రీనివాస్ కుమార్ వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లాకు చెందిన కనుమూరి వెంకటేశ్వరరావు, కట్ట యశోద, కంప రమణ, దేవరకొండ సుభాషిణి, సదుపాటి తిరుపతమ్మ, సదుపాటి వెంకటేశ్వరమ్మ, ఉసురుగంటి వెంకటేశ్వర్లు ఓ ముఠాగా ఏర్పడి వస్త్ర దుకాణాలను లక్ష్యంగా చేసుకొని వాటిల్లో దృష్టి మరల్చి చోరీలకు పాల్పడుతున్నారు. ఈ ఏడుగురు గ్రూపులుగా విడిపోయి వస్త్ర దుకాణంలోకి ప్రవేశించి అక్కడ ఉన్న సిబ్బందితో మాటామంతి కలుపుతూ వారిని దృష్టి మరల్చి విలువైన పట్టు చీరలను అపహరించి షాపు నుండి ఏమీ కొనకుండా వెళ్లిపోయేవారు. ఈ విధంగా మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీలోని ఓ వస్త్ర దుకాణంలోకి ప్రవేశించి దృష్టి మరల్చి 14 విలువైన చీరలను అపహరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేసి శనివారం రిమాండ్ కు తరలించారు. వారి నుండి రెండు లక్షల రూపాయల విలువైన 13 చీరలను స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి తెలిపారు. ఈ ముఠా కేవలం హైదరాబాద్ తెలంగాణలోనే కాకుండా ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలలో సైతం చోరీలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సమావేశంలో ప్రేమ్ కుమార్, చంద్ర బోస్, పూల్య నాయక్, పూర్ణచందర్, సాయి కృష్ణ, మియాపూర్ క్రైమ్ టీమ్డి, ఐ రమేష్ నాయుడు,సి ఐ క్రాంతి కుమార్, ఏసిపి శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాల వికాస ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు



**జమ్మికుంట, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలోని కృష్ణ కాలనీలో శనివారం రోజున గుల్లి రమ-రాములు, మారేపల్లి లక్ష్మీ - దేవేందర్ల సౌజన్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల అజయ్ గౌడ్, 27వ వార్డు అధ్యక్షుడు దొడ్డే నవీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైస మహేందర్లు మాట్లాడుతూ బాలవికాస ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమంలో భాగంగా బాటసారుల యొక్క దాహార్తి తీర్చేందుకు బాలవికాస సంస్థ మహిళలు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు.ఇలాంటి సేవాభావాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకొని ఈ వేసవిలో పట్టణంలో వాడవాడకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్ కే సుమలత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణలో జెండా ఎగరవేయడం ఖాయం

### -ప్రపంచంలోనే అతిపెద్ద అత్యధిక సభ్యత్వాలు ఉన్న పార్టీ బిజెపి

### -బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి

**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా గావ్ చలో బస్తి చలో అభియాన్ కార్యక్రమం లో భాగంగా ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామం లో బూత్ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాస్, బండి సాంబరాజు ఆధ్వర్యంలో గావ్ చలో బస్తి చలో కార్యక్రమం నిర్వహించారు, బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బూత్ కమిటీ సమావేశం నిర్వహించి బిజెపి జెండాలతో కార్యకర్తలతో కలిసి ఊరేగింపు నిర్వహించారు. కుల పెద్ద మనుషుల ఇళ్లను సందర్శించి సమావేశం నిర్వహించారు. అంగన్వాడి సందర్శన హనుమాన్ దేవాలయం లో స్వచ్చత కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ గత 44 సంవత్సరాలుగా బిజెపిని నిలువరించాలని, అడ్డుకోవాలని చూసినా అనేక రాజకీయ పార్టీలు కనుమరుగయ్యాయని తెలిపారు. బిజెపిని నిలువరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం పగటి కలలు కంటుందన్నారు. అత్యధిక కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీగా బిజెపికి ప్రపంచంలోనే రికార్డు ఉందన్నారు. ప్రజలకు బిజెపి పట్ల ఉన్న విశ్వాసంతోనే దేశంలోని 16 రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు , ఇంకో 6 భాగస్వామ్య ప్రభుత్వాలు (ఎన్డీఏ)లో కొనసాగుతున్నాయన్నారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని, అందుకే స్థానిక సంస్థలకు కూడా ఎన్నికలు నిర్వహించడానికి భయపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ ఆవిర్భావ వారోత్సవాల మండల కన్వీనర్ మట్ట పవన్ రెడ్డి, కనగర్తి ఇంచార్జి ఉప్పు దుర్గయ్య,ఉప్పుల శ్రీనివాస్, బండి సాంబరాజు, బండి రాజు, మట్ట అరవింద్ రెడ్డి, బండి ఐలయ్య, బుర్ర మల్లయ్య,కంచం సుధాకర్, రామంచ సంపత్, మట్ట ప్రణీత్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గురుకులాల్లో సీటు సాధించిన విద్యార్థులు 20లోపు అడ్మిషన్ అవ్వండి

### -టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్

**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ జనరల్ ఉమ్మడి గురుకులాల నాలుగో తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించి వాటి ఫలితాల ఇటీవల ఆన్ లైన్ ద్వారా విడుదల చేయడం జరిగింది.అట్టి పరీక్షలు సీటు సాధించిన విద్యార్థులు ఈనెల 20 వరకు గడువు ఉన్నందున సీటు సాధించిన విద్యార్థిని విద్యార్థులు సకాలంలో కేటాయించిన గురుకులాల్లో అడ్మిషన్ పొందాలని టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ కోరారు.సీటు సాధించిన విద్యార్థినీ విద్యార్థులు కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, నాలుగో తరగతి వరకు చదివిన పాఠశాల నుండి ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ (టి సి) ,ఆధార్ కార్డు తదితర ఒరిజినల్ సర్టిఫికెట్స్ అన్ని తీసుకువెళ్లి అడ్మిషన్ పొందాలని పిలుపునిచ్చారు. ఆయా గురుకులాలలో సీటు పొందిన విద్యార్థుల విద్యార్థులు సకాలంలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కాని ఎడల సీటును రద్దు చేయబడుతుందని అట్టి సువర్ణ అవకాశాన్ని సద్వివియోగం చేసుకోవాలని తెలియజేశారు.అడ్మిషన్ పొందిన విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం విశాలమైన వసతులు, నాణ్యమైన విద్య , మెరుగైన ఉచిత వైద్య, రెండు స్కూలు యూనిఫామ్ లు, ఒక పిఈటి డ్రెస్, నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్స్ కాస్మటిక్ చార్జెస్ ఇస్తూ ఒక్కొక్క విద్యార్థినీ విద్యార్థిపై సంవత్సరానికి సుమారు ఒక లక్ష యాభై వేల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలియజేశారు.

## అంతర్జాతీయ స్థాయిలో పారమిత విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**



ఇటీవల ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఫౌండేషన్ (ఐ.ఓ.ఎఫ్) ఢిల్లీ వారు వివిధ సబ్జెక్టులకు నిర్వహించిన ఒలింపియాడ్ పోటీలలో స్థానిక కొత్తపల్లి మండలం పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ ర్యాంకులను సాధించారు. ఇందులో భాగంగా 9వ తరగతికి చెందిన శక్తికిరణ్ శెట్టి, జనరల్ నాలెడ్జ్ సబ్జెక్ట్ లో అంతర్జాతీయ స్థాయిలో 2 వ ర్యాంకు మరియు 9వ తరగతికి చెందిన అర్హాన్ లతీఫ్ , గణితం సబ్జెక్ట్ లో అంతర్జాతీయ స్థాయిలో 3 వ ర్యాంకు సాధించి ఆలిండియా సౌత్ జోన్ టాపర్లు గా నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు. వీరితో పాటు 33 మంది విద్యార్థులు వివిధ సబ్జెక్ట్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో మెరిట్ సర్టిఫికేట్స్ సాధించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ స్థాయి లో పతకాలు సాధించిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన,అనూకర్ రావు, రశ్మిత, రాకేష్, వియియం. ప్రసాద్, వినోద్ రావు, టి.యస్వి.రమణ, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు,రాము, గైడ్ టీచర్స్ గర్శకుర్తి ప్రదీప్, సంధ్యా రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన

### -శ్రీరామ ఆసుపత్రి డాక్టర్ శ్రీకర్

**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**
హుజురాబాద్‌లోని శ్రీరామ హాస్పిటల్ లో శనివారం ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన వచ్చింది. శ్రీరామ హాస్పిటల్ హుజురాబాద్, ఆర్కే హాస్పిటల్ కరీంనగర్, శరత్ మాక్స్ విజన్ హనుమకొండ సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఈ శిబిరంలో భారీ సంఖ్యలో వచ్చిన జనాలకు వివిధ రకాల టెస్టులు నిర్వహించారు. అందులో భాగంగా 58 రకాల ఐదువేల విలువగల టెస్టులను కేవలం 999కి నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ ఆసుపత్రి డాక్టర్ శ్రీకర్, ఆర్కే ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ రాజ్ కుమార్లు మాట్లాడుతూ ప్రజలు రోగాల పట్ల చాలా జాగ్రత్త వహించాలని అన్నారు. ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అలాగే వివిధ రకాల టెస్టులను కేవలం 999 కీ అతి తక్కువ ఖర్చుతో నిర్వహించడం జరిగిందని అన్నారు. మానవ శరీరంలోని ప్రతి అవయవం ముఖ్యమేనని, సమస్య చిన్నదిగా ఉన్నప్పుడే వైద్య పరీక్షలు చేయించుకొని మందులు వాడితే త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని అన్నారు. శ్రీరామ హాస్పిటల్ లో ఇకనుంచి 24 గంటల వైద్య సదుపాయం అందుబాటులో ఉంటుందని, ఎవరికి ఏ రకమైన ఆరోగ్య సమస్య ఉన్న ఆసుపత్రిలో చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.

# జర్నలిస్టుల హక్కులపై పోరాటం చేసేది డబ్ల్యూ జేఐ

- డబ్ల్యూ జేఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్
- ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా జర్నలిస్టులు పనిచేయాలి
- డబ్ల్యూజేఐ అధ్యక్ష కార్యదర్శులు అంబాల ప్రభాకర్, అయిత రాధాకృష్ణ



**జమ్మికుంట, ఏప్రిల్ 12 నినాదం న్యూస్:** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేది వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూ జే ఐ) మాత్రమే అని ఆ సంఘం రాష్ట్ర నాయకులు తాడూరి కరుణాకర్, శివనాధుని ప్రమోద్ కుమార్ అన్నారు. శుక్రవారం జమ్మికుంట లో ఏర్పాటు చేసిన సమావేశంలో జమ్మికుంట మండల నూతన కమిటీని వారు ఎంపిక చేశారు. డబ్ల్యూఐజే జమ్మికుంట మండల అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయులు అంబాల ప్రభాకర్ ,ప్రధాన కార్యదర్శిగా నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్సి ఇంచార్జ్ అయిత రాధాకృష్ణను వారు నియమించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ముందు వరుసలో ఉంటుందని జర్నలిస్టుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తూ వారి సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో ఉన్న జర్నలిస్టుల పరిస్థితి దారుణంగా ఉందని ఒకవైపు యాజమాన్యాల ఒత్తిడి ఉంటే ఎలాంటి ఆదాయం లేకుండా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా పనిచేస్తున్న జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోతుందని వారు అన్నారు. గతంలో ఏ జర్నలిస్టు సంఘం కూడా పూర్తిస్థాయిలో జర్నలిస్టు న్యాయం చేయలేదని రాబోయే రోజుల్లో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత జర్నలిస్టులతో పాటు పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల కూడా



ప్రభుత్వం అందించే అన్ని ప్రయోజనాలలో ప్రతిఫలం వచ్చే విధంగా డబ్ల్యూ జేయు ఉంటుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఘాన్ని నూతన కమిటీ ఆధ్వర్యంలో మరింత బలోపేతం చేసి ముందుకు సాగాలని అందరూ కలిసికట్టుగా పనిచేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని వారు సూచించారు. అనంతరం నూతన కమిటీకి వారు శుభాకాంక్షలు తెలిపారు.

**జర్నలిస్టుల సంక్షేమమే మా లక్ష్యం...**
**జమ్మికుంట మండల అధ్యక్ష కార్యదర్శులు..**
వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జమ్మికుంట మండల అధ్యక్ష కార్యదర్శిగా ఎన్నికైన అంబాల ప్రభాకర్ అయిత రాధాకృష్ణ మాట్లాడుతూ, మాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలుపుతున్నామని వారు అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సంఘం సభ్యులందరినీ ఏకం చేసి సంఘం అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమమే మా లక్ష్యం అని వారికి ఏ సమస్య వచ్చినా అండగా నిలుస్తామని నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలిసేలా వార్త కథనాలు అందించే విధంగా జర్నలిస్టులు పనిచేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి మోరె ప్రశాంత్, జిల్లా అధ్యక్షులు ఎన్. కేదారి, సీనియర్ పాత్రికేయులు పబ్బు శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షులు, మద్దెర్ల,కుమారస్వామి, ఎన్.సతీష్, సహాయ కార్యదర్శులు నేదురు సమ్మయ్య, పసునూటి శ్రీకాంత్,కొంగల కుమార్ యాదవ్, కమిటీ సభ్యులు కె. విజయ్, ఎన్.శంకర్, శ్రీనివాస్, దేవేందర్, రాజు, రవి, సుజాత, తదితరులు ఉన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో భక్తుల కోసం చలివేంద్రం ప్రారంభం

**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**



.. అపర భద్రాద్రిగా పేరుందిన ఇల్లంద కుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం లో నిర్వహించే రథోత్సవాలు,నాగబెల్లి ఉత్సవాల కోసం జమ్మికుంట జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల పదో తరగతి 1983- 84 బ్యాచ్ ఆధ్వర్యంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జెడ్పి మాజీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, దేవాలయ కమిటీ చైర్మన్ ఇంగ్లె రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు జెడ్పి మాజీ చైర్పర్సన్ కనుమల విజయ మాట్లాడుతూ 1983- 84 10వ తరగతి జెడ్పి హెచ్ఎస్ బాలుర పాఠశాల జమ్మికుంట బాల్యమిత్రులు కరోనా సమయం నుంచి సామాజిక సేవలో పాల్గొం టున్నారని గత ఐదు సంవత్సరాలుగా ఇల్లంతకుంట సీతారాముల బ్రహ్మోత్సవాలకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి భక్తులకు సేవలు చేయడం అభినందనీయమన్నారు. దేవాలయ కమిటీ చైర్మన్ రామారావు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు నాలుగు రోజులపాటు భక్తులకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్న బాల్య మిత్రుల సేవా సమితి చేయూ తను అభినందించారు. బాల్య మిత్రుల సేవా సమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం పదవ తరగతి చదువుకున్న మిత్రులమంతా బాల్య మిత్రుల సేవాసమితి ఏర్పాటు చేసుకొని గత ఐదు సంవత్సరాలుగా సామాజిక సేవలో పాల్గొంటున్నామని ఈ క్రమంలో ఇల్లంద కుంట రామాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వేలాది భక్తులకు నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. బాల్య మిత్రుల చేతతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, తమకు మొదటి నుంచి సహకరిస్తున్న జెడ్పి మాజీ చైర్పర్సన్ కు కృతజ్ఞతలు తెలిపారు. నిర్వహిస్తున్న చలివేదిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కే సుధాకర్, ఆలయ కమిటీ డైరెక్టర్లు బాల్య మిత్రుల సేవాసమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు, ప్రధాన కార్యదర్శి మంద వెంక రెడ్డి కోశాధికారి డి. సంపత్, బాల్యమితుల సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**




జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట అంబేద్కర్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ( మోత్కులగూడెం ) 9,10 11 వార్డులలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ మాట్లాడుతూ, హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ ఆదేశాల మేరకు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహిస్తున్నామని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగాన్ని అవమానపరచాడని అంబేద్కర్ ఆశయాలను బిజెపి తూట్లు పొడుస్తుందని వారు ఈ సందర్భంగా అన్నారు. రాబోయే రోజుల్లో రాజ్యాంగాన్ని కాపాడేది కాంగ్రెస్ పార్టీ అని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో భారతదేశం లో సుపరిపాలన అందిస్తుందని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజల తలరాతలు మారుతాయి అని వారు ఈ సందర్భంగా వార్డుల్లో ఉన్న ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ పాదయాత్ర కొనసాగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని సన్న బియ్యంతో పేద మధ్యతరగతి కుటుంబాలు కడుపునిండా అన్నం తింటున్నారని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, మహిళా అధ్యక్షురాలు రేణుక శివకుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్-బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గూడెపు సారంగపాని,జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్. చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజి సర్పంచ్ పొనగంటి మల్లయ్య,మండల యూత్ అధ్యక్షులు బూడిగె శ్రీకాంత్, మాజి కౌన్సెలర్ పొనగంటి రామ్, బిట్ల మోహన్,సాయిని రవి, నాగేందర్, పొనగంటి రవి, ఎగ్గాని శ్రీనివాస్, నరిగె సుమన్, పొనగంటి విస్ణువర్ధన్, తోట స్వప్న,మొలుగురి సతీష్, నాగేంద్ర చారీ, ఉడుగుల మల్లయ్య,ఫిషర్ మెన్ రాష్ట్ర కార్యదర్శి రాకేష్, రాజాకొమురయ్య,పొనగంటి కుమార్,ముద్దామాళ్ళ రవి, దొడ్డె సదానందం, చందుపాషా, మడిపల్లి అశోక్, తిరుపతి శ్రీనివాస్, దేశిని శ్రీనివాస్, పాతకాల అనిల్,,దాదాపు ఈ యాత్రలో వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాలుగొని విజేయవంతం చేసినారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,జమ్మికుంట పట్టణ,మండల,మరియు ,మహిళా కాంగ్రెస్,అనుబంధ సంఘాల కార్యకర్తలు,%చీూఖ×%, యూత్ కాంగ్రెస్ నాయకులు, %ూజ/ూ% సెల్,%దీజ% సెల్, కిసాన్ సెల్ నాయకులు పాలుగొని పాదయాత్ర ను విజయవంతం చేసినారు.

# బిజెపికి ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం

**కరీంనగర్, ఏప్రిల్ 13(నినాదం న్యూస్):**



భారతీయ జనతా పార్టీ నమ్ముకున్న సిద్ధాంతం , 44 ఏళ్ల కఠోర శ్రమ , పోరాటం, త్యాగాల తో నేడు దేశంలోనే తిరుగులేని శక్తిగా పార్టీ అవతరించి , ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ ప్రోగ్రాంలో భాగంగా పార్టీ పిలుపు మేరకు శనివారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ లో గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అలుగునూరు లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో , జెండా గద్దె వద్ద డివిజన్ బిజెపి శ్రేణులు స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి, అలుగునూరు- 2 అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ, ఇటీవల బీజేపీని అడుగుపెట్టనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డి పోటీ చేసిన కామారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఆయన బిజెపి చేతిలో ఓడిపోయారన్నారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న మల్కాజిగిరి పార్లమెంటు స్థానాన్ని, సొంత జిల్లా మహబూబ్ నగర్ లో పార్లమెంటు స్థానాన్ని బీజేపీ గెలుచుకుందని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ స్థానాన్ని కూడా బిజెపి కైవసం చేసుకుందనే విషయాలు మరిచిపోయి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని విమర్శించారు బిజెపి గురించి అడ్డగోలుగా మాట్లాడే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనపట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని , ప్రజలే ఆయనకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, భవిష్యత్తులో తెలంగాణలో ఇక కాంగ్రెస్ ను అడుగు పెట్టనీయవద్దనే ఆలోచనకు ప్రజలు వచ్చారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అలుగునూరు 133 ,134 బూత్ అధ్యక్షులు చిందం అంజి, జంగపల్లి వినయ్, నాయకులు కొత్తూరి శ్రీనివాస్, చిందం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగులను సన్మానించిన కమిషనర్ ఎండి ఆయాజ్

**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**
రాష్ట్రంలోనే 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేసి జమ్మికుంట మున్సిపాలిటీ మొదటి స్థానంలో నిలవడానికి కృషిచేసిన తోటి మున్సిపల్ ఉద్యోగులను జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ ప్రశంసా పత్రాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీలో ఆస్తి పన్ను 100 శాతం వసూలు చేశారని రాష్ట్రస్థాయిలో 139 మున్సిపాలిటీల కంటే ముందంజలో జమ్మికుంట మున్సిపాలిటీ ఉందని కమిషనర్ ఎండి ఆజాద్ అన్నారు. అందుకుగాను ఆయనకు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఇట్టి ప్రశంసా పత్రం నాకు రావడానికి నా తోటి ఉద్యోగస్తులే కారణమని ఈ యొక్క సమావేశంలో ముఖ్యంగా సిద్దూరి సంపత్ రావు,కడెం ఉపేందర్, మొగిలి (గోవిందా) ప్రవీణ్ రెడ్డి ఈ నలుగురు నాలుగు పిల్లర్లు లాగా నిలబడి ప్రతి ఒక్క ఉద్యోగస్తునికి సపోర్ట్ గా నిలబడి ఈ వసూలులో వారి వంతు వారు కృషి చేశారని ప్రశంసించి అందులో భాగంగా సిద్దూరి సంపత్ రావును బెస్ట్ పెర్ఫార్మెన్స్ కింద ప్రశంస పత్రాన్ని అందజేస్తూ శాలువాతో సన్మానించారు. తోటి ఉద్యోగస్తులు అందరికీ అభినందనలు తెలిపారు.

## సాంఘిక శాస్త్ర ఒలంపియాడ్‌లో అల్ఫోర్స్ విద్యార్థులకు బంగారు పతకాలు



**కరీంనగర్, ఏప్రిల్ 12(నినాదం న్యూస్)**
సాంఘీక శాస్త్రం ద్వారా విద్యార్థులకు సామాజిక అవగాహన పెరుగుతుందని ముఖ్యంగా సమాజంలో నిర్వర్తించాల్సిన భాధ్యతల గురించి స్పష్టంగా తెలుస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక, కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థులకు జోనల్ స్థాయిలో నిర్వహించినటువంటి సాంఘీకశాస్త్ర ఒలంపియాడ్లో బంగారు పతకాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రశంసా పత్రాల ప్రధానం సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు సాంఘీకశాస్త్రంలో పట్టు సాధించాలనే పట్టుదల కల్గి ఉండాలని, విషయాలను సమగ్రంగా తెలుసువోడం, సమాజం పట్ల చక్కటి అవగాహన కల్గుతుందని తెలుపుతూ నేడు చాలా మంది అవగాహనలేమితో ఉండడం చాలా విచారకరమని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు అన్ని రకాలుగా అత్యుత్తమ భోదనతో పాటు శిక్షణ ఇప్పిస్తు విషయంలో పట్టు సాదించే విధంగా ప్రణాళికను రూపొందించి చక్కగా అమలుపరుస్తున్నామని చెప్పారు. పోటీ పరీక్షల్లో అయిన ఈ అంశం గురించి ప్రశ్నలు అడుగుతారని ఈ అంశం ద్వారా విజయం పొందుతారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలుపుతూ అంశం యొక్క ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని పాఠశాల స్థాయిలో చక్కటి శిక్షణను ఇస్తున్నామని విజయమే లక్ష్యంగా ముందుకు పయనింపచేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .

## చలో బస్తీ కార్యక్రమంలో బిజెపి నాయకులు

### -పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు



**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**
తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే అని బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కొలకాని రాజు అన్నారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి 16 వార్డ్ లో భారతీయ జనత పార్టీ 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చలో బస్తి అనే కార్యక్రమాన్ని జమ్మికుంట మున్సిపాలిటీ పరిధి 16 వ వార్డ్ లో వార్డ్ బూత్ అధ్యక్షులు పుల్లూరి ప్రశాంత్ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు మాజీ పట్టణ అధ్యక్షులు జీడి మలేష్ లు వార్డు ప్రజలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పథకాలు బీమా పాలసీ వివరాలు, ముద్ర లోన్, విశ్వకర్మ యోజన, ఉజ్వల పథకం ఇలా తదితర ముఖ్యమైన అంశాలను ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. అనంతరం బూత్ అధ్యక్షుని ఇంట్లో తేనీరు సంధ్యాకాల అల్పాహారం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లపు రవి ఎస్సీ మోర్చా అధ్యక్షులు శనిగరపు రవి, ఇటుకల స్వరూప, గర్రెపల్లి నిరూపరాణి, బూరుగుపల్లి రామ్ రాచ పెల్లి ప్రశాంత్ కేశ స్వరూప,, శ్రీవర్తి అఖిల్, బోడికల విజయ్ ,కవ్వంపల్లి రాజేందర్ మరియు వార్డ్ కమిటీ మెంబర్స్ శివసాయి, మహేష్, శ్రీనాథ్, రాజు, అరుణ్, మింటు, అంజి, అఖిల్, నరేందర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## రామనామ స్మరణతో మారుమోగిన కొండగట్టు


**మల్యాల, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**
జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో శనివారం ఆలయ పరిసర ప్రాంతాలు స్వామివారి దీక్షపరు లతో రామనామ స్మరణముతో మార్మోగింది హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి కాలినడకన కొండపైకి చేరుకొని క్యూ లైన్ ద్వారా భక్తులు దేవుడిని దర్శించుకున్నారు సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మధుమేహం ఉన్న వారికి ఈ పువ్వు సంజీవిని

**-ఒక్కటి తింటే షుగర్ మటుమాయం!**




.అరటి పువ్వుల్లో మెగ్నీషియం అధికంగా ఉంటుంది. మెగ్నీషియం సాధారణంగా మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఈ నేపథ్యంలోనే అరటిపువ్వు తీసుకోవడం వలన అందులోని మెగ్నీషియం మానసిక ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మానసిక ప్రశాంతతను పెంచుతుంది.తద్వారా రక్తంలో షుగర్ లెవెల్స్ కంట్రోల్‌లో ఉంటుంది. అరటి పువ్వులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్తం లోపాన్ని తీర్చడంలో సహాయపడుతుంది. ఈ కారణంగా రక్తహీనతతో బాధపడేవారు దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలి.ఇటీవల కాలంలో గుండె సమస్యలు ఎక్కువగా కొవ్వు పదార్థాలను తీసుకోవడం వలనే వస్తుందని వైద్యులు చెబుతున్నారు. అయితే అరటిపువ్వు శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడటంతో పాటు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించగలవు. అరటి పువ్వులోని టానిన్లు, ఫ్లేవనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి, ఆక్సీకరణ నష్టాన్ని తొలగిస్తాయి. తద్వారా గుండె రోగులలో అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.అరటి పువ్వులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్తం లోపాన్ని తీర్చడంలో సహాయపడుతుంది. ఈ కారణంగా రక్తహీనతతో బాధపడేవారు దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలి. యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ ప్రభావం నుండి రక్షించి, సెల్ డ్యామేజ్‌ను తగ్గిస్తాయి. దీని వల్ల మధుమేహం వల్ల కలిగే మానసిక నష్టం లేదా ఇతర అవయవ నష్టాన్ని కూడా తగ్గించవచ్చు.అరటి పువ్వు నెఫ్రో ప్రొటెక్టివ్ యాక్టివిటీని కలిగి ఉంది. ఇది కిడ్నీ దెబ్బతినకుండా కాపాడుతుంది. అరటి పువ్వులలో ఉండే పీచు మూత్రపిండాల్లో రాళ్లతో పోరాడుతుంది. అరటి పువ్వులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి ప్రోస్టేట్ గ్రంధి పరిమాణాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ఇందులోని సిట్రిక్ యాసిడ్, అమినో యాసిడ్స్ ప్రోస్టేట్ గ్రంధిని సాధారణ పరిమాణానికి తీసుకువస్తాయి.అరటి పువ్వు అధిక రక్తపోటు సమస్యను దూరం చేస్తుంది. ఇది యాంటీ హైపర్‌టెన్సివ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇది రక్తపోటును నియంత్రించగలదు. ఇందులో ఉండే పీచు, యాంటీ ఆక్సిడెంట్లు, అనేక పోషకాలు అనేక ఇతర వ్యాధులకు దివ్యౌషధంగా పనిచేస్తాయి.





.మానవ శరీరంలో కిడ్నీలు కీలకమైన అవయవాలు. ఇవి శరీరంలోని వ్యర్థ పదార్థాలను వడపట్టి, మూత్ర రూపంలో బయటకు పంపే కీలక బాధ్యతను నిర్వహిస్తాయి. కాబట్టి వాటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదు.ముఖ్యంగా ఉదయాన్నే కొన్ని ఆరోగ్యకరమైన డ్రింక్ లను తీసుకోవడం ద్వారా మూత్రపిండాలను శుభ్రంగా ఉంచుకోవచ్చు. వేసవిలో శరీరానికి తేమ అందించడంలో, డీటాక్సిఫికేషన్ లో ఇవి ఎంతగానో సహాయపడతాయి. అలాంటి డ్రింక్ లు ఏవో ఇప్పుడు తెలుసుకుందాం.



# కిడ్నీలు హెల్తీగా ఉండాలంటే...



.తాజా అల్లం ముక్కలతో ఉడకబెట్టి తయారయ్యే అల్లం టీ అనేది మూత్రపిండాలకు మేలు చేసే సహజమైన డ్రింక్. ఇందులో ఉండే యాంటీ ఇంఫ్లమేటరీ గుణాలు మూత్రపిండాల్లో ఉండే వాపును తగ్గిస్తాయి. అలాగే ఇది టాక్సిన్లను బయటకు పంపే ప్రక్రియకు వేగవంతం చేస్తుంది. ప్రతిరోజూ ఉదయాన్నే ఒక కప్పు అల్లం టీ తాగడం వల్ల శరీరం చురుకుగా ఉంటుంది.నిమ్మరసం కలిపిన నీటిలో ఉండే సిట్రిక్ యాసిడ్ మూత్రపిండాల్లో రాళ్ల ఏర్పడటాన్ని నిరోధిస్తుంది. ఇది శరీరంలోని హానికర పదార్థాలను శుభ్రపరిచే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. రోజూ ఉదయాన్నే ఒక గ్లాస్ చల్లని నీటిలో నిమ్మరసం కలిపి తాగితే శరీరం ఫ్రెష్ గా ఉంటుంది.గ్రీన్ టీలో ఉండే కెటచిన్స్, పాలీఫినాల్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడంలో సహాయపడతాయి. ఇవి మూత్రపిండాలను ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుండి రక్షిస్తాయి. ఇది కిడ్నీల పనితీరును మెరుగుపరుస్తుంది.చిన్న మోతాదులో యాపిల్ సైడర్ వెనిగర్‌ను నీటిలో కలిపి తాగడం వల్ల మూత్రపిండాల్లో రాళ్ల సమస్యను తగ్గించవచ్చు. ఇది శరీరంలోని పీహెచ్ స్థాయిని సమతుల్యం చేస్తుంది. దీనివల్ల మూత్రపిండాలు ఆరోగ్యంగా పనిచేస్తాయి.తాజా కొబ్బరి నీళ్లు శరీరానికి తేమను అందించడంలో కీలకంగా ఉంటాయి. ఇందులో ఉండే సహజ ఎలక్ట్రోలైట్స్ మూత్రపిండాలపై వచ్చే ఒత్తిడిని తగ్గిస్తాయి. వేసవిలో ఈ నీరు తాగడం వల్ల డీహైడ్రేషన్ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.బార్లీ విత్తనాలను ఉడికించి వడకట్టి తాయారు చేసే ఈ నీరు మూత్రపిండాల నుండి టాక్సిన్లను బయటకు పంపే శక్తిని కలిగి ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు బీపీని నియంత్రణలో ఉంచుతుంది. ఉదయాన్నే తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.క్రాన్బెర్రీ పండ్లలో ఉండే యాంటీ మైక్రోబియల్ గుణాలు మూత్రనాళాల్లో ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఇది యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. మూత్రపిండాల ఆరోగ్యానికి ఇది ఒక మంచి రక్షణ కవచంలా పనిచేస్తుంది.తులసి ఆకులతో తయారయ్యే తులసి నీళ్లలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉండటంతో శరీరాన్ని డీటాక్స్ చేయడంలో ఇవి బాగా సహాయపడతాయి. మూత్రపిండాలతో పాటు కాలేయ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి.ఈ డ్రింక్ లు అన్నింటి కంటే కూడా వాటర్ తాగడం చాలా అవసరం. రోజూ కనీసం 3 నుంచి 5 లీటర్ల నీరు తాగడం వల్ల శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగించడానికి మూత్రపిండాలు బాగా పనిచేస్తాయి. వేసవిలో ఇది మరింత అవసరం.ఈ డ్రింక్ లను ఉదయాన్నే అలవాటు చేసుకోవడం ద్వారా కిడ్నీల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. ఇవి సహజ పదార్థాలతో తయారవడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు. ప్రతిరోజూ ఒకటి లేదా రెండు డ్రింక్‌లను తీసుకోవడం ద్వారా శరీరానికి శక్తిని, కిడ్నీలకు రక్షణను అందించవచ్చు.

### ఈ వ్యాధులున్నవారికి కొత్తిమీర రసం

# అమృతంతో సమానం

**.కొత్తిమీర మన వంటగదిలో సర్వసాధారణంగాకనిపించే పదార్థం. దీనిని కూరలు, చట్నీలలో రుచి కోసం ఉపయో గిస్తాం, కానీ కొత్తిమీర రసం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలుసా? ఉదయం ఖాళీ కడుపుతో కొత్తిమీర రసం తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా కొన్ని వ్యాధులకు ఈ జ్యూస్ దివ్యౌషధంలో పనిచేస్తుంది. ఆ ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.**

.1. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది కొత్తిమీర రసంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఉత్తేజపరుస్తాయి. ఖాళీ కడుపుతో ఈ రసం తాగడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడంలో సహాయ పడుతుంది.



.2. రోగనిరోధక శక్తిని పెంచుతుంది కొత్తిమీరలో విటమిన్ సి, విటమిన్ ఎ, ఇతర పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. రోజూ ఉదయం కొత్తిమీర రసం తాగడం వల్ల జలుబు, ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ పొందవచ్చు.

.3. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది కొత్తిమీర రసంలోని యాంటీఆక్సిడెంట్లు చర్మంలోని విష పదార్థాలను తొలగించి, మొటిమలు చర్మ సమస్యలను తగ్గిస్తాయి. ఇది చర్మాన్ని మృదువుగా, ప్రకాశవంతంగా మార్చడంలో సహాయపడుతుంది.

.4. బరువు తగ్గడంలో సహాయపడుతుంది. కొత్తిమీర రసం తక్కువ కేలరీలతో ఉండి, జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఖాళీ కడుపుతో తాగడం వల్ల శరీరంలో కొవ్వు కరగడం సులభతరమవుతుంది. ఇది బరువు నియంత్రణకు ఒక సహజమైన మార్గం.

## మార్కెట్

### ఈ స్టాక్‌లను కొంటే

# లాభాల పంటే

**ఏడాదిలో 30 శాతం వరకూ రాబడి**

.ఏప్రిల్ నెలలో స్టాక్ మార్కెట్ అస్థిరంగానే ఉంది. అయితే కొన్ని బ్రోకరేజ్ సంస్థలు సుమారు 19 నుంచి 30 శాతం అధిక రాబడి ఇవ్వగలిగిన కొన్ని స్టాక్ లను సిఫారసు చేస్తున్నాయి.వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం. కొందరికి స్టాక్ లు కొనాలనే ఆసక్తి ఉన్నప్పటికీ వేటిని ఎంపిక చేసుకోవాలో తెలియదు. అలాంటి వారి కోసం ప్రముఖ బ్రోకరేజ్ సంస్థలు కొన్ని స్టాక్ లను సూచించాయి. ఇవి రాబోయే 12 నెలల్లో బలమైన రాబడిని సాధిస్తాయని అంచనా వేస్తున్నాయి. వీటిలో గుజరాత్ గ్యాస్, జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, అఫిల్ (ఇండియా) లిమిటెడ్ ఉన్నాయి. వీటి ద్వారా రాబోయే 12 నెలలకు 19 శాతం నుంచి 34 శాతం వరకూ ఆకర్షణీయమైన అప్ సైడ్ సామర్థ్యాన్ని అందిస్తాయి.

**గుజరాత్ గ్యాస్**

.గుజరాత్ గ్యాస్ పై మోతీలాల్ ఓస్వాల్ కంపెనీ బై రేటింగ్ ను కొనసాగించింది. రూ.475 లక్ష్య ధరను నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధర రూ.399 కాగా, దాదాపు 19 శాతం పెరుగుదలను సూచిస్తుంది. థానే, అహ్మదాబాద్, రాజస్తాన్ లోని గ్రామీణ ప్రాంతాలలో వ్యాపార విస్తరణకు గుజరాత్ గ్యాస్ పెట్టుబడులు పెడుతోంది. ఇది దేశంలోనే అతిపెద్ద సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) కంపెనీ. రాబోయే రోజుల్లో కొన్ని పరిస్థితులు గుజరాత్ గ్యాస్ కు అనుకూలంగా మారతాయని భావిస్తున్నారు.

**జనస్మాల్ ఫైనాన్స్ బ్యాంకు**


.జనస్మాల్ ఫైనాన్స్ బ్యాంకు (జేఎస్‌ఎఫ్బీ)పై నువామా బై రేటింగ్ తో పాటు రూ.600 లక్ష్య ధరతో కవరేజీ ప్రారంభించింది. ప్రస్తుత దీని మార్కెట్ ధర రూ.447 కాగా.. 34 శాతం పెరుగుదలను నమోదయ్యే అవకాశం ఉంది. దేశమంతటా పేదలకు, బ్యాంకు సేవలు అందుబాటులో లేని వారికి సేవ చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే పెరిగిన ఖర్చులతో పాటు మైక్రో ఫైనాన్స్ లోన్ బుక్ లో క్షీణత కారణంగా 2025 ఆర్థిక సంవత్సరం లాభాలలో అంత పెరుగుదల లేకపోవచ్చు. కానీ 2026 ఆర్థిక సంవత్సరం అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు.

**అఫిల్ (ఇండియా) లిమిటెడ్**

.అఫిల్ (ఇండియా) లిమిటెడ్ లక్ష్య ధర రూ.1880లో మిరే అసెట్ షేర్ ఖాన్ బ్రోకింగ్ కంపెనీ మార్పు చేయలేదు. ప్రస్తుతం ఈ స్టాక్ మార్కెట్ ధర రూ.1460గా ఉంది. ఈ కంపెనీ యాజమాన్యం ఆప్టిక్స్ ఏఐ, హైపర్ కాంటెక్చువల్, హైపర్ లోకలైజ్డ్ క్రియేటివ్ లను అందించడం ద్వారా తన 3ఐ వినియోగదారుల ప్లాట్ ఫాంను మెరుగుపర్చుకోనుంది. కనెక్టెడ్ టీవీల (సీటీవీ) ద్వారా కస్టమర్లను పెంచుకోవాలని భావిస్తోంది.

# యువతకు ష్యూరిటీ లేకుండా లోన్లు

.భారత ప్రభుత్వం దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం అనేక రకాల పథకాలను నిర్వహిస్తుంది. వివిధ వర్గాల నుండి వచ్చే ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం ఈ పథకాలను తీసుకువస్తుంది.చాలా మంది యువత వ్యాపారాన్ని స్థాపించాలని అనుకుంటున్న నేపథ్యంలో వారికి పెట్టుబడికి అవసరమయ్యే సొమ్మును రుణం కింది అందిస్తున్నారు. అయితే ఇప్పుడు మార్కెట్లో హామీ లేకుండా ఎవరూ మీకు డబ్బు ఇవ్వరు. కానీ ప్రభుత్వం హామీ లేకుండా మీకు డబ్బు ఇస్తుంది. ప్రధానమంత్రి ముద్ర రుణ పథకంలో మీరు మీ వ్యాపారాన్ని స్థాపించడానికి లేదా దానిని విస్తరించడానికి రుణం తీసుకోవచ్చు.ముద్ర రుణం ఇవ్వడం అనేది ఇది మీ అవసరం, అర్హత ప్రకారం ఉంటుంది. ముఖ్యంగా ఈ పథకంలో మీరు హామీ లేకుండా రుణం పొందుతారు. ప్రధాన మంత్రి ముద్ర యోజన కింద ఇప్పటివరకు రూ.33 లక్షల కోట్లకు పైగా హామీ లేకుండా రునాలు ఇచ్చారు. ఇందులో శిశు రుణం 50 వేల వరకు అందుబాటులో ఉంది. కిషోర్ రుణం 50 వేల నుండి రూ.5 లక్షల వరకు, తరుణ్ రుణం రూ.5 లక్షల నుండి 10 లక్షల వరకు ఉంటుంది. తరుణ్ రుణాన్ని తిరిగి చెల్లించడం ఆధారంగా తరుణ్ ప్లస్ రూ.20 లక్షల వరకు అందుబాటులో ఉంది. మీరు %ఫ్రీజూం://బంఎుఋఎఅఎఊీఋ.అఅ% వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.



**ప్రధాన మంత్రి స్వానిధి యోజన**

.2020 సంవత్సరంలో వీధి వ్యాపారుల వ్యాపారాన్ని స్థాపించడానికి, విస్తరించడానికి భారత ప్రభుత్వం ప్రధాన మంత్రి స్వానిధి యోజనను ప్రారంభించింది. ఈ పథకం కింద, ప్రభుత్వం హామీ లేకుండా రుణం ఇస్తుంది. దీనిని మూడు సార్లు ఇస్తారు. ఈ స్కీమ్‌లో మొదటిసారి రూ. 10 వేల వరకు రుణం ఇస్తారు. ఈ రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లిస్తే రెండోసారి రూ. 20,000 వరకు రుణం ఇస్తారు. మూడోసారి రూ. 50,000 వరకు రుణం ఇస్తారు. ఈ రుణం ఎటువంటి హామీ లేకుండా ఇస్తారు.

**ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన**

సాంప్రదాయ పనులు చేసే చేతివృత్తులవారికి రుణాలు అందించడానికి భారత ప్రభుత్వం ఒక ప్రత్యేక పథకాన్ని నిర్వహిస్తుంది. ఈ చేతివృత్తులవారికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కింద ప్రభుత్వం రుణాలు అందిస్తుంది. ఇందులో ముందుగా రూ. లక్ష వరకు రుణం ఇస్తారు. ఈ రుణాన్ని సక్రమంగా తిరిగి చెల్లిస్తే మళ్లీ రూ. 2 లక్షల వరకు రుణం ఇస్తారు.

### నాలుగేళ్ల పెట్టుబడితో

# జీవితాంతం రాబడి..

నెలవారీ స్థిరమైన ఆదాయాన్ని అందించే నిధిని నిర్మించడానికి జాగ్రత్తగా ప్రణాళిక, వాస్తవిక ఆర్థిక అంచనాలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. భవిష్యత్2లో నెలకు రూ.2 లక్షలు సంపాదించడానికి అంటే సంవత్సరానికి రూ. 24 లక్షల రాబడి రావడానికి ఇప్పటి నుంచి నాలుగేళ్లు పెట్టుబడి పెట్టి 15 ఏళ్ల తర్వాత రిటర్న్ తీసుకోవాల్సి ఉంటుంది. పెట్టుబడులపై స్థిరమైన ఆదాయాన్ని సంపాదించడానికి విస్తృతంగా ఆమోదించిన నియమం సురక్షిత ఉపసంహరణ రేటు ఆధారంగా ఉంటుంది. సాధారణంగా ఇది సంవత్సరానికి 4 శాతం వరకు ఉంటుంది. మీ పొదుపులు చాలా త్వరగా క్షీణించే ప్రమాదం లేకుండా మీరు ప్రతి సంవత్సరం మీ మొత్తం కార్పస్‌లో 4 శాతం ఉపసంహరించుకోవచ్చని ఈ నియమం సూచిస్తుంది. అందువల్ల నెలకు రూ. 2 లక్షల ఆదాయం పొందడానికి, మీరు రూ. 6 కోట్ల కార్పస్‌ను నిర్మించుకోవాలి.అయితే ఈ అంచనా 4 శాతం ఉపసంహరణ రేటును నిర్వహించడంపై ఆధారపడి ఉంటుందని గుర్తుంచుకోవాలి. కాలక్రమేణా మార్కెట్ అస్థిరత, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను పరిగణనలోకి తీసుకుంటే ఇది మీ కార్పస్ అనేక దశాబ్దాల పాటు ఉండేలా చూసుకోవడానికి రూపొందించిన సంప్రదాయవాద విధానంగా ఉంటుంది. ఈ విధానం మీ కార్పస్ రూ. 6 కోట్లు అని మీకు తెలిసిన తర్వాత మీరు ప్రతి నెలా ఎంత పెట్టుబడి పెట్టాలో లెక్కించడం ముఖ్యం. మీ పెట్టుబడులు 10 శాతం వార్షిక రాబడి అంచనా వేస్తే 4 సంవత్సరాలకు నెలకు సుమారు రూ. 3.70 లక్షలు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. మీ నెలవారీ పెట్టుబడులు ఆగిపోయిన తర్వాత 11 సంవత్సరాల్లో మీ పెట్టుబడుల సమ్మేళన వృద్ధిలో ఈ గణన అంశం పాత్ర పోషిస్తుంది.అయితే ద్రవ్యోల్బణం మీ కార్పస్ విలువ, మీరు లక్ష్యంగా చేసుకున్న రూ. 2 లక్షల నెలవారీ ఆదాయానికి సంబంధించిన కొనుగోలు శక్తి రెండింటినీ ప్రభావితం చేస్తున్నారు. కాబట్టి 5 నుంచి 6 శాతానికి స్థిరమైన ద్రవ్యోల్బణ రేటు 15 సంవత్సరాల్లో మీ కొనుగోలు శక్తిని గణనీయంగా తగ్గిస్తుంది. అంటే నేటి రూ. 2 లక్షలు 15 సంవత్సరాల తర్వాత అదే విలువను కలిగి ఉండదు. అదనంగా ఈ అంచనాలలో ఉపయోగించే 10 శాతం వార్షిక రాబడి చారిత్రక పనితీరుపై ఆధారపడి ఉంటుంది.

### ఆ పథకాల్లో పెట్టుబడితో

# రాబడితో పాటు నష్టాలు బోలెడు..



.మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి అనేది మీ సంపదను పెంచుకోవడంతో పాటు ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి ఒక శక్తివంతమైన మార్గంగా ఉంటుంది. అయితే అన్ని పెట్టుబడుల మాదిరిగానే మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడిదారులు కూడా కొన్ని నష్టాలను పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది.ముఖ్యంగా మీ పెట్టుబడి పోర్ట్‌ఫోలియోను సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ నష్టాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. మ్యూచువల్ ఫండ్స్ వల్ల కలిగే ప్రధాన రిస్క్‌ల గురించి తెలుసుకుందాం.

.**మార్కెట్**మ్యూచువల్ ఫండ్స్ మార్కెట్ హెచ్చుతగ్గులకు లోబడి ఉంటాయి. అంటే పెట్టుబడుల విలువ పెరగవచ్చు లేదా తగ్గవచ్చు. మార్కెట్ పేలవంగా పనిచేస్తే మ్యూచువల్ ఫండ్ విలువ తగ్గవచ్చు, దీని వల్ల పెట్టుబడిదారులకు నష్టాలు సంభవించవచ్చు.

.**వడ్డీ రేటు**ఇది బాండ్ మ్యూచువల్ ఫండ్లకు ప్రత్యేకంగా వర్తిస్తుంది. వడ్డీ రేట్లు పెరిగినప్పుడు ఉన్న బాండ్ల విలువ సాధారణంగా తగ్గుతుంది. దీని వలన బాండ్ మ్యూచువల్ ఫండ్ల నికర ఆస్తి విలువ తగ్గుతుంది.

.**క్రెడిట్ రిస్క్** ఒక మ్యూచువల్ ఫండ్ బాండ్లు లేదా ఇతర డెట్ సెక్యూరిటీలలో పెట్టుబడి పెడితే ఈ సెక్యూరిటీలను జారీ చేసేవారు వాటి చెల్లింపులను డిఫాల్ట్ చేసే ప్రమాదం ఉంది. తక్కువ రేటింగ్ ఉన్న బాండ్లతో ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఇది ఫండ్‌కు నష్టాలకు దారితీస్తుంది.ద్రవ్యోల్బణ ప్రమాదం అంటే మీ పెట్టుబడులపై వచ్చే రాబడి ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఉండకపోవచ్చు. దీనివల్ల మీ డబ్బు కొనుగోలు శక్తి తగ్గుతుంది.

## కొండెక్కిన పసిడి..

### ఇక బంగారం కొనడం కష్టమే..



.లకారానికి నాలుగంటే నాలుగే అడుగుల దూరంలో ఉంది బంగారం. అది గట్టిగా పరుగులు పెడితే ఒక్క రోజులో లక్ష రూపాయలను దాటేసేలా ఉంది. గోల్డ్ రేట్లు తగ్గొచ్చని చెప్పిన అంచనాలను తల్లకిందులు చేసి మరీ పదండి ముందుకు అంటోంది పసిడి.అయితే ఆ ఒక్కటి జరిగితే మాత్రం పుత్తడి రేటు పడే చాన్స్ ఉందంటున్నారు అనలిస్టులు. ఇంతకీ ఏంటది?కొన్నాళ్లుగా నాన్‌స్టాప్ రన్నింగ్ చేసిన పసిడి రేట్లకు ఈమధ్య కాస్తా బ్రేకులు పడ్డాయి. బంగారం ధరలు కొద్దిగా దిగొచ్చాయి. అయితే మళ్లీ ఒక్కసారిగా గోల్డ్ రేట్లు భగ్గుమని ఆల్ టైమ్ హైకి చేరాయి. లక్ష రూపాయలకు చేరువ అయింది బంగారం. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.96,540కి చేరింది. గత మూడు రోజుల్లో బంగారం ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ స్పీడ్ చూస్తుంటే లక్షను దాటేలా కనిపిస్తోంది. 2 రోజుల్లోనే 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 6 వేల దాకా పెరిగింది. ఇక వెండి కిలో ధరరూ.95,500 పలుకుతోంది.గత వారం బంగారం ధరలు భారీగా తగ్గినట్లే కనిపించింది. తులం బంగారం కొందామని వినియోగదారులు ప్లాన్ చేసుకునే లోపే మళ్లీ గోల్డ్ రేట్లు విపరీతంగా పెరిగాయి. ఇతర దేశాలపై విధించిన టారిఫ్‌లను తాత్కాలికంగా నిలుపుదల చేసిన ట్రంప్.. చైనాపై మాత్రం సుంకాల సమరాన్ని కొనసాగించారు. ఆ దేశంపై ఏకంగా 145 శాతం టారిఫ్‌లను విధించారు. దానికి ప్రతిగా చైనా కూడా అమెరికాపై 125 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ పరిణామాలు ఆర్థిక అనిశ్చితికి కారణమయ్యాయి. దీంతో మాంద్యం భయాలు నెలకొన్నాయి. డాలర్ ఇండెక్స్ నూరు డాలర్లకు దిగువకు చేరడం పసిడికి మరింత డిమాండ్ పెంచింది. సెంట్రల్ బ్యాంకులు కూడా పెద్ద మొత్తంలో బంగారం నిల్వలను పెంచుకుంటుండడం..పుత్తడి ధరకు రెక్కలు రావడానికి కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు.అయితే పెరుగుట విరుగుట కొరకే అన్నటు బంగారం రేటు తగ్గే అవకాశం ఉందనే విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. అమెరికా, చైనా ట్రేడ్ వార్‌తో ప్రపంచ ఆర్థిక పరిస్థితి తల్లకిందులు అవుతోంది. అమెరికాను ఆర్థిక మాంద్యం, ద్రవ్యోల్బణ భయాలు అలుముకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఇన్‌ఫ్లేషన్ పెరిగితే, దాన్ని ఎదుర్కోవడానికి ఉన్న ఏకైక ఆయుధం బంగారం మాత్రమే. ఎందుకంటే బంగారాన్ని హెడ్జ్ ఫండ్‌గా ఉపయోగిస్తారు.వజ్రాన్ని వజ్రమే కోస్తుందన్నట్లు ఈ బంగారం నిల్వలే గోల్డ్ రేట్లు తగ్గించవచ్చునే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అన్ని దేశాలను అతలాకుతలం చేస్తున్న సుంకాల సమరంతో ద్రవ్యోల్బణం విరుచుకుపడే అవకాశం కనిపిస్తోంది. అదే గనుక జరిగితే ప్రపంచ దేశాల్లో ధరలు ఒక్కసారిగా పెరిగిపోయే ప్రమాదం ఉంది. దానికి అడ్డుకట్ట వేసేందుకు చాలా దేశాల సెంట్రల్ బ్యాంకులు ఓ ఐదారు వేల టన్నుల గోల్డ్‌ను ప్రపంచ మార్కెట్‌లో అమ్మకానికి పెడితే.. గోల్డ్ రేట్లు ఒక్కసారిగా ధమాల్‌మనే పరిస్థితి కూడా రావొచ్చనేది విశ్లేషకుల అంచనా. అయితే పరిస్థితులు ఎటు దారితీస్తాయో ఇప్పుడే చెప్పలేమంటున్నారు నిపుణులు.

# హనుమంతుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలి

- **ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**





**గోదావరిఖని ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా రామ గుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శనివారం హనుమాన్ జయంతి ని పురస్కరిం చుకుని రామగుండం ప్రాంతంలోని పలు దేవాల యాలను సందర్శించారు. భక్తిశ్రద్ధలతో స్వామి వారి దర్శనం చేసుకున్న ఆయన, రామగుండం ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతో షాలతో జీవించాలని హనుమం తుని ఆశీస్సులు కోరుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం ప్రజలపై ఆంజ నేయ స్వామివారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తు న్నాను. ప్రతి ఒక్కరికీ శాంతి, ఆనందం, ఆరోగ్యం కల గాలని కోరుకుంటు న్నాను అని పేర్కొన్నారు. అంతటితో పాటు, ఈ కార్య క్రమంలో అన్న దానం నిర్వ హించి, ప్రజలకు అన్న ప్రసా దాన్ని పంపిణీ చేశారు. ఇందులో స్థానిక కార్పొరేషన్ కార్పొరే టర్లు, డివిజన్ ఇన్చార్జులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. అన్ని దేవాలయాలూ భక్తులతో కిటకిటలా డిన ఈ పుణ్య దినం, రామగుండం ప్రజల జీవితాల్లో శాంతిని, ఐక్యతను తీసుకొచ్చేలా ఉండాలని ప్రతిఒక్కరూ ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## దహేగాంలో వీర హనుమాన్ శోభాయాత్ర



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 12(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దహెగం మండల కేంద్రంలో శనివారం వీర హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ కొబ్బరికాయ కొట్టి శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు ఐక్యంగా ఉండి సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ప్రతి ఒక్కరూ హిందూ సంప్రదా యాలను గౌరవించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు
# పోలీసులు ప్రయత్నం



**చెన్నూర్ ఏప్రిల్ 12 ( నినాదం న్యూస్) :** జైపూర్ మండలం ఇందారం ఎక్స్ రోడ్డు దగ్గర ఉన్నంత అధికారుల ఆదేశాల మేరకు జైపూర్ ఎస్సై సీఐ ఆధ్వర్యంలో ఇందారం రోడ్డు దగ్గర స్పీడ్ బ్రేకర్లను ఏర్పా టు, చేసిన జైపూర్ పోలీసులు వహనాల అధిక స్పిడు ను దృష్టిలో పెట్టుకొని ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు సమీపంలో ప్రమా దాలు జరుగుతుంది ప్రదేశాలను గుర్తించి మళ్లీ ప్రమాదాలు జరగ కుండా మూడు వైపులా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసిన పోలీసులు

## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 12(నినాదం న్యూస్):** హనుమాన్ జయం తి సందర్భంగా జిల్లాలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. శని వా రం తెల్లవారుజాము నుంచి ఆలయాలు భక్తులతో కిటకిటలా డాయి. భక్తులు ప్రత్యేక పూజలు చేసి ఆంజనేయస్వామిని దర్శించుకు న్నారు. జయంతిని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రీరాంపూర్‌లో వుట్కూరి నరేందర్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు మల్లెత్తుల రాజేం ద్రపాణి రజనీ దంపతులు, రేగండ్ల ఉపేందర్-స్వాతి దంప తులు ఆధ్వ ర్యం లో ఆలయాల్లో మజ్జిగ, వాటర్ బాటిల్స్, పండ్లు పంపిణీ చేశారు.

## నకిలీ ఫేస్‌బుక్ అకౌంట్‌తో బురిడీ

**- రూ.1 లక్ష దోచుకున్న సైబర్ నేరగాళ్లు**

**చెన్నూరు, ఏప్రిల్ 12(నినాదం న్యూస్) :** సైబర్ నేరగాళ్ళు రోజురోజు మితిమీరిపోతున్నారు. వాట్సాప్, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫాంపై నకిలీ అకౌంట్లు క్రియేట్ చేసి క్యూఆర్ కోడ్, ఓటిపిలతో బురిడీ కొట్టిస్తున్నారు. తాజాగా జైపూర్ లో నకిలీ ఫేస్ బుక్ అకౌంట్ తో సైబర్ మోసగాళ్ళు లక్ష రూపాయలు దోచుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఫిర్యాది అయిన సయ్యద్ ఇలియాజ్ అనే వ్యక్తి కి తన బంధువు అయిన సౌదీ అరేబియా లో నివసిస్తూన్న సయ్యద్ జహీర్ అనే అకౌంట్ తో గత 3 నెలల నుండి తరచూ తనకు మెసేజ్ పంపుతూ తన బాగోగులు అడిగి తెలుసుకునేవాడు అదే సమయం లో ఫిర్యాధీ కూడా తన బంధువు కదా అని మెసేజ్ చేస్తూ ఉండేవాడు . 10/03/2025 రోజున తనకు వీసా సమస్య ఉందని లక్ష రూపాయలు కట్టాలని లేని యెడల తనను అరెస్ట్ చేస్తారు అని మెసేజ్ పంపగా .ఫిర్యాది స్పందించి మొత్తం గా ఫోన్ పే ద్వారా లక్ష్య రూపాయలు పంపినాడు .అదే రోజు సాయంత్రం తన బంధువు అయిన సయ్యద్ జహీర్ కు ఫోన్ చేసి డబ్బులు పంపిన విషయం చెప్పగా తను డబ్బులు పంపింది తనకు కాదని నువ్వు మోస పోయావు అని చెప్పగా ఫిర్యది వెంటనే 1930 కు కాల్ చేసి సైబర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఈ రోజు జైపూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు ఇవ్వగా జైపూర్ ఎస్ ఐ శ్రీధర్ గారు కేసు నమోదు చేశారు.

## ఎస్సైని సన్మానించిన పొట్యాల ప్రజలు

**గోదావరిఖని ఏప్రిల్ 12 (నినాదం న్యూస్) :** మండలం పొట్యాల గ్రామం లో హరిహర హనుమాన్ ఆలయానికి విచ్చేసిన రామకృష్ణాపూర్ ఏసై లలిత ని తాజ మాజీ సర్పంచ్, గ్రామ ప్రజలు సన్మానించారు.



# కేంద్ర ప్రభుత్వ సహకారంతో సన్న బియ్యం పంపిణీ

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 12(నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ పేర్కొన్నారు. శనివారం గావ్ ఛలో- బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా శనివారం నస్పూర్ పట్ట ణం సీతారాంపల్లిలో పట్టణ అధ్యక్షులు సత్రం రమేష్ గారి ఆధ్వ ర్యంలో ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. అనంతరం స్థానిక రేషన్ షాపు ను సందర్శించడం జరిగింది. సీతా రాంపల్లిలో ముఖ్యంగా డ్రైనేజీ, త్రాగు నీరు మరియు రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని సింగరేణి ప్రాంతంలో వేల కోట్ల రూపాయలు ఆదాయం ఉన్నప్పటికీ ప్రాంతం అభివృద్ధి మాత్రం చెందటం లేద న్నారు. ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్టు కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో నాయకులు సదానందం, వెంకటేష్ పాల్గొన్నారు

# కేంద్ర నిధులతోనే తెలంగాణ అభివృద్ధి

- **ప్రతిష్టాత్మకంగా గావ్ ఛలో ఘర్ ఛలో**
- **బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి**



**పెద్దపల్లి, ఏప్రిల్12(నినాదం) :** కేంద్ర నిధులతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని కేంద్రంలోని నరేంద్రమోదీ సర్కారు రూ.లక్షల కోట్ల నిధులను సమకూర్చుతున్నా, కాంగ్రెస్ నేతలు మాత్రం అసత్యాలు ప్రచారం చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ఆరోపించారు. గావ్ చలో ఘర్ చలో కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లిలోని 35 వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ కేంద్రం చేపడుతున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా గుజ్జుల మాట్లాడుతూ, పేదప్రజల కోసం ఎలాంటి షరతులు లేకుండా ముద్రరుణాలు, ఉజ్వలగ్యాస్, వైకుంఠధామాలు, ఎల్ఈడి బల్బులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు సబ్సిడీలు, రైతువేధికల నిర్మాణానికి నిధులు అందిస్తున్నదని తెలిపారు. గ్రామపంచాయతి, మున్సిపాలిటీలు, కార్పోరేషన్లకు 14వ ఆర్థికసంఘం ద్వారా ప్రతీ ఏడు పెద్దఎత్తున నిధులు సమకూరుస్తున్నదని వివరించారు. కోవిడ్ మహమ్మారిని అంతమొందించే కరోనా టీకాలను ఉచితంగా వేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదని గుజ్జుల స్పష్టం చేశారు. 5 కిలేల సన్నబియ్యం పథకం తమదేనని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ మంత్రులు, బంతి భోజనాల పేరిట వారు ఇస్తున్న కిలోబియ్యాన్ని కూడా వారే తింటున్నారని ఎద్దేవా చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి కార్యకర్తలను గెలిపిస్తే, ప్రజలవెంట ఉండి నిజాయితిగా సేవలు చేస్తారన్నారు. అనంతరం బస్తీవాసులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, ఠాకూర్ రాంసింగ్, పల్లె సదానందం, పర్శ సమ్మన్న, వెల్లంపల్లి శ్రీనివాస్, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, మౌఠం నర్సింగం, జంగ చక్రధర్ రెడ్డి, పెండ్యాల కుమార్, మేరుగు రవీందర్, చంద సతీష్, ఠాకూర్ సతీష్ సింగ్, మిట్టపల్లి వెంకటేషం, భూషనవేని శ్రీనివాస్ గౌడ్, చిలివేరు ఓదెలు, రేవెల్లి సందీప్, రామగిరి అఖిల్, దూలం సతీష్, భూషనవేన ఉపేందర్, గాండ్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవాలు

- **ఘనంగా దేవి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు**
- **భక్తులతో కిటకిటలాడిన మహమ్మాయిదేవి ఆలయం**
- **ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు**



**సుల్తానాబాద్,ఏప్రిల్ 12(నినాదం న్యూస్) :** గత నాలుగు రోజుల నుంచి వైభవంగా జరుగుతు న్న శ్రీ మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవాలు శనివారం ముగిసాయి. సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల లో గల శ్రీ మహమ్మాయిదేవి బ్రహ్మోత్స వాలు ము గియడంతోపెద్దఎత్తున భక్తులుతరలివచ్చారు. అ లాగే దేవాలయంలో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు కూడా ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో మహమ్మాయి దేవి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. బ్రహ్మోత్స వాల్లో భాగంగా శనివారం మహా పూర్ణా హుతి హెూమం, మహా మంత్రపుష్పం, నాక బలి, వసంతోత్సవం, నక్షత్ర హారతి, త్రిశూలస్నానం, ప ల్లకిసేవ తదితర కార్యక్రమాలు వేద పండి తులు మంత్రోచ్చరణాల నడుమ మేళ తాళాల మధ్య అంగరంగ వైభవంగానిర్వహించారు. మధ్యాహ్నం సమయంలో మహమ్మాయిదేవికిమహాపడి నైవే ద్యం సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు తలె త్తకుండా ఆలయ బ్రహ్మోత్సవ నిర్వాహకులు ప్ర త్యేకమైన ఏర్పాట్లు చేశారు. మహమ్మాయి దేవా లయంలో అవాంఛ నీయ సంఘటనలు జరగకుం డా ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యం లో పటిష్టమై న ప్రత్యేక పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశా రు. భక్తులు క్యూలైన్ లో మొక్కులు చెల్లించుకుని, మహమ్మాయిదేవికి ఓడిబియ్యంసమర్పించారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎస్సై శ్రావణ్ కుమా ర్, దీపిక దంపతులు కుటుంబ సమేతంగా అమ్మ వారికి ప్రత్యేకమైన పూజలుచేశారు. బ్రహ్మోత్సవ కార్యక్రమంలో మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవ ని ర్వాహకులు దేవరకొండ కృష్ణమాచార్యులు, దేవ రకొండ రాధాకృష్ణమాచార్యులు, దేవరకొండ శ్రీధ రాచార్యులు, ఈశ్వరచార్యులు, రాజబ్రహ్మాచార్య లు, మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొ న్నారు.

# ఎస్‌టీపీపీలో అంబేద్కర్ జయంతి వేడుకలు

- **సేవా కార్యక్రమం.. రక్తదాన శిబిరం**
- **క్విజ్, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు**







**చెన్నూర్ ఏప్రిల్ 12 (నినాదం న్యూస్) :** జైపూర్ ఎస్ టి పి పి లో ప్లాంటు యాజమాన్యం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి, వివిధ రకాల పోటీలను నిర్వహించారు. శనివారం ప్లాంట్ ఈడి చెన్నకేశవుల చిరంజీవి ప్రారంభించి, రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిజిఎం పంతుల మాట్లాడుతూ రక్తదానం మహాదానం అని తెలిపారు. ఒక్కరు రక్తదానం చేస్తే అది ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణదాతలుగా నిలవాలన్నారు. ప్లాంట్ అధికారులు, సిబ్బం ది, వివిధ కంపెనీల అదికారులు , సిబ్బంది, పరిసర గ్రామాల ప్రజ లు, రక్తదాన శిబిరంలో పాల్గొన్నట్లు తెలిపారు. మొత్తం 95 మంది రక్తదానం చేసినట్లు వివరించారు. అనంతరం అధికారులకు క్విజ్, వ్యాసరచన పోటీలు, పిల్లలకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మధుసూ దన్ రెడ్డి, జీఎం(ఈ అండ్ ఎం) కే. శ్రీనివాసులు, చీఫ్ ఆఫ్ ఎం జే ఎన్ సింగ్, ఎ.జీ.ఎం(ఈ అండ్ ఎం) మదన్ మోహన్, డీజీఎం (వాటర్ సిస్టమ్స్) జనగామ శ్రీనివాస్, ఎస్టిపిపి సిఎంఓఎఐ అధ్య క్షులు సముద్రాల శ్రీనివాస్, ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ సత్యనా రాయణ రెడ్డి, డీజీఎం(పర్సనల్) అజ్మీరా తుకారాం, ఎస్ఈ(ఈ అండ్ ఎం) వెంకటయ్య ,సేఫ్టీ ఆఫీసర్ పులి సురేష్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ జోగు పర్శయ్య , మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కే. రవీందర్, డాక్టర్ లోక్ నాథ్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చెన్నూరులో విద్యుత్‌కు అంతరాయం

**చెన్నూర్ ఏప్రిల్ 12 (నినాదం న్యూస్) :** 33 కెవి లైన్ సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా ఉదయ 9-00 గంటల నుండి 11-00 గంటల వరకు దుగ్నేపల్లి, కొమ్మెర, అస్నద్, పోక్కురు సబ్ స్టేషన్ ల పరిదిలో గ్రామాలకు విద్యుత్ అంతరా యం ఉంటుంది కావున విద్యుత్ వినయోగదారులు సహకరించాలని విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది అంతరాయము ఉంటుంది కావున విద్యుత్ సరఫరా లో జరిగే అంతరాయాన్ని చింతిస్తూ విద్యుత్ సిబ్బందికి సంస్థకు సహకరించగలరని విద్యుత్ వినియోగ దారులందరికీ మనవి చేస్తున్న కేశెట్టి శ్రీనివాస్, విద్యుత్ శాఖ తెలియజేశారు.

## పని వేళలు
# మార్చాలి



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 12(నినాదం న్యూస్):** సింగరేణి ఫారెస్ట్ విభా గంలో వివిధ పార్కుల్లో నర్సరీలో పనిచేస్తున్న కార్మికులకు వేసవి నేప థ్యంలో పనివేళలో మార్పులు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు రవీందర్, ఉపాధ్యక్షుడు చంద్రమోహన్ పేర్కొన్నారు. శనివారం జూనియర్ ఫారెస్ట్ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్రమైన ఎండల నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికులు విధినిర్వహణలో తీవ్ర అలసటకు గురి అవుతున్నారని వారికి ఉపశమనం కొరకు సింగరేణి ఫారెస్ట్ అధికారులు చొరవ చూపాలని తెలిపారు. అలాగే అందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందించాలని, మరియు నర్సరీ కాంట్రాక్ట్ కార్మికులకు కొత్త సర్కులర్ ప్రకారం కనీస వేతనాలు,సీఎం పిఎఫ్,బ్యాంకు వేతనాలు వెంటనే అమలకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాతిరాజ ప్రభాకర్ బర్ల స్వప్న, కొట్టే లక్ష్మి , జమ్మి లక్ష్మి, గాడిచర్ల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# జయంతి వేడుకలు విజయవంతం

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**




**పెద్దపల్లి,ఏప్రిల్ 12(నినాదం) :** ఏప్రిల్ 14న జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 14న ఉదయం గం.10-30 లకు బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ కూడలిలో నిర్వహించు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికా రులు, ఉద్యోగులు,వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## కాంతారావుకు నివాళులర్పించిన
# సీపీఐ నాయకులు




**పెద్దపల్లి రూరల్ ఫిబ్రవరి 12 (నినాదం):** స్వాతంత్ర్య సమరయోధుడు,కమ్యూనిస్టు నాయకుడు తానిపర్తి కాంతారావు వారం రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సి.పి.ఐ.నాయకులు సుల్తానా పూర్ గ్రామానికి చేరుకుని కాంతారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా సి.పి.ఐ నాయకులు మాట్లాడుతూ,కాంతారావు తొలి తరం కమ్యూనిస్టు నాయకుడు మంచి ఆదర్శ జీవి అలుపెరుగని విప్లవ కమ్యూనిస్టు భావాలు ఉన్న మంచి నాయకులు అన్నారు. కాంతారావు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జాతీయ కమిటీ సభ్యులు,మాజీ శాసనసభ్యుడు చాడ వెంకటరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్,సి.పి.ఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఏ.ఐ.టి.యు.సి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్,మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాస్,సి.పి.ఐ. నాయకులు మాజీ సర్పంచ్ వేంకటే శ్వర రావు,మృతుని కుటుంబ సభ్యులు,అభిమానులు గ్రామ ప్రజలు ఉన్నారు.

## వనజీవి రామయ్య
# సేవలు మరువలేనివి

**- అటవీ శాఖ అధికారి గోగు సురేష్ కుమార్**

**చెన్నూర్ ఏప్రిల్ 12 (నినాదం న్యూస్) :** వనజీవి రామయ్య మరణం తీరని లోటు అని అటవీ అభివృద్ధి సంస్థ, మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ అన్నారు. శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి లాభా పేక్ష లేకుండా నిస్వార్థంగా కోటికి పైగా మొక్కలు నాటి పర్యావరణానికి మేలుచేసిన మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు . తన సేవలను గుర్తించి రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకున్నారని తెలిపారు. ఇంటి పేరునే వనజీవి రామయ్యగా మార్చుకొని ఆయన చేసిన సేవలను మరువలేమని పేర్కొన్నారు. ఆయన మరణం పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని వ్యక్తం చేసారు. వనజీవి రామయ్య తన జీవితంమొత్తం ప్రకృతి రక్షణకు పాటు పడుతూ ఎన్నో మొక్కలు నాటారని, ఇలాంటి వారు చాలా అరుదుగా ఉంటారని తెలిపి ,ప్రతి ఒక్కరూ అతనిని స్ఫూర్తిగా తీసుకొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కొరకు పాటుపడాలని కోరారు

## కేసులు పెట్టడం ఏంటని
# బీజేపీ శ్రేణుల ఆవేదన



**చెన్నూర్ ఏప్రిల్ 12 (నినాదం న్యూస్) :** జైపూర్ మండల పరిధిలోని బిజెపి శ్రేణు లు కేసులు పెట్టడం ఏంటని ఆవేదనపడ్డారు. కాంగ్రెస్ నాయకులు కక్ష పూరి తంగా కేసులు పెట్టిస్తున్నారని శనివారం బిజెపి నాయకులు ఆరోపించా రు. బిజెపి నాయకులు దౌర్జన్యంగా వేలాల రేషన్ దుకాణం డీలర్ తిరుపతి ఇంటి తాళం దౌర్జన్యంగా పగలగొట్టిన కేసులో పలువురి బిజెపి నాయకులను అరెస్టు చేసినట్లు ఎస్సై శ్రీధర్ శుక్రవారం వెల్లడించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు దూట రాజ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు బిజెపి శ్రేణులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. అధికారంలో ఉంటే ఇష్టం వచ్చినట్లు చేయొచ్చా అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. రాబోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి పట్టం కట్టడం కాయం అనే విషయం స్పష్టం అవడంతో, దాన్ని కాస్త ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు బిజెపి నాయకుల పై అధికార జులుబు చూపిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు. అధికారమనేది ఎవరికి శాశ్వతం కాదని మొన్నటి వరకు బిఆర్ఎస్ ఈరోజు కాంగ్రెస్ వచ్చే ఎన్నికల్లో బిజెపి ఉండవచ్చని గ్రహించాలన్నారు.

# సన్నబియ్యం పంపిణీ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

- రేషన్ డీలర్లు ప్రభుత్వ లక్ష్యాన్ని విస్మరిస్తే కఠిన చర్యలు
- మంత్రి కొండా సురేఖ
- రేషన్ కార్డు లబ్ధిదారుని ఇంట్లో సహపంక్తి భోజనం



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్) :** నిరుపేదలం దరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధి 12వ డివిజన్ దేశాయిపేటకు చెందిన రేషన్‌కార్డు లబ్ధిదారుడు పూర్ణచందర్ ఇంట్లో కుటుంబ సభ్యులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి మంత్రి సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పేద ప్రజలకు సన్న బియ్యం అందించాలని ముఖ్యమంత్రి కల అని అన్నారు. ఇటీవల కాలంలో రైతులు పెద్ద ఎత్తున వరి పంటను సాగు చేసి అధిక దిగుబడులను సాధించి మైలురాయిని చేరుకున్నారని అన్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలో ఉన్నంతవరకు సన్న బియ్యం పంపిణీ కొనసాగుతుందని, సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలో వెలిగిపోతుందని తెలిపారు. రేషన్ డీలర్లు ఎలాంటి అక్రమాలకు పాల్పడినా, బియ్యాన్ని కల్తీ చేసినా ప్రభుత్వం క్షమించదని, కలెక్టర్, రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తారని, అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు కావేటి కవిత, బస్వరాజు కుమార స్వామి, చింతాకుల అనిల్ కుమార్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

### కార్పోరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ యంగ్
# ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం

- కలెక్టరేట్ వద్ద సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ మొదటి వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి తుమ్మల



**ఖమ్మం, ఏప్రిల్12( నినాదం న్యూస్):** కార్పోరేట్ స్కూల్ కు దీటుగా ప్రభుత్వ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి కలెక్టరేట్ వద్ద గల సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ మొదటి వార్షికోత్సవంలో పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రపంచంలో మన పిల్లలు దీటుగా నిలబడాలనే లక్ష్యంతో యూకే కేంబ్రిడ్జి కరికులంతో సెడార్ వ్యాలీ పాఠశాల నిర్వహించడం సంతోషమని అన్నారు. సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ప్రజలకు రీజనబుల్ ఫీజులతో హైదరాబాదులోని కార్పొరేట్ స్థాయికి దీటుగా సదుపాయాలతో బోధన అందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్పోరేట్ స్థాయిలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనం నిర్మించిన తర్వాత నిర్వహణ పకడ్బందీగా చేసేందుకు కూడా ప్రణాళికలు తయారు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రజల పట్ల కమిట్మెంట్ ఉండే పాఠశాలలు రావాలని, తల్లిదండ్రుల ఆశలు నేరవేర్చాలని మంత్రి స్కూల్ యాజమాన్యానికి తెలిపారు. ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ,లి 6 నెలల క్రితం వచ్చినప్పటికీ నేటికి చాలా మార్పు ఈ పాఠశాలలో వచ్చిందని, అందుబాటులో ఉన్న 6 ఎకరాల స్థలంలో స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలు, ఇన్ ఫ్రా స్ట్రక్చర్ తయారు చేయడం ప్రశంసనీయమని ఎంపీ అభినందించారు. ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్ లో కేంబ్రిడ్జి కరికులంతో విద్యా బోధన తీసుకురావడం జరిగిందని అన్నారు. అంతకుముందు స్కూల్ పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఇన్స్ట్రుమెంట్ ప్లే విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త మాజీ ఇస్రో మిషన్ డైరెక్టర్ డాక్టర్ టి.కె. సుందర మూర్తి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, ఆర్ అండ్ బి అధికారులు, కరెస్పాండెంట్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, స్కూల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు

# వరంగల్ సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దాం

- రాష్ట్ర మంత్రి సీతక్క
- పలు పథకాలపై మంత్రి సమీక్ష





**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** ఉమ్మడి వరంగల్ జిల్లాను ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీరాజ్ మిషన్ భగీరథ, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహిం చారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణా భివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క మాట్లాడుతూ రోడ్డు అభివృద్ధి పనులను చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత టెండర్ దారులను బ్లాక్ లిస్టు లో పెట్టాలన్నారు. రోడ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పనులకు సంబంధించిన బిల్లులను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వారం రోజుల్లో అన్ని టెండర్లు పూర్తిచేసుకుని పనులను ప్రారంభించాలన్నారు. పనులు నాణ్యతగా ఉంటేనే బిల్లులు చెల్లిస్తామన్నా రు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను త్వరగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. బాగా పనిచేసిన కాంట్రా క్టర్లకు మిగతా చోట్ల పనులను అప్పగిస్తా మన్నారు. గడువును నిర్ణయించుకొని పనులు పూర్తయ్య విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేస్తూ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తికానిచోట్ల పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల సంఖ్య తక్కువ ఉన్నచోట్ల సమీపంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణకు తంలించే విధంగా చర్యలు చేపట్టాలని మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి అనితా రామచంద్రన్ కు సూచించారు. అన్ని అంగన్వాడి కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, తదితర సౌకర్యాలను సమకూర్చే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తన నియోజకవర్గం లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కంకర వేసిన రోడ్లు అసం పూర్తిగా ఉన్నాయని వాటిని పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్లు పూర్తి అయ్యేవిధంగా కృషి చేయాలన్నారు. జనగామ జిల్లాలో రోడ్లు, ప్రభుత్వ భవనాలు, వంతెన, ఇతర అభివృద్ధి పనులు, సమస్యలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మహబూబాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తమ నియోజకవర్గాలలోని అసంపూర్తిగా ఉన్న రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను పూర్తిచేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నగరంలోని అంగన్వాడి కేంద్రాల్లో సరైన వసతులు లేవని, వసతులు కల్పించాలని ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో వరంగల్ మహబూబాబాద్ ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనితా రామచంద్రన్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పంచాయతీరాజ్ ఈఎన్సీ కనక రత్నం, ఆర్డబ్ల్యూఎస్ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా కు సంబంధించిన అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

### కర్మన్ ఘాట్ ఆలయంలో
# రామరామ పాట విడుదల

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం విశ్వంభర. ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తుంది. ఈ మూవీ నుంచి హనుమాన్ జయంతి సందర్భంగా ఫస్ట్ సింగిల్ రామ రామ అనే పాటను విడుదల చేసారు. అయితే ఈ పాట విడుదలకు ముందు దర్శకుడు వశిష్ట.. హైదరాబాద్ కర్మాన్‌ఘాట్‌లో ఉన్న ఆంజనేయస్వామిని దర్శించుకున్నాడు. శనివారం ఉదయం కర్మాన్‌ఘాట్ ఆలయంకు వెళ్లిన వశిష్టతో పాటు చిత్రబృందానికి ఆలయ అధికారులు స్వాగతం పలికి సినిమా పెద్ద హిట్టు అవ్వాలని కోరుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియోను చిత్రబృందం తాజాగా పంచుకుంది.




# జాన్వీకి గిఫ్ట్‌గా లగ్జరీ కారు



బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌కు సర్‌ప్రైజ్ గిఫ్ట్‌ను అందించింది బిర్లా వారసురాలు అనన్య బిర్లా. దాదాపు రూ. 5 కోట్ల విలువైన లంబోర్ఘిని కారును ఆమెకు కానుకగా పంపించారు. శుక్రవారం ఉదయం లిలాక్ (పర్పుల్) రంగు లంబోర్ఘిని కారు జాన్వీ నివాసానికి చేరుకుంది. ఈ కారుతో పాటు మరో గిఫ్ట్ ప్యాక్ కూడా ఉంది, దానిపై 'ప్రేమతో, నీ అనన్య' అని రాసి ఉంది. జాన్వీ నివాసానికి కారు చేరుతున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అనన్య విషయానికి వస్తే.. ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పెద్ద కుమార్తె. ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్ బోర్డు డైరెక్టర్లలో ఒకరిగా ఆమె పనిచేస్తున్నారు. కేవలం 17 ఏళ్ల వయసులోనే స్వతంత్ర మైక్రోఫిన్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో తన మొదటి సంస్థను స్థాపించారు. ఇది భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న మైక్రోఫైనాన్స్ సంస్థల్లో ఒకటిగా నిలిచింది. మరోవైపు అనన్య బిర్లా, జాన్వీ కపూర్‌లు చాలా కాలంగా స్నేహితులు. ఇటీవల అనన్య బ్యూటీ ప్రోడక్ట్స్ వ్యాపారంలోకి అడుగుపెట్టినట్లు ప్రకటించారు. అయితే ఈ బ్రాండ్‌కు జాన్వీ కపూర్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నట్లు సమాచారం. తన బ్రాండ్ కోసం జాన్వీ సహకరిస్తున్నందుకు కానుకగా అనన్య ఈ ఖరీదైన లంబోర్ఘిని కారును జాన్వీకి బహుకరించారని టాక్. జాన్వీ సినిమాల విషయానికి వస్తే.. గతేడాది దేవరతో హిట్టు అందుకున్న ఈ భామ ప్రస్తుతం రామ్ చరణ్‌తో కలిసి పెద్ది అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నాడు.

# మహేశ్.. రాజమౌళి చిత్రంపై భారీ అంచనాలు

### 2027 మార్చి 25న విడుదల అంటూ వార్త చక్కర్లు





తెలుగు ప్రేక్షకులంతా ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న చిత్రాలో సూపర్ స్టార్ మహేష్ బాబు - రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై భారీ హైప్ ఉంది. కాగా ఈ సినిమాలో ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా ముఖ్యపాత్రలో నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తున్నారట. ఆస్కార్ అవార్డు గ్రహిత కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ మూవీని నిర్మాత కె ఎల్ నారాయణ ఇంచుమించు రూ. 1,000 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తున్నారట. రెండు భాగాలుగా తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్ నుండి, తాజాగా మొదటి భాగం విడుదలకి సంబంధించి ఓ వార్త వైరల్ అవుతుంది. రిపోర్ట్ ప్రకారం, ఈ చిత్రాన్ని మార్చి 25, 2027 న విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు- ఫిలిం సర్కిల్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. అంతే కాదు రెండో భాగాన్ని 2029 లో విడుదల చేయాలనుకుంటున్నారట. ఇందులో ఎంత వరకు నిజం ఉందో తెలియదు కానీ ప్రజంట్ ఈ వార్త వైరల్ అవుతుంది.

# నన్ను కాదని అనన్య పాండేను తీసుకుంటారా

**- అసహనం వ్యక్తం చేసిన హీరోయిన్ నుష్రత్**



బాలీవుడ్ హీరోయిన్ నుష్రత్ తాజాగా తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. తనను కాదని తన సినిమా సీక్వెల్ లో అనన్య పాండేను తీసుకోవడం బాధనిపించిందంటూ తెలిపింది. ఆమె చేసిన తాజా కామెంట్స్ బాలీవుడ్ లో సెన్సేషన్ అవుతున్నాయి. అనన్య పాండే గతంలో లైగర్ సినిమాలో నటించింది. ఆ తర్వాత తెలుగులో కనిపించకుండా పోయింది. ఇప్పుడు కేవలం బాలీవుడ్ లో మాత్రమే సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తోంది. అలాంటి అనన్య పాండే తన అవకాశాన్ని కొట్టేసిందంటూ బాలీవుడ్ హీరోయిన్ నుష్రత్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. 'నేను నటించిన సినిమాకు సీక్వెల్ గా వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమాలో నన్నే తీసుకుంటారని ఎంతో నమ్మకం పెట్టు-కున్నాను. కానీ నన్ను వద్దని అనన్య పాండేను తీసుకోవడం చాలా బాధగా అనిపించింది. అవతలిర వారి నిర్ణయాలను మనం కంట్రోల్ చేయలేం కదా. అందుకే బాధపడటం తప్ప ఏమీ చేయలేకపోయాను' అంటూ ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. 2023లో వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమా మంచి హిట్ టాక్ సంపాదించుకుంది. ఇందులో ఆయుష్మాన్ ఖురానా, అనన్య పాండే కలిసి నటించారు.



# మోహన్ లాల్ సరసన శోభన

ఒకవైపు ఎల్2 ఎంపురాన్ సినిమాతో మలయాళ స్టార్ మోహన్ లాల్ విజయం అందుకున్నాడు. పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ సినిమాకి ఈ చిత్రం పార్ట్ 2గా వచ్చింది. మంజు వారియర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చి దాదాపు రూ. 250 కోట్లకు పైగా వసుళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తుడరుమ్'. ఈ సినిమాకు మలయాళ పాపులర్ డైరెక్టర్, ఆపరేషన్ జీవా ఫేం తరుణ్ మూర్తి దర్శకత్వం వహిస్తుండగా.. రెజపుత్ర విజువల్ మీడియా సమర్పణలో ఎమ్ రెంజిత్ నిర్మిస్తున్నారు.ఇక ఈ చిత్రంలో సీనియర్ నటి శోభన కథానాయికగా నటిస్తుంది. ఇప్పటివరకు మోహన్ లాల్, శోభన కాంబోలో 55 సినిమాలు రాగా.. ఇది 56వ చిత్రంగా రాబోతుంది. మోహన్‌లాల్‌తో చివరిగా 1987లో నటించిన శోభన దాదాపు 38 ఏండ్ల తర్వాత మళ్లీ కలిసి నటిస్తుంది. ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల టీజర్‌ను విడుదల చేశారు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741